

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
ఆగస్టు 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-








మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com



Cell : 9966250595
9440458966



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ పితలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



**మన సత్రంలో గోశాల వున్నది.**
**గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు**
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,
గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

మన సత్రములోని కళ్యాణ సదన్‌లో కార్యక్రమాలు నిర్వహించుటకు కేవలం రూ. 2,116/-లు చెల్లించి ఒక్కరోజు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఈ కళ్యాణ మండపంలో ఒక ఏ.సి. రూము, ఒక నాన్ ఏ.సి. రూము కూడా కళ్యాణ మండపం తీసుకున్న వారికి ఉచితంగా ఇవ్వబడుతుంది. (కరెంటు చార్జీలు + క్లీనింగ్ చార్జీలు అధనం)

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడూడి కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, ప్రకటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004


# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.




### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్




సంపుటి : 15(9) ఆగష్టు-2017 సంచిక : 5


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.

## విషయసూచిక


| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| సెప్టెంబరు,అక్టోబరు నెల ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| వార్తలు | : 7,8,9 |
| ధారావాహికం:బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 10,11,12 |
| ధారావాహికం:ఉపనిష్కథలు - | : 13,14,15 |
| ధారావాహికం: వ్యక్తిత్వ వికాసం- రష్యావిజ్ఞాని | : 16 |
| ధారావాహికం: అధ్యాత్మరామాయణం | : 17,18 |
| అందమైన ఆడవాళ్ళ గ్రామం | : 19 |
| శ్రీవినాయక వ్రత కథ | : 20,21,22 |
| భాగవత రహస్యాలు-ధర్మసూక్ష్మాలు-కంఠరాజు వెంకటేశ్వర్లు | : 23, |
| ధారావాహికం: రామాయణంలో వివిధ పాత్రలు- శ్రీలక్కరాజు | : 24,25 |
| ధారావాహికం: మహనీయులు: విజయకృష్ణగోస్వామి | : 26 |
| ధారావాహికం:వినియోగదారుడా తెలుసుకో... | : 27 |
| విష్ణువు రాముడి అవతారం ఎత్తడానికి గల కారణాలు | : 28 |
| పోస్టాఫీసులో మనకు అందుబాటులో ఉన్న 8 పొదుపు పథకాలు | : 29 |
| మహిళా పేజి: స్నానం చేసేనీళ్ళలో కర్పూరం వేసి చూడండి! | : 30 |
| ధారావాహికం: ఆరోగ్య యజ్ఞం-టాబ్లెట్ లేదా క్యాప్సుల్ వేసుకొనేటప్పుడు నీరు ఎందుకు తాగాలి? | : 31 |
| ధారావాహికం:విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| ధారావాహికం: చిన్నారుల పేజి-అన్నమాటకు కట్టుబడిన అర్జునుడు | : 32 |
| మనిషి చనిపోయిన తర్వాత అరుపులు,శబ్దాలు ఎందుకొసాతయో తెలుసా? | : 33 |
| ఆగష్టు రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| యజ్ఞోపవీతం వివాహబంధం-5లో కొన్ని వివరాలు | : 37 |
| ప్రకటన | : 38 |



email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీ వి.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీ వి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐ కి లేదా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57.50అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంప వచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందు కోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

- సంపాదకులు.

# లేఖలు

**య**జ్ఞోపవీతం పత్రిక వల్ల చాలా మంచి విషయాలు తెలుసుకో గలిగాను.బ్రాహ్మణులకు ఇది గొప్ప వరమే. దేశంలో బహుశా బ్రాహ్మణుల కోసం 12,10పత్రికలు ఉండవచ్చు. యజ్ఞోపవీతం వంటిపత్రిక మరొక పత్రిక్కి సాటిరాదు. ఈ పత్రికను బ్రాహ్మణుడిగా పుట్టిన తెలుగువాడూ ఆదరించాల్సి ఉంది.

***-యం.వి.యస్.శాస్త్రి,విజయవాడ.***

**య**జ్ఞోపవీతం మాసపత్రిక బ్రాహ్మణుల ఆచారవ్యవహారాల పట్ల అవగాహన కల్పిస్తున్నది. మరింత అభివృద్ధి చెందాలని కోరు కుంటున్నాం ***-సి.వి.యల్.ఉమాపతిరావు,కరీంనగర్.***

**ని**రుద్యోగ యువకులకోసం మీరు కేటాయించిన పేజీ చాలా మందికి ఉపయోగకరంగా ఉంది.మహిళాపేజీ తగినంత న్యాయం జరగడంలేదనే చెప్పాలి. చిన్నారుల పేజీలో మంచి నీతి కథ బాగుంది. పత్రికలో వివిధ కోణాలను ఇంకా ఆవిష్కరిస్తే బాగుంటుంది. ***-శ్రీపతి వెంకటాచార్యులు,చీరాల.***

శ్రీమల్లిక్ గారికి,నమస్కారములు. మీ సంపాదకత్వంలో నిర్వహించ బడుతున్న 'యజ్ఞోపవీతం' చాలా బాగుంది. మీ సంపాదకీయం కోసమే పత్రికను తెప్పించుకుంటున్నాను.- కె.వి.శాస్త్రి,విశాఖ.

గమనిక: స్థలాభావం కారణంగా అన్ని ఉత్తరాలు ప్రచురించలేక పోతున్నాం. మన్నించండి. -సంపాదకులు.

**గమనిక:** యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలను ఒక పోస్టు కార్డుమీద అర్ధయ్యేలా వ్రాసి పంపండి.ప్రచురిస్తాం!
-సంపాదకులు


## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఒరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966 250 595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు **పోస్టాఫీసులో 0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

మన అదృష్టాలను,దురదృష్టాలను మనమే సృష్టించుకొని వాటిని విధి అంటాము.

## గాయత్రి యంత్రం






# సంపాదకీయం

## హిందూమతానికి దిక్కెవరు?

హిందూమతానికి దిక్కెవరు? అంటారేంటండి. మీరు మతి ఉండే మాట్లాడుతున్నారా? అని కొందరు నన్ను తూలనాడవచ్చు. నిజంగా మన గుండెమీద చేయివేసుకొని చెప్పండి. హిందూమతానికి దిక్కెవరున్నారో ఒక్క నిముషం మీరు ఆలోచించండి. మనకు ఎవరూ లేరని చెప్పవచ్చు. ఉంటే మనం ఇలా ఉండేవారమే కాదు.

భారతీయజనతాపార్టీ కేంద్రంలో అధికారం అందుకున్న తర్వాతైనా హిందూమతం వారికి అండదండలు ఉంటాయని హిందువులందరూ ఆశించారు. అయితే అది నిరాశే చేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం పదుల సంఖ్యలో దేవాలయాలను కూలగొడితే దిక్కేలేదు. తన మిత్రపక్షమైన తెలుగుదేశం సి.యం.ను ఇదేంటి అని ప్రశ్నించలేదు. పైగా ఆపార్టీవారే గుజరాత్‌లో మోడీ గుళ్ళను కూలదోస్తే మీరేం చేశారని బి.జే.పిని ఎదురుతిరిగి దేశం పార్టీవారు ప్రశ్నించారు. దీంతో హిందువులకు జరిగిన న్యాయం ఏమీలేదు. గోసంరక్షణశాలను కూలద్రోసారు దానికి ప్రత్యమ్నాయాలు లేవు. హిందువునుగానీ,హిందుమత ఆచారాలను,హిందూదేవుళ్ళను ఎంతో సులువుగా విమర్శిస్తున్న తెలుగు ఛానళ్ళను ప్రశ్నించలేని నిస్సాయక స్థితి మన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలవి. ముహుర్తాలు మూఢనమ్మకం,జ్యోతిషం శాస్త్రమేకాదు అన్న స్లోగన్లు వీరికి కనిపించవా? జ్యోతిషం శాస్త్రం కానపుడు విశ్వవిద్యాలయాల్లో కోర్సులుపెట్టడం ,వాటిని చదివిన వ్యక్తికి పట్టాలు,గోల్డుమెడల్సు ఇవ్వడం ఏమిటి? దీన్ని ఎవరూ ఖండిచరేమిటి?

హిందూమతం పేరుతో ఎవరికివారు వారి వ్యక్తిగత స్వార్ధంతో ముందుకు సాగుతున్నారు మినహా వారు ఇవన్నీ పట్టించుకోవడంలేదు. పీఠాధిపతులు,హిందూమత ఉద్దరణకోసం వెలిసాం అనే అనేక సంస్థలు వీటి గురించి ఆలోచించకపోవడం శోచనీయం. ప్రభుత్వ పాలకులు తమ ఓట్ల కోసం తాను హిందువైనా పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. గోవును జాతీయ పశువుగా ప్రకటించలేకపోతున్న భారతీయ జనతాపార్టీ పోకడ ఏమని ఆర్ధం చేసుకోవాలి. ఎన్నో సంస్కరణలు, ప్రజలకు కష్టాలు కలిగించేవి,ఆర్ధికంగా దెబ్బతీసే చర్యలు తీసుకున్న మోడీ దీనిపై ఎందుకు మిన్నకున్నారో ఆ భగవంతునికే ఎరుక.

హిందూమత ఉద్ధోరణలో భాగంగా వారి వారి కల్ట్‌ను ఇస్కాన్,రామకృష్ణ మఠం మాదిరిగా జీవితాన్ని డెడికేటెడ్‌గా పనిచేసేలా యువకులను వినియోగించుకోవాలి. మతోద్ధరణ కోసం పాటుపడుతున్నాం అంటున్న దేశంలో కోట్లాది రూపాయల ఆస్తులు కలిగిన మఠాలు వీటిపై తగు శిక్షణ ఇవ్వవలసి ఉంది. భావితరాల హిందువులకైనా ఒక దశ,దిశకు,రక్షణకు పనిచేసే సంస్థ హిందూమతానికి ఎంతో అవసరం ఉంది.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com

# సెప్టెంబరు ముహూర్తాలు,పండుగలు,



## సెప్టెంబర్,అక్టోబరు నెల ముహూర్తాలు:-

2వతేది శనివారం భాద్రపద శుద్ధ ద్వాదశి ఉత్తరాషాఢ మేష లగ్నం రాత్రి 9.58ని॥లకు వ్యాపారం.
శనివారం భాద్రపద శుద్ధ ఏకాదశి ఉత్తరాషాఢ కన్య లగ్నం ఉద॥ 8.06 లకు వ్యాపారం,అన్నప్రాసన.
శనివారం భాద్రపద శుద్ధ ద్వాదశి ఉత్తరాషాఢ మీన రాత్రి॥ 7.35 వ్యాపారం.
**3వతేది ఆదివారం భాద్రపద శుద్ధ త్రయోదశి శ్రవణం మీన రాత్రి.7.31లకు వ్యాపారం.(గత నెల్లో తప్పు పడింది)**
4వతేది సోమవారం భాద్రపద శుద్ధ చతుర్ధశి ధనిష్ఠ మేష లగ్నం రాత్రి.9.50కి వ్యాపారం.
భాద్రపద శుద్ధ త్రయోదశి శ్రవణా కన్యా లఘ్నం ఉద॥ 7.58లకు వ్యాపారం,అన్న ప్రాశన.
భాద్రపద శుద్ధ చతుర్ధశి ధనిష్టా మీన లఘ్నం రాత్రి.7.27లకు వ్యాపారం.
8వతేదీ శుక్రవారం భాద్రపద బహుళ తదియ రేవతి మేష లఘ్నం రాత్రి.9.34కు వ్యాపారం.
భాద్రపద బహుళ విదియ ఉత్తరాభాద్రా కన్యా లఘ్నం ఉద॥ 7.43కు వ్యాపారం,అన్నప్రాశన.
భాద్రపద బహుళ తదియ రేవతి మీన లఘ్నం రాత్రి 7.11లకు వ్యాపారం.
9వతేది శనివారం భాద్రపద బహుళ చవితి అశ్వని మీన లగ్నం రాత్రి. 7.07లకు వ్యాపారం.
**13వతేది బుధవారం భాద్రపద బహుళ అష్టమి మృగశిర మేష లగ్నం రాత్రి 9.14లకు వ్యాపారం.(గత నెల్లో తప్పు పడింది)**
భాద్రపద బహుళ అష్టమి మృగశిర మీన లగ్నం సాయం॥ 6.52 కి వ్యాపారం.
15వతేది శుక్రవారం భాద్రపద బహుళ దశమి పునర్వసు కన్యా లగ్నం ఉద॥ 7.15కు వ్యాపారం.
16వతేది శనివారం భాద్రపద బహుళ ద్వాదశి పుష్యమి మేష రాత్రి.9.03కు వ్యాపారం.
భాద్రపద బహుళ ద్వాదశి పుష్యమి మీన లగ్నం సాయం॥ 6.40లకు వ్యాపారం

**ఆశ్వయుజ మాసం**

21వతేది గురువారం ఆశ్వయుజ శుద్ధ విదియ హస్తా మేషం లగ్నం రాత్రి.8.43కు వ్యాపారం.
22వతేది శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ తదియ చిత్తా మేష లగ్నం రాత్రి.8.39లకు వ్యాపారం.
ఆశ్వయుజ శుద్ధ తదిమి స్వాతి మిధున లగ్నం తెల్లవారుఝామున 1.01లకు ***వివాహం.***
23వతేది శనివారం ఆశ్వయుజ శుద్ధ చవితి స్వాతి మేష లగ్నం రాత్రి॥ 8.31కి వ్యాపారం.
28వతేదీ గురువారం ఆశ్వయుజ శుద్ధ అష్టమి మూలా తులా లగ్నం ఉద॥. 9.11లకు ***వివాహం.***
29వతేదీ శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ నవమి ఉత్తరాషాడా మేష లగ్నం రాత్రి.8.07కి వ్యాపారం.
30వతేదీ శనివారం ఆశ్వయుజ శుద్ధ దశమి ఉత్తరాషాడ తుల లగ్నం ఉద॥ 9.03కు ***వివాహం,గృహప్రవేశం.***

**అక్టోబరు 2007**

1వతేదీ ఆదివారం ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి శ్రవణం తుల లగ్నం ఉద॥ 9.00కు ***వివాహం,గృహప్రవేశం.***
2వతేదీ సోమవారం ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి ధనిష్ఠ మేష లగ్నం రాత్రి॥ 7.56కు వ్యాపారం.
ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి ధనిష్ఠ తుల లగ్నం ఉద॥ 8.56,గృహప్రవేశం,గృహారంభం.
4వతేది బుధవారం ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి ఉత్తరాభాద్రా మిథున తెల్ల॥ 12.09 ***వివాహం.***
5వతేది గురువారం ఆశ్వయుజ పౌర్ణమి రేవతి మిథునం తెల్ల॥ 12.05 ***వివాహం.***
6వతేది శుక్రవారం ఆశ్వయుజ బహుళ పాద్యమి అశ్వని మేష రాత్రి॥ 7.40,వ్యాపారం.
ఆశ్వయుజ బహుళ విదియ అశ్విని మిథున తెల్ల॥ 12.02 ***వివాహం.***
7వతేది శనివారం ఆశ్వయుజ బహుళ విదియ అశ్విని తుల ఉద॥ 8.36 గృహారంభం.
9వతేది సోమవారం ఆశ్వయుజ బహుళ రోహిణి మేష రాత్రి॥ 7.28,వ్యాపారం.
11వతేది బుధవారం ఆశ్వయుజ బహుళ షష్టి మృగశిర తుల ఉద॥ 8.20 ***వివాహం.***

**గురుమౌఢ్యమి 12-10-2017 సాయం॥ 7.23 నుండి 10-11-2017 రాత్రి॥ 12.27 వరకు.**

12వతేది గురువారం ఆశ్వయుజ బహుళ అష్టమి పునర్వసు మేష రాత్రి॥ 7.16 వ్యాపారం.
13వతేది ఆశ్వయుజ బహుళ నవమి పుష్యమి మేష రాత్రి॥ 7.12వ్యాపారం.

## సెప్టెంబరు,అక్టోబరు నెల పండుగలు,సెలవులు

**2వతేది** బక్రీద్
**3వతేది** వామన జయంతి
**5వతేది** శ్రీఅనంత పద్మనాభస్వామి వ్రతం
**6వతేది** ఉమామహేశ్వర వ్రతం
**8వతేది** ఉండ్రాళ్ల తద్ది,భోగి,సంకటహర చతుర్ధశి
**12.**కావేరీనది పుష్కరాలు
**13వతేది** ఉత్తర కార్తె,వరలక్ష్మీవ్రతం
**18వతేది** మాసశివరాత్రి
**20వతేది** మహాలయ అమావాస్య.విజయదశమి,మధ్వాచార్యజయంతి
**21వతేదీ** శరన్నవరాత్రులు ప్రారంభం
**27వతేది** హస్తకార్తె
**28వ తేది** దుర్గాష్టమి,మహాష్టమి,సరస్వతీపూజ.
**29వతేది** మహార్నవమి, సువాసినీ పూజ

**2వతేది** మహాత్మాగాంధీ జయంతి.
**5వతేది** వాల్మీకి జయంతి,గోద్వాదశి.
**7వతేది** అట్లతద్ది.
**8వతేది** సంకటహర చతుర్ధి.
**10వతేది** చిత్తకార్తె.
**12.**గురుమౌఢ్యమి ప్రారంభం.
**16వతేది** ధన్వంతరి జయంతి.
**17వతేది** ధనత్రయోదశి,
**18వతేది** నరక చతుర్దశి.మాసశివరాత్రి.
**19వతేది** దీపావళి.శ్రీమహాలక్ష్మీపూజ,కేదారగౌరీపూజ.
**23వ తేది** నాగులచవితి.
**24వతేది** నాగపంచమి,స్వాతికార్తె.
**27వతేది** యాజ్ఞవల్క్య జయంతి.

**ఇతరుల సహాయాన్ని అంగీకరించడమంటే స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.**

# నంద్యాల ఉప ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్లకై ప్రాకులాట.





సుబ్బి పెళ్ళి వెంకి చావుకొచ్చింది అన్నట్లు నంద్యాల ఉప ఎన్నికలు తెలుగుదేశం వర్సెస్ వై.యస్.ఆర్.పార్టీలకే కాదు.పార్టీలను నెత్తిన పెట్టుకున్న కుల సంఘాలకు,మత నేతలకు చావువచ్చిపడింది.ముందు ముందుగా వై.యస్.ఆర్.సి.పి.బాపట్ల శాసనసభ్యులు కోనరఘుపతి పర్యటించగా,అదే పార్టీకి చెందామని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య (ఇదే పేరుతో ఉన్న అధికారిక మూడు సంఘాల్లో ఒకటైన) ప్రధాన కార్యదర్శి కోనూరి సతీష్ శర్మ నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా సమావేశాలు నిర్వహించారు.ఇక అధికార పార్టీపరంగా ఉన్న ఏకైక బ్రాహ్మణ నాయకులు,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ  సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య విస్తృత ప్రచారం గావిస్తున్నారు. నంద్యాల సెగ్మెంట్‌లో బ్రాహ్మణుల ఓట్లు కేవలం నాలుగు వేలు ఉన్నట్లు అంచనా.ఇటీవల కర్నూలుజిల్లా నదికొట్కూరుకు చెందిన సతీష్‌వర్గ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యలో కార్యదర్శిగా ఉన్న చిట్టిబొట్ల భరద్వాజశర్మ తెలుగుదేశంపార్టీలో ఆనందసూర్య ప్రోత్సాహంతో చేరారు. భరద్వాజశర్మ గతంలో శ్రీశైలదేవస్థాన పాలకమండలిలో సభ్యులుగా పనిచేశారు. పట్టుదలతో ఆనందసూర్య నంద్యాల సెగ్మంట్‌లో బ్రాహ్మణుల ఓట్లు తెలుగుదేశం అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయం కోసం కృషిచేస్తున్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ యం.డిగా డా॥పద్మ



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్‌గా (ఎండీ)గా డాక్టర్ ఎం పద్మకు ప్రభుత్వం ఇటీవల అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఆమె గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కమిషనర్‌గా పని చేస్తున్నారు.

## ప్రముఖుల గొప్పతనాన్ని చాటాలి



పింగళి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆనందసూర్య, తదితరులు

**గొల్లపూడి :** బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన టంగుటూరి ప్రకాశం పంతులు. కె.ఎల్.రావు, పింగిళి వెంకయ్య లాంటి గొప్ప వ్యక్తుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెదేపా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి వారి గొప్పతనాన్ని సమాజానికి తెలియజేసేందుకు కృషి చేస్తోందని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య పేర్కొన్నారు. గొల్లపూడిలోని బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందసూర్య మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజిక వర్గం అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెదేపా ప్రభుత్వమే బ్రాహ్మణ సామాజిక వర్గానికి గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. శాసనమండలి మాజీ సభ్యుడు చిగురుపాటి వరప్రసాద్ మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని తెలుగు వాడైన పింగళి వెంకయ్య రూపొందించడం నిజంగా గొప్ప విషయమన్నారు. ఆయనకు అనుకున్న గుర్తింపు లభించలేదని అన్నారు. వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని కోరారు. తొలుత జాతీయ జెండా ఆవిష్కరించి వెంకయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్పోరేషన్ ఎండీ ఎం. పద్మ. అఖిల భారత బ్రాహ్మణ సంఘ నాయకులు కోట శంకరశర్మ, జీఎం వెంటశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం లో జరిగిన "బ్రాహ్మణ సమ్మేళణం" ప్లాప్!

**మార్కాపురం :** బ్రాహ్మణ సమ్మేళనం పేరుతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘసమాఖ్య (అధికారికంగా ఇదే పేరుతో ఉన్న మూడు సమాఖ్యల్లో ఇది ఒకటి) శ్రీకాంత్ నాయకత్వానికి చెందిన మార్కాపురం సభ అట్టర్‌ప్లాప్ అయ్యిందనే చెప్పాలి.మార్కాపురం పరిసరప్రాంతాలనుండి కేవలం 30మందికిలోపుగా హాజరైన సభ ఇది.అయితే ఇతర ప్రాంతాలనుండి వివిధ వాహనాల ద్వారా వందకు పైగా ఆసంఘానికి చెందిన కార్యవర్గసభ్యులు హాజరయ్యారు. వై.యస్.ఆర్ పార్టీపరంగా సభ అంటూ ప్రచారంవల్ల ఎక్కువ సంఖ్యలో హాజరుకాలేకపోయారు. కరపత్రంలో పలువురు ముఖ్యఅతిధులు హాజరుఅవుతారని ప్రచురించారు. ఒకే ఇక్క బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి మాత్రమే హాజరయ్యారు. వారు కూడా హాజరుకాకపోతే సభ పూర్తిగా అట్టర్‌ప్లాపే అనక తప్పది కాదు. బ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండాలని సమ్మేళం పేరుతో సభను ఏర్పాటు చేసి ఒక పార్టీకే ప్రాతినిధ్యం ఇవ్వడంతో కరపత్రంలో పేరుగల ఇతరపార్టీలవారు,ఇతర వర్గాలవారు హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది.మార్కాపురంలో నెహ్రూబజార్‌లోని సాయిబాబామందిరం సమీపంలోని సాయిఫంక్షన్‌హాలులో నిర్వహించారు.

దుర్జనుడికి సహాయం చేయడం సజ్జనుడికి హాని చేయడమంత ప్రమాదకరం.




## మల్లాది విష్ణు వై.యస్.ఆర్‌లో చేరిక

విజయవాడ మాజీ శాసనసభ్యులు ,కాంగ్రెస్ నేత మల్లాది విష్ణు వై.యస్.జగన్ సమక్షంలో వై.యస్.ఆర్ పార్టీలో చేరారు.విజయవాడలో బ్రాహ్మణుల ఓట్లు అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. విష్ణుకు ముందు గతంలో బి.జె.పిపై పోటీచేసిన విష్ణు సమీప బంధువు జగనోమహనరాజు వై.యస్.ఆర్.పార్టీలో చేరారు. కర్నూలు జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు,చెరుకుచెర్ల రఘురామయ్య కూడా విష్ణు వై.యస్.ఆర్‌లో చేరుతున్న సందర్భంగా ఆయనా సభలో పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఎంబిఎస్.శర్మ

## ఏలూరులో బ్రాహ్మణ కోఆపరేటివ్ బ్యాంకు ప్రారంభం

బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి బ్రాహ్మణ కార్పొరేషన్ కృషిచేస్తుందని సొసైటీ డైరెక్టర్ ఎం.బి.ఎస్.శర్మ తెలిపారు.సభ్యత్వాలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో సొసైటీ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నదని ఆయన అన్నారు.ఆగష్ట్ 27వతేదీన ఏలూరులో కార్పొరేషన్ బ్యాంకును రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రారంభిస్తారన్నార్కు.బ్రాహ్మణ కార్పొరేషన్ బ్రాహ్మణులను ఆర్ధికంగా అభివృద్ధిచెందేందుకు క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారుజిప్పటికి బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీలో 18వేల మంది సభ్యత్వం కలిగి వుండగా పశ్చిమగోదావరి జిల్లాలో 2వేలమంది సభ్యులున్నారన్నారు.దీంతో బ్రాణ బ్యాంకు ఏర్పాటు చేయబడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 69శాతం ఇళ్ళులేని బ్రాహ్మణులు వున్నారని,65శాతం మంది బ్రాహ్మణులు దారిద్రరేఖకు దిగువన ఉన్నారని శర్మ తెలిపారు.కేవలం 18మంది మాత్రమే ఆర్ధికపరంగా తగు స్ధాయి కలిగిఉన్నారని ఆయన చెప్పారు.మహిళలకు అరుంధతి,మగవారికి వశిష్ట వంటి పధకాల ద్వారా ఋణసదుపాయం ఇస్తామన్నారు.ద్విచక్రవాహనాలకు,బంగారు రుణాల వంటి ఋణాలు కూడా ఇవ్వగలమని చెపాంపరు.సొసైట మూలధనంపై వచ్చిన వడ్డీని మాత్రమే వినియోగించుకుంటామని,ఆ డబ్బుతోనే ఋణాలు ఇవ్వబడతాయన్నారు.ప్రతి ఒక్క బ్రాహ్మణుడు సభ్యత్వం తీసుకోవాలని ఆడబ్బు మూలధనంగా వినియోగపడి,తద్వారా వచ్చిన వడ్డీని మనవారికే రుణాలుగా ఇవ్వబడతాయని శర్మ వివరించారు.

## బి.సి కార్పొరేషన్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్‌లో విలీనం చేయకండి!

అమరావతి: బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బి.సి సంక్షేమ శాఖ కిందకు బదలాయించాలని ప్రభుత్వం ఎత్తుగడ వేస్తుందని,కానీ ఇది సరికాదని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐ.వైఆర్.కృష్ణారావు అన్నారు.బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ,ధరామదాయశాఖ నుంచి తప్పించాలని ప్రయత్నించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు.దేవాదాయ శాఖ అధికారులు,అర్చకులు,బ్రాహ్మణులు,లబ్దిదారులతో పలుసార్లు చర్చింయిన తర్వాత ఏకాభిప్రాయంతో ఈ కార్పొరేషన్ ను దేవాదాయ ధర్మాదాయ శాఖ పాలన కింద నిర్వహించాలని నిర్ణయించారన్నారు.ఈ నొర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద కసరత్తు,ఆలోచన ఉందన్నారు.ఇపుడు కార్పొరేషన్ ను దేవావదాయ శాఖ నుంచి తప్పించి,బి.సి సంక్షేమ శాఖలోకి బదలాయిస్తే వివిధ పథకాల అమలుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని కృష్ణారావు వివరించారు.గత రెండు నెలలుగా బ్రాహ్మణ కార్పొరేషన్ లో ఎలాంటి కార్యక్రమాలు సాగడం లేదని అన్నారు.గత ఆరునెలలగా పూర్తిస్ధాయి మేనేజింగ్ డైరెక్టర్ లేకుండా కార్పొరేషన్ నడుస్తోందని,పద్మ అనే ఐ.ఏ.యస్ అధికారిని ఇన్‌చార్జి అధికారిగా ఉంచారని,ఈమెను పూర్తిస్ధాయి మేనేజింగ్ డైరెక్టరుగా నియమించాలని కృష్ణారావు కోరారు.

### పారంభమైన బ్రాహ్మణ కార్పొరేషన్ సృష్ఠి ఛాలెంజి -2017 పధకం

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ వారి సృష్టి ఛాలెంజ్-2017 పధకం ప్రారంభమయ్యింది. వినూత్న,విభిన్న వ్యాపారం,పరిశ్రమ,సేవల ఆలోచనల పోటీ (పెట్టుబడి రూ.10లక్షల పైన ఉన్న వాటిని),ఉత్తమంగా ఎంపికైన 10 మంచి సలహాల యజమానులకు ఉచిత శిక్షణతోపాటు కార్పొరేషన్ పెట్టుబడితో సొంతంగా తమ వ్యాపారం లేదా పరిశ్రమ నెలకొల్పే అవకాశం ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న 18సం॥ల వయసు నిండిన బ్రాహ్మణులెవరైనా ఈ పోటీలో పాల్గొనవచ్చుజ వయసు,విద్యార్హత,ఆదాయం నిబంధనలేవీ లేవు.దరకాస్తుకు తుది గడువు ఆగష్టు 31.వివరాలకు: డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆంధ్రాబ్రాహ్మిణ్ .ఏ.పి.జి.ఓ.వి డాట్ ఇన్ క్లిక్ చేయండి.

అవమానాన్ని,కష్టాన్ని ఎదుర్కోగల ఒకే ఒక ఆయుధం-చిరునవ్వు.

వార్తలు

# శృంగేరిలో సౌందర్యలహరి ప్రవచనం

హైదరాబాద్ వాస్తవ్యులు సూరి వ్యాసకుమార్ లలితా దంపతుల ఆధ్వర్యంలో ఆచార్య శలోక రఘునాధ శర్మచే ఆది శంకరాచార్య విరచిత సౌందర్యలహరి పై ప్రవచనం జూలై 21 నుంచి జూలై 25 వరకు నిర్వహింపబడింది. శృంగేరి పీఠాధీ పతులు జగద్గురువులు భారతీ తీర్ధ మహాస్వామి, విదుశేఖర భారతీ స్వామి వార్ల ఆశిస్సులతో శ్రీ శారదాంబ ఆలయానికి ఎదురుగానున్న అక్షరాభ్యాస మందిరంలో జరిగిన ఈ ప్రవచనా కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలకు కర్నాటక రాష్ట్రానికి చెందిన అనేక బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన సభ్యులు విచ్చేసి పాల్గొన్నారు.ఆచార్య శలోక రఘునాధ శర్మ ఉపనిహద్ ధర్మా ప్రమాణాలతో, శాస్త్ర విజ్ఞాన రహస్యాలతో సౌందర్యలహరి ప్రవచనాన్ని మేళవించి అందించి శ్రోతలను మంత్ర ముగ్ధులను కావించారు. యాదృచ్ఛి కంగా శలాక రఘునాధ శర్మ 76వ జన్మదినం జూలై23న రావడంతో జగద్గురువులు భాదతీర్ధ మహాస్వామివారు శలాక దంపతులను ఆశీర్వదించి సౌందర్యలహరి ప్రవచనం వినడానికి విచ్చేసిన బ్రాహ్మణ కుటుంబాల సభ్యులందరిని ప్రత్యేకంగా ఆశీస్సులను అందజేసి అనుగ్రహభాహణం కావించారు. కోటిపల్లి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో వారి అర్చక బృందంచే శ్రీలక్ష్మీగణపతి హోమం, శ్రీలక్ష్మీనారాయణ యాగం, చండే హోమం, శ్రీరాజరాజే శ్వరి చతుదృష్టి ఉపచార పూజ ఘనంగా నిర్వహింపబడినాయి. ఈ కార్యక్రమాలలో నిర్వహింపబడిన హోమాలు, యాగాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని శలాక రఘునాధ శర్మ అన్నారు. పై కార్యక్రమాలన్నిటిలో తంగిరాల దక్షిణా మూర్తి, రిటైర్డ్ ఆర్.జె.డి స్వర్ణ ప్రయాగరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ శలాక నరసింహాశర్మ రిటైర్డ్ ఎన్.ఎఫ్.సి. సైంటిస్ట్ నందిరాజు రవింద్రనాద్, యల్లా ప్రగడ శ్రీధరరావు, సూరి సూర్యవంశీ, సూరి శశాంక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల అన్నిరోజు లలోనూ కుమారి సాగి అనన్యతన సాంప్రదాయ సంగీతంతో శ్రోతలు అందరిని అలరించారు.



## అలరించిన సంగీత కచేరి

కడప స్ధానిక NGo కాలనీలో సంగీత సాగర సేవా సమాఖ్య వారి ఆధ్వర్యములో ప్రపంచ సంగీత దినోత్సవం సంధర్భముగా జరిగిన కార్యక్రమములో సంస్ధ గౌరవాధ్యక్షులు డాక్టర్. గోపీనాధ్ మరియు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు శ్రీనివాస మూర్తి అధ్యక్షురాలు K.V. సరోజాదేవి జ్యోతిప్రజ్వలనం చేసి సంగీత ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్ధానిక ప్రముఖ గాయని గాయకులు శ్రీమతి లలిత, వసంతలక్ష్మి,వేదవల్లి ఉమ, శైలజ మరియు శ్రీ లక్ష్మి నారాయణ తమ గానామృతంతో అందరిని అలరించారు. తదుపరి సంస్ధ నిర్మాహకులు ఉష, అరుణ, సుగుణ,లక్ష్మి,రేణుక, గౌరి, తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రసంగిస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్య



నంద్యాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం చేస్తున్న ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ కుసుమకుమారి

## ఒరిస్సాలో సెప్టెంబర్ 10వతేదీన ఏ.ఐ.బి.యఫ్ వార్షిక జనరల్‌బాడీ సమావేశం


కలకత్తా: ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ వార్షిక సర్వసభ్యసమావేశం సెప్టెంబరు 10వతేదీన ఒరిస్సాలోని బ్రహ్మపూర్‌లోని గిరిరోడ్‌లోగల గీతాభవన్‌లో ఏ.ఐ.బీ.యఫ్ అధ్యక్షులు ప్రొఫసర్ డా॥బి.సి.మిశ్రా అధ్యక్షతన జరుగనున్నట్లు సెక్రటరీ జనరల్ వై.రామనరసింహ (రాంజీ) ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్చకుల సమస్యల పట్ల స్పందన ఏది?

అర్చకులు ప్రధానంగా చేస్తున్న డిమాండ్లు.-

**1.**సుప్రీంకోర్టు తీర్పుమేరకు దేవాదాయ చట్టం సెక్షన్ 65ఏ ప్రకారం అర్చకులు,ఉద్యోగుల వేతనములు,అలవెన్సుల నిధి ఏర్పాటుచేసి అర్చక,ఉద్యోగులకు వేతనాలు ,అలవెన్సులు చెల్లించాలి.ప్రభుత్వ ఉత్తర్వు 820,326,417లను అమలు పరాచలని కోరుతున్నారు. **2.**ఏకీకృత నిధి ద్వారా ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులు,ఉద్యోగులకు 2015 పీ.ఆర్.సీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి. **3.**దేవాదాయ ధర్మాదాయ సంస్ధలు,ఆలయాల్లో కన్సాలిడేట్,అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అర్చకులు,ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరించి 2015 పీ.ఆర్.సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి.

**4.**ఆలయ అర్చక,ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. వీరి సమస్యలకు పరిషాకరం ఎపుడు జరిగేను.



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు

*గత సంచిక తరువాయి. . .*

బ్రాహ్మణౌన్నతనము గురించి కొంతవరకు విషయావగాహనకు వచ్చాము. ఇకముందు బ్రాహ్మణౌన్నత్యాన్ని సంస్కృత భారతమాధారంగా పరిశీలించి చుద్దాము. ఇట్లా అనుకోవటం చేత తెలుగు భారతంలో ఈ ఔన్నత్యంలేదని పొరపాటున గూడా మనం భావింపగూడదు. కవిత్రయ భారతమే లేకపోయినట్లయితే ఇంత ఇష్టమైన భారత కథ ఆంధ్రులకెక్కడిది. వింటే భారతమే వినాలన్న సామెత ఎట్లావచ్చేది ? సంస్కృత భారతాన్నను సరించటానికి కారణాలివి–

**1.** మనలో చాలమందికి సంస్కృత భారతపరిచయంలేదు. ఆ మాటకొస్తే తెలగు పండితులు చాలమంది తెలుగు భారతం చదవకపోవచ్చు. కారణం తీరికలేక, అవకాశం కుదరక. అవసరమైనప్పుడు ఆఘట్టాన్ని మాత్రమే చూడటం. ఇటువంటి పరిస్థితుల్లో లక్షశ్లోకాలకు–లక్షాపాతికవేలు–పైగా ఉన్న భారతాన్ని పూర్తిగా ఎంతమంది చదువగలరు ?

**2.** కొన్ని కథాఘట్టాలు సంస్కృత భారతానికి తెలుగు భారతానికి తేడాలు కనిపిస్తవి. దీనికి కారణం కవిత్రయం అనుసరించిన ,అనువదించిన మూల భారతానికి నేడు మనకు కనిపించే మూల భారతాలకు కొన్ని భేదాలు కనిపిస్తాయి. ఒక ప్రభావితమైన సంస్కృత సంస్థ మూల భారతాన్ని ప్రచురించడానికి కవిత్రయ భారతాన్ని గూడా–దానిలో ఉన్న ఉపాన్యాలు–ఆధారంగా తీసుకొన్నదంటే మన తెలుగు భారతం విశిష్టతను మనం గ్రహించవచ్చు. శ్లోకాలు, శ్లోకభావాలు కొన్ని కథలు, కథాఘట్టాలు మూలభారతంలో మాత్రమే ఉంటవి గనుక దాని ఆధారంగా విషయాలు వివరించాను.

గరుడోపాఖ్యానము. గరుత్మంతుడు అమృతము తెచ్చి నాగులకు ఇచ్చి తన తల్లి దాస్యమును పోగోట్టిన వృత్తాంతమిది. మూల భారతంలోను నన్నయ గారి భారతంలో ఉన్నది. **మూల భారతంలో వినత తన కుమారుడు గరుత్మంతుడికి ఇట్లా వివరించినది. నాకు ఆహారం కావాలన్నాను.** సముద్రగర్భంలో నిషాదులున్నారు. వాళ్ళు ప్రజలకు కీడు చేస్తున్నారు. వాళ్ళను భక్షించు అన్నది. వాళ్ళలో ఎవరైనా బ్రాహ్మణులుంటే వాళ్ళను తినవాకమని గూడా వివరించింది. అప్పుడు గరుడుడు ఆకలితో ఉన్న నేను ఎవరు బ్రాహ్మణుడు ఎట్లా ఎరుగగలనన్నాడు. **ఆమెని గొంతుకు గాలంలాగా అడ్డుపడి అగ్నిలాగాను మండుతున్న వాడు బ్రాహ్మణుడని తెలుసుకోమని తెలుగు భారతంలో కనిపిస్తుంది.** సంస్కృత భారతంలో బ్రాహ్మణౌన్నత్యం ఇట్లా కనిపిస్తుంది.

***"అగ్ని రర్కో విషంశస్త్రం విప్రోభవతి కోపిత:***
***గురిర్హి సర్వ భూతానాం బ్రాహ్మణ: పరికీర్తిత:"***

కోపించిన బ్రాహ్మణుడు సూర్యుడు, విషము, ఆయుధము లాగా బాధిస్తాడు అందరికి బ్రాహ్మణుడు గురువు. గురుపదానికి గొప్పవాడు పెద్దవాడు అని గూడా అర్ధం. బ్రాహ్మణుడు పైన చెప్పినవాటి వంటి వారు గనుక ఎటువంటి పరిస్థితిలోను వారిని చంపగూడదు. కోపించిన బ్రాహ్మణుడు దహించినట్లుగా సూర్యుడు గాని అగ్నిగాని దహించలేవు బ్రాహ్మణులకింత శక్తి సంధాన వందనాదిని తాననుష్ఠానవల్ల కలిగిందని గ్రహించాలి.

వ్యాస మహర్షి మహాభారతంలో అవకాశాన్ని బట్టి మానవులకుపయోగపడే ఎన్నోవిషయాలు వివరించాడు. శకుంతల చేత బ్రాహ్మణుల గొప్పదనాన్ని కొడుకు గొప్పదనాన్ని ఇట్లా చెప్పించాడు.

***"బ్రాహ్మణోద్వి పదాంశ్రేష్ఠో గౌర్వరిష్ఠా చతుష్పదామ్***
***గురుర్గరీయ సాంశ్రేష్ఠు: పుత్ర: స్పర్శవతాంవర:***

మానవుల్లో బ్రాహ్మణుడే శ్రేష్ఠుడు. నాలుగు కాళ్ల జంతువుల్లో ఆవుశ్రేష్ఠము. గౌరవింపదగిన వాళ్లలో గురువు శ్రేష్ఠుడు. తాకి సూచించవలసిన కాళ్లలో కొడుకు శ్రేష్ఠుడు.

ఒక స్త్రీ తన భర్తకు, రాజుకు ఎవరిలో ఎవరు గొప్పచక్కగా వివరించి చెప్పటం విశేషం. బ్రాహ్మణులు సంధ్యావందనాది నిత్య కర్మాలాచరిస్తూ పితృకర్మలు యజ్ఞకర్మలాచరించాలి. యజ్ఞయాగాదుల్లో దేవతలకిచ్చే వావిస్సులతో దేవతలు తృప్తి చెంది వానలు కురిపిస్తే భూమి సస్యశామలమై కరవుకాటకాలు నశిస్తవి. యజ్ఞయాగాలకు కావలిసిన నేయి, పాలు వావిస్సు ఆవులనుండి వస్తవి. వాటి పేడకూడా యజ్ఞ ద్రావణంగా ఉపయోగపడుతుంది. కనుకనే నిత్యం సంధ్యనాచరించే బ్రాహ్మణుడు ఆవులు బ్రాహ్మిణులు సుఖంగా ఉండాలని కోరతాడే గాని తన సొంతంకోసం ఏమికోరడు తనకోసం ఏమికోరక లోకకళ్యాణం ఆకాంక్షించడం ఎంత విశేషం. ఇది కోరుతున్నాడు కనుకనే బ్రాహ్మణౌన్నత్యం.

**నువ్వులు, దర్భలు.**

ఉపనయ వివాహాల్లోను. పితృకర్మలయిన ఆబ్దికాలు. ఇతర కర్మల్లోను దర్భలనుపయోగిస్తాము. నువ్వులు, దర్భలు పితృ కర్మల్లోడి పాదాలదాక ఒక్కసారి పైనించి క్రిందిదాకా నీమిరి నీకు శక్తి నిస్తున్నాను. ఇక నీకు బాధలుండవు. ఉపదేశించమన్నాడు.వినియోగిస్తాము. పితృకర్మల్లో నల్లనువ్వులు దర్భలు ఎందుకుపయోగించాలో ఆదిపర్వంలో కనిపిస్తుంది.

మిగతా ప్రక్కపేజీలో . . .

10వ పేజీ తరువాయి. . .

*"తిలా: పిశాచాద్రక్షంతి, దర్భారక్షంతి రాక్షసాత్, రక్షంతిశ్రోత్రియా: పంక్తింయతి భిఘుక్త మక్షయమ్".*

మానవులు పితృకర్మలను పిశాచాల బారినుండి నువ్వులు, రాక్షసుల బారి నుండి దర్భలు రక్షిస్తవి. అంటే మన పితృ కర్మలను వాటివల్ల కలిగే ఫలితాలను పిశాచాలు, రాక్షసులు దోచుకోనిపోయే ప్రయత్నం చేస్తారు. నువ్వులు దర్భలు పిశాచాలు రాక్షసులు అపనిచేయకుండా కాపాడుతవి.ఒక చాపలో వరసలో వేద పండితుడుంటే ఆవరుసంతా రక్షిత మవుతుంది. ఒక యతి భోజనం చేస్తే ఆయన తిన్నది అక్షయ మై దాతను కాపాడుతుంది.

### శ్రీకృష్ణుడు బ్రాహ్మణుల కాళ్ళు కడుగుట.

ధర్మరాజు రాజసూయ యాగము చేయుచు వ్యక్తులకు తగిన బాధ్యతలనప్పగించెను. భీష్మద్రోణులకు సమాన ప్రతిపత్తినిచ్చి రాజసూయయజ్ఞ నిర్వాహణ విషయము చూడ ప్రార్ధించెను. శ్రీకృష్ణుడు తనకు తానుగా ఇట్లన్నాడు. నేను బ్రాహ్మణుల కాళ్లు కడుగుతాను. రాజసూయానికి ఎందరో బ్రాహ్మణులు వస్తారు. నేను వచ్చిన బ్రాహ్మణుల కాళ్లు కడుగుతాను.

*"చరణక్షాలనే కృష్ణా బ్రాహ్మణానాం స్వయంవానాభూత్, సర్వలోక సమావృత్త:పిప్రోషు:ఫలముత్తమమ్."*

శ్రీకృష్ణుడు తనంతట తానుగా బ్రాహ్మణుల కాళ్లు కడుగుటకు నిర్ణయించుకొనెను.ఇది ఉత్తమమైన ఫలమిస్తుంది.ఇది అన్ని లోకాలలో కలుగు ఫలములకన్నా ఉత్తమ ఫలమిస్తుందన్నాడు శ్రీకృష్ణుడు.విష్ణువు కృష్ణుడుగా అవతిరించాడు. సాక్షాత్తు విష్ణు రూపమైన శ్రీకృష్ణుడు రాజసూయంలో బ్రాహ్మణుల కాళ్లు కడిగేడు. అంతేగాదు తన బాల్యమిత్రుడు బీద బ్రాహ్మణుడు కుచేలుడు తన దగ్గరకు వచ్చినప్పుడు తన భార్యలు నీళ్లు పోస్తుంటే తాను కాళ్ళుకడిగి తన ఉత్తరీయంతో కుచేలుడి కాళ్ళు తుడిచేడు. శ్రీకృష్ణుడు బ్రాహ్మణౌన్నత్యాన్ని వివరించటా నికే ఇట్లా ప్రవర్తించాడు. బ్రాహ్మణులు భూసురులు, భూమిమీద దేవతలు, వాళ్ల జపాతులు యజ్ఞ యాగాదికర్మలు వాళ్లకు ఇంత ఔన్నత్యాన్నిచ్చినవి. ఈ విషయం నన్నయ గారి తెలుగు భారతంలో కనిపించదు.

## గాయత్రి జపఫలం:-

అరణ్యపర్వంలో మార్కండేయ మహర్షి ధర్మరాజుకు ఎన్నో వివరాలు వివరిస్తాడు. ఇవన్నీ 200వ అధ్యాయంలో కనిపిస్తవి. పాదుకల వ్యాలభనంకోసం శ్లోకాల భావాలు మాత్రమే వివరిస్తున్నాను.

దివ్యమైన గాయత్రి మంత్రం జపిస్తూ ఉదయ సాయంకాలల్లో సంధ్యనుపాసించే బ్రాహ్మణుడు నిత్యమూ పవిత్రుడే. వానికి ఎట్టి పాపములంటివి. తెలియక చేసినపాపములు నశిస్తవి. అటువంటి బ్రాహ్మణుడు నాలుగు సముద్రాలతో కూడిన భూమినంతా దానంగా స్వీకరించినా వానిని ఏపాపమూ అంటదు. సూర్యాది నవగ్రహాలు అబ్రాహ్మణుడికి సౌమ్యంగానే ఉంటవి. అంటే గ్రహి సతులు గాయత్రి మంత్ర జపతత్పురులను భాదించవు. ఎటువంటి దుష్టశక్తులు వానిని భాదించవలేవు. వనివైపు తిరిగి చూడలేవు. గాయత్రి జపతత్పురుడు ప్రజ్వలించే అగ్నివంటివాడు.యజ్ఞములు చేయించేటటువంటి, వేదాధ్యయనం చేయించేటంలో తెలియక దోషాలు జరిగినా అవి వానిని బాధించవు. అతడు ఎటువంటి దానా లు స్వీకరించినా అతనికి ఏపాపమూ అంటదు. బ్రాహ్మణుడు నివురు కప్పిన నిప్పు వంటివాడు. అతడే వేదాధ్యయనం చేసినా చేయకపో యినా, విధ్వాంసుడైనా కాకపోయినా గౌరవార్హుడే. వేదములనెరిగిన వాడు, సదాచారవంతుడు. జ్ఞాని, తపస్వీ-ఇటువంటి బ్రాహ్మణులున్న ప్రాంతమే నగరం. ఆవుల మందలున్న ప్రాంతాగాని విద్వాంసులున్న ప్రాంతంగాని నగరం అనిపించుకొంటుంది. ఇక్కడ బ్రాహ్మణులకు ఆవులకు సమాన స్థానం గౌరవం ఉండటం గ్రహించాలి.

### శ్రీకృష్ణుడు ధర్మరాజుకు బ్రాహ్మణౌన్నత్యమును ఇట్లా వివరిస్తున్నాడు:-

**అనుశాసన పర్వం:39వ అధ్యాయం:-** ఓ ధర్మ నాకు బ్రాహ్మణులు ఎల్లప్పుడూ పూజనీయులే. కారణమేమంటే వాళ్లు భూమిమీద సంచరించే దేవతలు... **"పతేభూమి చరాదేవా:"** వాళ్ళవాక్కుల్లో విష ముంటుంది. **"వాగ్విషా"** అంటే వాళ్ళకు కోపం వస్తే శపిస్తారు. ఆశాపం విషం వంటిది. వాళ్ళు వరాలిస్తారు, అనుగ్రహిస్తారు. ఒకప్పుడు చరావికుడు అనేరాజు తపస్సు చేసి బ్రహ్మను వరాలడిగేడు, అయన బ్రాహ్మణులను అవమానింపవద్దు. అన్నాడు. కాని వాడు బ్రాహ్మణులనవమానించి వాళ్ళ శాపంలో మరణించాడు. కనుకే వాళ్ళు **"వాగ్విషా"**.

ధర్మరాజు యుద్ధంలో జయించినా బంధువులను పెద్దలను పూజ్యులను యుద్ధంలో వధించానని బాధపడుతుంటే శ్రీకృష్ణుడు ధర్మరాజుకు నీతి బోధచేసి మనశ్శాంతిని కలిగించమని భీష్ముడిని కోరేడు. భీష్ముడు నేను అంపశయ్య మీద ఉన్నాను. నాశరీరం గాయాలమయం. నాశరీరంలో గుచ్చుకున్న బాణాలే నాకు పడక. శరీరం బాధామయం, నోరు ఆర్చుకుపోతున్నది. నేనేం ధర్మప్రభోధం చేస్తాను. అన్నీ తెలిసనీ మందగా నేనేమి చేప్పేదన్నాడు. శ్రీకృష్ణుడు భీష్ముడి శరీరం తలనుండి పాదాలదాకా ఒక్కసారిపైనించి క్రిందిదాకా నిమిరి నీకు శక్తినిస్తున్నాను.ఇక నీకు బాధలు ఉండవు.ఉపదేశిం చమన్నాడు

మిగతా ప్రక్కపేజీలో . . .

11వ పేజీ తరువాయి. . .

**భీష్ముడి బ్రాహ్మణ నమస్కారం:** భీష్ముడు ధర్మరాజుకు ధర్మ ప్రభోధం ప్రారంభించాడు. ఈ ధర్మాలన్నీ వివరించినది,కాపాడినది,ఆచరించినది బ్రాహ్మణులు. ఈ ధర్మాలు నిలచి ఉండ టానికి కారణం బ్రాహ్మణులు. కనుక నేముందుగా ధర్మాబనికి కృష్ణునికి నమస్కరించి ధర్మాన్ని నిలిపిన బ్రాహ్మణులకు నమస్కారమన్నాడు. భీష్ముడు 400సంవత్సరాలు నివసిం చాడు.**"వయసా అశీతిపంచక:"** ఆకాలంలో ఆయన విజ్ఞానఖని. అన్ని విషయా లెరిగినవారు చాలా తక్కువ. అటువంటి భీష్ముడు బ్రాహ్మణులకు నమస్కరిస్తున్నా నన్నాడంటే 'బ్రాహ్మణౌన్నత్యాన్ని గ్రహించవచ్చు.

## బ్రాహ్మణుడు దండింపదగినవాడుకాదు:-

భీష్ముడే ఈమాట ధర్మరాజుకు వివరిస్తున్నాడు. సహజంగా బ్రాహ్మణుడు తప్పు చేయడు. ఒకవేళ ఏదైనా కారణంతో ఆయన తప్పుచేసినా,ఆయనను దండింప కూడదు. బ్రాహ్మణులను క్షతముల నుండి కాపాడు వాడు గనుక రాజు క్షత్రియుడైనాడు. క్షతమంటే దెబ్బ. బ్రాహ్మణుడు దండింపదగినవాడు గనుకనే అశ్వథామను పాండవులచేత దండింప చేయక,తానే శపించాడు. కృష్ణుడు శపించినది అశ్వత్థామను మాత్రమే. ఆ శాపం మూడువేల ఏళ్ళు శరీరం. దానిలోని రక్తమాంసాలు విపరీతమైన దుర్గంధం కొడుతూ నిలచిన చోట నిలువక స్థిమితంలేక తిరుగుతాడని, దండన శాశ్వతమవుతుంది. శాపము కొంతకాలానికి తీరుతుంది. ఇది అనుశాసనం. 59వ -అధ్యాయం లోనిది.

## బ్రాహ్మణ జన్మ కర్తవ్యపాలన:-

ఇది అనుశాసనం. 61అధ్యాయం. క్షత్రియుడైన భీష్ముడు తన మనుమడు ధఋరాజుకు బ్రాహ్మణ కర్తవ్యపాలన గురించి వివరిస్తున్నాడు- ఇక క్షత్రియుడు మరో క్షత్రియుడికి బ్రాహ్మణ ధఋాలు ఉపదేశించుట ఏమిటనిపిస్తుంది. బ్రాహ్మణ ధర్మాలు ఏమిటో తెలియని రాజు ఒక బ్రాహ్మణుడు తన ధర్మాలు నిర్వర్తిస్తు న్నాడా లేదా అని ఏమీ విచారించగలుగుతాడు? అలా నిర్వర్తించని బ్రాహ్మణుడి చేత నిర్వర్తించ చేయడం రాజు విధి.

బ్రాహ్మణుడు వేదాలు అధ్యయనం చేయాలి. వివాహం చేసుకుని సంతానం పొందాలి. తనభార్యతో మాత్రమే జీవించాలి. మూర్ఖుడు కాకూడదు. మితంగా భుజించాలి. దేవతాకార్యాలు నిర్వర్తించే వాడు కావాలి. కృతజ్ఞుడు కావాలి. సత్యమే పలకాలి. మృధువుగా మాట్లాడాలి. ఎవరినీ ఆశించేవాడు కాకూడదు. క్షమా గుణం ఉన్నవాడు కావాలి. ఇంద్రియములను జయించినవాడు కావాలి. విధేయుడిగా ఉండాలి. హవ్య,కవ్యముల విషయములో అప్రమత్తంగా ఉండాలి. హవ్యమంటే దేవతలకిచ్చే హవిస్సులు. యజ్ఞ యాగాదులు. కవ్యమంటే పితృదేవతలకిచ్చే తర్పణాలు. పితృదేవత సంబంధమైనవి. ఈనాడు తద్దినాలు ఎంతమంది పెడుతున్నారు. అన్ని విషయాల్లో జాగ్రత్త ఉండాలి. ఇపుడు బ్రాహ్మణులకు దానం చేయాలి. అసూయ ఉండకూడదు.

***బ్రాహ్మణుల గొప్పతనాన్ని వివరించమన్నాడు ధర్మరాజు-దానికి భీష్ముని సమాధానమే ఈ అనుశాసనికి 151వ అధ్యాయం.***

బ్రాహ్మణులను అవమానింపకూడదు. వారు అన్ని లోకములను భరిస్తారు. తపస్సే వారి ధనం. వారి వాక్కే వారి బలం. వారు యజ్ఞస్వరూపులు. యజ్ఞాలు చేసేది వారే కదా! పితృ కర్మల వాఇరివల్లనే జరుగుతున్నవి కనుక వారు పితృదేవతా స్వరూపులు. దైవము కాని దాన్ని దైవంగా మారుస్తారు. దైవాన్ని దైవం కాకుండా చేస్తారు. బ్రాహ్మణుడు విద్యావంసుడైనా కాకపోయినా గౌరవింపదగినవాడే. వాళ్ళు దేవతలకు దేవతలు.

బ్రాహ్మణులు నిత్యం సంధ్యావందనం చేయాలి. శిఖను (పిలకను) ధరించాలి. శూద్రులచేత భోజనం తినకూడదు. సత్యమే పలకాలి. ఎపుడూ కూడా సుచిగా,శుభ్రంగా ఉండాలి. శారీరకంగా, మానశికంగా పవిత్రంగా ఉండాలి. వారికి ధర్మాన్ని మించినది లేదు. బ్రాహ్మణుల గొప్పదనం భారతం ఎంతగా వివరించిందో వాళ్ళ బాధ్యతలు అంతగానే వివరించింది. ఈ కలియుగంలో అవన్నీ ఆచరించడానికి వీలు కాకపోయినా,నియతంగా ఉదయం, సాయంకాలంలో సంధ్యనాచరిస్తూ మానశికంగా,శారీరకంగా పవిత్రంగా ఉంటూ ఎదుటివారిని గౌరవిస్తూ తన ధర్మాన్ని తాను పాటిస్తే ఏనాటికైనా బ్రాహ్మణుడు పవిత్రతను కాపాడుకోవచ్చు. బ్రాహ్మణుడు,ఆవు రెండూ పవిత్రమైనవే. దాని గొప్పతనాన్ని అనుశాసనపర్వం 51అధ్యాయం 21వ శ్లోకం ఇట్లా వివరిస్తున్నది.

బ్రాహ్మణులు,ఆవులు ఒక కులమునకు చెందినవారే. బ్రాహ్మణులకు మంత్రశక్తి ఉన్నది. ఆవులలో హవిస్సు ఉన్నది. హవిస్సు అన్నంలో కొద్దిగా బెల్లం వేసి. ఆవుపాలతో వండి దానిలో ఆవునెయ్యి కలిపితే యజ్ఞయాగాదులలో హవిస్సులుగా ఏర్పడుతుంది. మంత్రాలు చదువుతూ,అగ్నిలో హవిస్సు ఆవునెయ్యివేసి హోమం చేస్తారు. హోమానికి మంత్రాలు ఎంత ముఖ్యమో హవిస్సు కూడా అంతే ముఖ్యం. కనుకనే వారిద్దరూ "కులమేకం ద్విధాకృతం - ఒకే కులం రెండు విధాలుగాఆ కనిపిస్తారని భారతం వివరిస్తుంది.

మిగతా వచ్చే సంచికలో . . .

చికలో . . .

# ఉపనిషత్కథలు: బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి

(బ్రహ్మజ్ఞాని బ్రహ్మమే అవుతాడు)



సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడు దేవతలం దరికంటే ముందు పుట్టాడు. అన్ని శాస్త్రాలకి ఆధారమైన బ్రహ్మ విద్యను మొదట అధర్వుడికి నేర్పించాడు. బ్రహ్మ ఉపదేశించిన బ్రహ్మ విద్యని అధర్వుడు **'అంగీరుడికి'** ఉపదేశించాడు. అదే విద్యని భరద్వాజ గోత్రంలో పుట్టిన **'సత్యవహుడు'** అధర్వుడి నుంచి ఉపదేశంపొంది ఆ విద్యనే **'అంగీరసుడికి'** ఉపదే శించాడు. గురువు ద్వారా శిష్యుడు , ఆ శిష్యుడు తన శిష్యుడికి ఉపదేశిస్తూ వెళ్ళడం వల్ల బ్రహ్మవిద్య అంగీరసుడికి చేరింది. ఉత్తమ గృహస్తుడిగా పేరు పొందిన శౌనక మహర్షి బ్రహ్మవిద్యలో అపారమైన పాండిత్యం కలిగిన మహర్షుల్లో అంగీరష మహర్షి గొప్పవాడని, తన సందేహాల్ని ఆయన తీర్చగలడనీ తెలుసుకుని ఆయన ఆశ్రమానికి బయలు దేరాడు. పూల చెట్లతోను, పండ్ల చెట్లతోను ఆవరించి ఉన్న ఆ ప్రదేశం చాలా ప్రశాంతంగా ఉంది. ఒకే స్వరంతో వినిపిస్తున్న బ్రహ్మచారుల వేద స్వరాలు మనస్సుకి ఆనందాన్ని కలుగచేస్తు న్నాయి. **"స గురుమేవాభి గచ్ఛేత్ సమిత్ ప్రాణి: శ్రోత్రియం బ్రహ్మ నిష్టం"** అని వేదంలో చెప్పబడిన విధంగా శౌనక మహర్షి శాస్త్ర ప్రకారం తనతో సమిధులు, పూలు, పళ్ళు తీసుకుని వెళ్ళాడు. దట్టమైన చెట్లతో చీకటిగా ఉన్న అడవుల్ని సెలయేళ్ళని దాటుకుం టూ అంగీరసుడి ఆశ్రమానికి చేరుకున్నాడు .ఏకాంతంలో కూర్చున్న మహర్షిని తనతో తెచ్చిన పూలతో పూజ చేసి,సమిధులు, పళ్ళు ఇచ్చి సాష్టాంగ నమస్కారం చేసి నిలబడ్డాడు.

కొంచెం సేపయ్యాక **"పూజ్యులైన ఓ మహర్షీ ! మానవుడు దేన్ని తెలుసుకోవడం వల్ల ఈ ప్రపంచం మొత్తాన్ని తెలుసుకోగలు గుతాడు** అని తనకు గల సందేహన్ని తీర్చమని అడిగాడు.

అంగీరసమహర్షి శౌనకుడికి ఈ విధంగా వివరిస్తున్నారు. శౌనకా! పరా, అపరా అనే రెండు విద్యలు తెలుసుకోవలిసిన విద్యలని బ్రహ్మవిదులు చెప్తున్నారు. ఈ రెండు విద్యల్లో ధర్మాధర్మాల్నీ, వాటి సాధన గురించి, వాటి ద్వారా కలిగే ఫలితాన్ని తెలియచేసే నాలుగు వేదాలు, వాటి అర్ధాల్ని తెలియచేసే శిక్ష, కల్పం, వ్యాకరణం,నిరుక్తం, చందస్సు, జ్యోతిష్యం అనే ఆరు వేదాంగాలూ అపరా విద్యలు. స్వర్గానికి చేరడానికి అవసరమైన కర్మకాండలు కూడా అపరా విద్యలే.శాశ్వతంగా ఉండేదాన్ని గురించి అమరత్వాన్ని గురించీ తెలియ చేసేది పరావిద్య. జ్ఞానేంద్రియాలకు కనిపించనిది, కర్మేంద్రియాలకి దొరకనిది, పెరుగుదల లేనిది, రంగు, కళ్ళు, చెవులు, కాళ్ళు, చేతులు లేనిది, శాశ్వతమైనది, అంతటా వ్యాపించింది, అత్యంత సూక్ష్మమైంది, సృష్టికి మూలకారణమైంది అయిన అక్షరతత్వాన్ని జ్ఞానులు సకల జగత్తుకూ కారణమైన దాన్నిగా అంతటా చూడగలుగుతున్నారు. సాలెపురుగు తన గూడును నోటి నుంచి వెలుపలికి తీసి తిరిగి తనలోకే తీసుకునే విధంగాను, భూమి నుంచి మూలికలన్నీ పుట్టుకోచ్చే విధంగానే, మానవుని తలమీద, శరీరం మీద తలవెంట్రుకలు ఏ ప్రయత్నం లేకుండానే పెరిగే విధంగా, అక్షర తత్వం నుండి విశ్వం పుట్టుకోస్తుంది. అది విని శౌనకుడు **"మహర్షీ! జగత్తు ఉత్పత్తిక్రమం ఎలా ఉంటుదో తెలియ చెయ్యండి"** అన్నాడు.

తపస్సు వల్ల బ్రహ్మం , దాని నుండి అన్నం పుడుతోంది. అన్నం నుంచి ప్రాణశక్తి, మనస్సు, పంచ భూతాలు, లోకాలు, కర్మలు అన్నీ ఉధ్భవిస్తున్నాయి. సృష్టికర్త, సర్వవిదుడు, ఙ్ఞానమే తపంగా గల బ్రహ్మ, సకల ప్రాణాలు, వాటి ఆహారం అన్నీ పరబ్రహ్మం నుంచే ఉద్భవిస్తున్నాయి. ఋషులు వేదమంత్రాల్లో ఏయే వేదకర్మల్నీ తెలుసుకున్నారో అవన్నీ కూడా సత్యమే అని వేదాలు వర్ణిస్తున్నాయి. సత్యాన్ని ఇష్టపడే వాళ్ళందరూ దీన్ని తప్పనిసరిగా ప్రతిరోజూ అనుష్టానం చెయ్యాలి. పుణ్యకర్మల ఫలితాన్ని అనుభవించడానికి చేరవలసిన లోకానికి ఇదే మార్గం.

హోమాగ్ని చక్కగా మండుతూ జ్వాలలు లేస్తూ ఉన్నప్పుడు అగ్నికి శ్రద్ధతో ఆహుతులు సమర్పించాలి. అగ్నిహోత్ర యజ్ఞం చేసే సమయంలో అమావాస్య రోజున, పౌర్ణమి రోజున, చాతుర్మాస్యంలోను, పంట నూర్పిడి సమయంలోను చేయవలసిన కర్మలు చేయకపోయినా, యజ్ఞసమయంలో చేయాల్సిన కర్మలు చేయకపోయినా, అతిధులు లేకపోయినా, విశ్వేదేవతలకి ఆహుతులు లేకపోయినా పశువులకి పక్షులకి ఆహారదానం చెయ్యకపోయినా, శాస్త్ర పద్ధతికి విరుద్ధమైన కర్మలు చేసినా, అటువంటి యజ్ఞం ఏడు లోకాల్లోను యజ్ఞకర్త యొక్క ఉత్తరగతుల్ని నాశనం చేస్తుంది. భగభగలాడే అగ్నికి ఏడు నాలుకలు, అవి కాళీ, కరాళీ , మనోజవా, సులోహజతతా, సుధూమ్రవర్ణా, స్ఫులింగిని, విశ్వ రుచి. దేదీప్యమానంగా వెలిగే ఈ జ్వాలల్లో ఇవ్వవలసిన విధంగా ఆహుతులిచ్చిన వాళ్ళని ఆ ఆహుతులే సూర్యకిరణాలై దేవతలకి ప్రభువైన ఇంద్రుడి దగ్గరికి తీసుకుని వెడతాయి.

కళకళలాడుతున్న ఆహుతులు యజ్ఞకర్తని ఆదరంగా

మిగతా ప్రక్కపేజీలో . . .

13వ పేజీ తరువాయి. . .



ఆహ్వానించి సూర్యకిరణాల ద్వారా తీసుకుని వెడతాయి. తియ్యని మాటలతో మర్యాదపూర్వ కంగా **"మీరు మీ పుణ్యకర్మల వల్ల సంపాదించుకున్న పావనమైన పుణ్యలోకం ఇదే"** అంటూ వెంట తీసుకుని వెడతాయి. పద్దెనిమిది అంగాలతో ఉండే యజ్ఞకర్మలన్నీ నిజానికి బలంలేని మృత్యువు అనే చక్రంలో పడి మళ్ళీ మళ్ళీ తిరుగుతూ ఉంటారు వేదవేదాంగాలు తమకే బాగా తెలుసునని, గొప్పగా చెప్పుకునే అజ్ఞానులు కూడా అనేక జన్మలు పొందుతారు. కర్మఫలాల మీద కోరిక ఉన్న వాళ్ళకు ఎప్పటికీ జ్ఞానోదయం కలగదు. కనుక, పూర్వ జన్మ ఫలితంతో స్వర్గలోక సుఖాలు అనుభవించాక మళ్ళీ వాళ్ళకు కలిగేది అధోగతే. యజ్ఞకర్మలు, పుణ్యకార్యాలు మాత్రమే అన్నింటికంటే ఉత్తమమైనవి అనుకునేవాళ్ళు భోగాలతో నిండిన స్వర్గలోకాలకు చేరి పుణ్యఫలాన్ని అనుభవించాక తిరిగి హీనమైన లోకాల్లోకి ప్రవేశిస్తారు. ప్రశాంతమైన మనస్సు కలవాళ్ళూ, జ్ఞానవంతులూ భిక్షటన చేస్తూ, అడవిలో ఏకాంతంగా కూర్చుని, శ్రద్ధతో తపస్సు చేసుకుంటూ జీవితాన్ని గడుపుతూ పాపాలన్నింటినీ ఇక్కడే ప్రక్షాళన చేసుకుని సూర్యమార్గం ద్వారా శాశ్వతమైన బ్రహ్మం ఉండే చోటికి చేరుకుంటారు. కర్మలవల్ల పరబ్రహ్మను పొందలేే కనుక, పరబ్రహ్మ తత్త్వాన్ని తెలుసుకునేందుకు వేదాలు నేర్చినవాడు, బ్రహ్మనిష్ఠుడు అయిన గురువు దగ్గర చేరి శిష్యరికం చెయ్యాలి. సాధన చెయ్యగలిగిన శక్తి, ఏకాగ్రత కలిగిన మనస్సుతో ఆసక్తి కలిగి తన దగ్గరికి వచ్చిన శిష్యుడికి గురువు సంపూర్ణంగా బ్రహ్మవిద్యని అందించాలి.

జ్వాలలు లేస్తున్న మంటలనుంచి అటువంటి వేలకొద్దీ నిప్పురవ్వలు పుట్టుకొస్తున్నట్టు, శాశ్వతమైన బ్రహ్మం నుంచి అనేక విధాలైన జీవులు పుట్టుకొచ్చి మళ్ళీ అందులోనే లీనమవుతాయి. తనకు తానుగా ప్రకాశించేవాడు. ఆకారం లేనివాడు, అనాదిగా పరిశుద్ధమైనవాడు, అంతటా వ్యాపించినవాడు అయిన పరబ్రహ్మ లోపల, బయటా కూడా ఉన్నాడు. జీవుడికి, మనస్సుకి కూడా పూర్వం నుండి ఉన్న ఆ పరబ్రహ్మం కంటికి కనిపించని విశ్వం యొక్క పుట్టుకకు కారణమై, రూపానికి కూడా అతీతమై ఉన్నాడు. పరబ్రహ్మ తత్త్వం నుంచే జీవం, మనస్సు, అన్ని ఇంద్రియాలు, గాలి, ఆకాశం, నిప్పు, నీళ్ళు, అంతటికీ ఆధారమైన భూమి అన్నీ పుట్టాయి.

ఈ పరబ్రహ్మ తత్త్వానికి శిరస్సు దేవలోకం, కళ్ళు సూర్యుడు చంద్రుడు, చెవులు దిక్కులు, తెరిచి ఉన్న నోళ్ళు ప్రసిద్ధమైన వేదాలు, ఊపిరి గాలి, జగత్తు గుండెజ ఈ భూమి పుట్టేది పాదాలనుంచే. ఈ తత్త్వమే అన్ని భూతాల్లోనూ ఉన్న ఆత్మ.

ఆతత్త్వం నుంచే దేవలోకం పుట్టింది. సూర్యుడు దేవలోకాన్ని ప్రకాశింపచేస్తున్నాడు. దేవలోకంలో ఉండే చంద్రుడి నుండి వర్షించే మేఘాలు, ఆ మేఘాలవల్ల కురిసే వర్షం వల్ల భూమి మీద ఓషధులు, పురుషుడు స్త్రీయందు రేతస్సు విడవడం ద్వారా జీవులు పుడుతున్నాయి. ఈ విధంగా అంతటా వ్యాపించిన ఆ తత్త్వం నుంచి ఎన్నో జీవులు పుట్టుకొస్తున్నాయి.వేదఋక్కులు, సామగానాలు, యజ్ఞవిధులు, వ్రతాలు , క్రతువులు, కర్మలు, యజ్ఞ దక్షిణాలు, యజ్ఞసమయం, యజమాని, సూర్య చంద్రులు పావనం చేసే లోకాలు, అన్ని లోకాల్లో ఉండే దేవతలు, సాద్యులు, మానవులు, జంతువులు, పక్షులు, ఉచ్వాశ నిశ్వాసాలు, వరి యవధాన్యాలు, తపస్సు, శ్రద్ధ,సత్యం, బ్రహ్మచర్యం, విధులు, నిషేదాలు అన్నీ కూడా ఈ తత్త్వం నుంచే పుడుతున్నాయి.దాన్నుంచే ఏడు ఇంద్రియాలు, వాటి గ్రహణ శక్తులు, విషయాల జ్ఞానం, హృదయ కుహరంలో జీవశక్తులు సంచరించే ఏడేడు లోకాలు, అన్నీ ప్రభవిస్తున్నాయి. వీటన్నింటినీ ఏడేడుగా భగవంతుడే సృష్టించాడు. సముద్రాలు, పర్వతాలు కూడా భగవంతుడి నుండి సంభవించాయి. యజ్ఞకర్మలు, జ్ఞానం, తపస్సు సమస్తంలోనూ ఆ తత్త్వమే నిండి ఉంది. ఓ సౌమ్యుడా హృదయ కుహరంలో ఒదిగి ఉన్న తత్త్వమే అన్నిటికంటే ఉత్తమం, శాశ్వతం అయిన బ్రహ్మ తత్త్వంగా తెలుసుకున్నవాడు అజ్ఞానాన్ని పోగొట్టుకుని ఈ జన్మలోనే మోక్షాన్ని పొందుతాడు. అన్ని అనుభవాల్లో కనిపించేది. అతి దగ్గరలో ఉన్నది, హృదయ కుహరంలో ఉండేది అయిన ఈ బ్రహ్మం అన్నింటికీ ఆశ్రయం, కదిలేవి, శ్వాసించేవి, రెప్పలార్చేవి, ఆర్చనివి అన్నీ కూడా బ్రహ్మంలోనే స్థిరంగా ఉన్నాయి. స్థూల సూక్ష్మాలకు కారణమైనది, అందరూ ఆరాధించేది, అన్నింటి కంటే ఉత్తమమైంది. జ్ఞానానికి కూడా అందనిది అయిన బ్రహ్మాన్ని తెలుసుకో --

ప్రకాశవంతమైంది, అణువుకంటే సూక్ష్మమైంది, శాశ్వతమైంది అయిన బ్రహ్మం అన్ని లోకాలకీ, ఆ లోకాల్లో నివసించేవాళ్ళకి కూడా నిలయమై ఉంది. ప్రాణం, వాక్కు మనస్సు, మంచి వస్తువు, అమరత్వం కూడా ఈ బ్రహ్మమే. **'ఓం'** అనే ప్రణవ మంత్రమే దనస్సు. లోనున్న ఆత్మే బాణం. బ్రహ్మమే లక్ష్యం అనుకుని ప్రశాంతమైన మనస్సుతో ఆ లక్ష్యాన్ని చేరాలి. భూమ్యాకాశాలు, వాటి మధ్యనున్న అంతరాళం, మనస్సు, పంచ ప్రాణాలు దేనితో అల్లుకుని ఉన్నాయో అదే ఆత్మ అని తెలుసుకో. ఈ సంసార

మిగతా ప్రక్క పేజీలో . ..

14వ పేజీ తరువాయి. . .



సాగరాన్ని దాటి అమరత్వాన్ని చేర్చే మార్గం ఇదే.

రథ చక్రంలో ఉన్న ఆకులన్నీ ఇరుసే ఆధ ఉన్నట్టు, శరీరంలో ఉన్న నాడులు, సిరలతో నిం హృదయకోశం లోపల ఆత్మ అనేక విధాలుగా సం ఉంటుంది. ఆ ఆత్మనే **'ఓమ'** అని ధ్యానించాలి. యాకాశంలో జ్యోతిర్మయమైన బ్రహ్మపురంలోనే అ స్తుంది. మనస్సే దానికి వస్త్రం. ప్రాణ శరీరాలకి అది యజ మాని హృదయంలో స్థిరంగా ఉన్నా శరీరమంతా ఆవహించి ఉంటుంది. జ్ఞానులు మాత్రమే ఆనందమయమైన అమరత్వ స్థితిని తెలుసుకుంటారు. ఆత్మను తెలుసుకోవడం వల్ల అజ్ఞానం నశించి, సందేహాలన్నీ తీరి, జ్యోతిస్వరూపమైన మనిషి యొక్క ఆనందమయకోశంలో నిర్మలం, నిరవయవం, విశుద్ధం అయిన బ్రహ్మన్ని చూడగలరు. కాంతినిచ్చే వాటన్నింటికీ కాంతినిచ్చేది అదే. దాన్ని గురించే ఆత్మవిదులు తెలుసుకుంటారు. అక్కడ సూర్యుడు, చంద్రుడు, తారలు, మెరుపులు, అగ్ని కూడా, ఆత్మకు ఉండే తేజస్సు వల్ల మాత్రమే కాంతిని పొందుతున్నాయి. విశ్వమంతా ఆత్మజ్యోతి వల్లనే దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. ఇదంతా శాశ్వతమైన బ్రహ్మమే. కింద, పైన, అన్ని వైపులా, ముందూ, వెనుక అంతటా ఆ బ్రహ్మం విస్తరించి ఉంది.

స్వయంప్రకాశకుడు, బ్రహ్మంకంటే కూడా ముందు న్నవాడు, విశ్వమంతిటికి కర్త అయిన, పరమాత్మను తెలుసు కున్న సాధకుడు పుణ్యపాపాల్నీ దాటి దు:ఖంలేని సమస్థితిని పొందుతున్నాడు. ఈశ్వరుడే అన్ని జీవుల్లోనూ ప్రాణంగా ప్రకాశిస్తున్నాడని తెలుసుకున్న సాధకుడు ఆత్మయందే విహరిస్తూ, ఆనందిస్తూ, పుణ్యకార్యాలు చేస్తూ బ్రహ్మజ్ఞానుల్లో మొదటివాడుగా నిలబడతాడు. ఆత్మనిగ్రహం ఉన్నవాళ్ళు కొంచెం కూడా పాపాలు లేకుండా చేసుకుని జ్యోతిర్మయం, పరిశుద్ధం అయిన ఆత్మానుభూతిని పొందుతారు. సత్యం, తపస్సు, ధ్యానం, జ్ఞానం, బ్రహ్మచర్యం వదలకుండా ఆచ రిస్తూ ఉండేవాడు పరమాత్మని తనలోనే చూడగలడు. ఆత్మని మాటలతో వర్ణించలేం. కళ్ళతో చూడలేం. ఇంద్రియాలతో అనుభవించలేం. పుణ్యకార్యాలవల్ల కూడా అది సాధ్యం కాదు. మనస్సు ప్రశాంతంగానూ, నిర్మలంగానూ ఉన్నప్పుడు ప్రాణాన్ని మనస్సుని, శరీరాన్ని అన్నింటినీ వదిలేసి ధ్యానంలో ఉండి ఆత్మను దర్శించాలి. ఈ శరీరంలో ప్రాణం అయిదు విధాలుగా వ్యాపించి ఉంటుంది. సూక్ష్మమైన ఆత్మజ్ఞానం వల్లనే అది తెలుస్తుంది. మనిషి జ్ఞానం చుట్టూ ఇంద్రియాలు అల్లుకుని ఉంటాయి. స్వచ్ఛమైన, నిర్మలమైన జ్ఞానంతో ఆత్మదర్శనం కలుగుతుంది. పరిశుద్ధమైన మనస్సు కలవాడు తనకిగల కోరికల్నీ వెంటనే పొందగలుగు తాడు. కనుక, లోకంలో సంపదల మీద కోరికలు ఉన్నవాడు ఆత్మజ్ఞానం పొందినవాణ్ణి ఆరాధించాలి.

ఆత్మసాక్షాత్కారం పొందినవాడు ప్రకాశవంతమైన, జగత్తుకు ఆధారమైన బ్రహ్మన్ని తెలుసుకుని మోక్షాన్ని పొందుతాడు. ఆత్మ సాక్షాత్కారం పొందిన జ్ఞానికి కోరికలు ఈ జన్మలోనే నశించి పోతాయి. ఆత్మానుభవం పొందిన ఋషులు ఆత్మజ్ఞానంతో అంతటా పరమాత్మనే దర్శించుకుంటారు. వైరాగ్యం, నిరంతర సాదన వల్ల ఆత్మసాక్షాత్కారం పొంది పరబ్రహ్మను దర్శించి మోక్షాన్ని పొందుతారు. పరబ్రహ్మ తత్త్వాన్ని తెలుసుకున్న ప్రతివాడు పరబ్రహ్మే అవుతాడు. **"సయోహ వై తత్పరమం బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి"** అతడి వంశంలో అందరూ బ్రహ్మవిదులే జన్మిస్తారు. దు:ఖాలకి, పాపాలకి అతీతుడై **'అమృతో భవతి'** మరణం లేనివాడుగా అవుతున్నాడు.

అటువంటి బ్రహ్మవిద్యావేత్తకు నమస్కారాలు అంటోంది శ్రుతి.

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి !!**



నెల్లూరులో నూతనంగా ఏర్పడిన బ్రాహ్మణ సేవాసంఘాల సమితి మహిళా కార్యవర్గ కమిటీవారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమ దృశ్యం ఇది.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే. జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావందన పుస్తకమును ఉచితంగా పంపబడును.**

**మంచి పుస్తకం బంగారంకంటే విలువైనది.**

# వ్యక్తిత్వ వికాసం — రష్యా విజ్ఞాని

ధారా వాహికం

రష్యా దేశంలో ఒక గొప్ప విజ్ఞాని ఉండేవాడు. ఆయన తన ప్రయోగశాలలో ఏదో ఒక పరిశోధనలో సదా సర్వవేళలా తలమునకలై ఉండేవాడు.

ఇలా ఉండగా ఒక రోజు ఆ ఊరి ప్రముఖులు కొందరు ఆయనను చూడడానికి వచ్చారు. ఆ ప్రముఖులు విజ్ఞానితో, **"మన ఊళ్ళో ఫలానా రోజున, సాయంత్రం సరిగ్గా ఆరు గంటలకు ఒక ముఖ్య కార్యక్రమం ఘనంగా జరపాలని నిశ్చయించుకున్నాం. ఆ కార్యక్రమానికి మీరు ముఖ్య అతిథిగా విచ్చేయాలని విన్నవించుకుంటున్నాం"** అని చెప్పారు.వారి విన్నపాన్ని విన్న విజ్ఞాని, **"నేను సదా నా ప్రయోగశాలలో ఏదో ఒక వైజ్ఞానిక పరిశోధనలో మునిగి పోయి ఉంటాను. కాబట్టి ఇటువంటి కార్యక్రమాలలో నేను పాల్గొనలేను"**అని నిర్మోహమాటంగా చెప్పాడు. కాని అహ్వాన సంఘ సభ్యులు ఆయనను అంత తేలికగా వదిలేట్లు కనిపిం చలేదు. వారు ఆయనను మరీమరీ బల వంతపెట్టి తాము తలపెట్టిన ఆ కార్యక్రమంలో పాల్గొన డానికి ఎలాగో అలా సమ్మతింపజేశారు. వాళ్ళు అంతగా బలవంతపెట్టడం మూలంగా, మరో దారిలేక ఆ విజ్ఞాని వాళ్ళ విన్నపానికి తల ఒగ్గాడు. కార్యక్రమం జరిగే ఆ ఫలానా రోజు రానే వచ్చింది.


విజ్ఞాని అలవాటు ప్రకారం ఆ రోజు కూడా ప్రయోగశాలలో తన పరిశోధనలో లీనమై ఉన్నాడు. హఠాత్తుగా ఆయనను తాను పాల్గొనడానికి సమ్మతించిన కార్యక్రమానికి వెళ్ళాలన్న విషయం జ్ఞాపకానికి వచ్చింది. అప్పటికే సమయం సాయంత్రం ఆరు గంటలయింది. ఆరు గంటలకు కార్యక్రమం జరిగేచోట ఆయన కచ్చితంగా ఉండాలి. ఆ కార్యక్రమం గురించి ఆయన పూర్తిగా మరిచిపోయాడు. దాన్ని గురించి జ్ఞాపకం రాగానే ఆయన హడావిడిగా పరిశోధనాశాల నుండి బైటకు వచ్చాడు. బైటకు రాగానే ఆయన, కాస్త దూరంలో ఒక గుర్రపుబండి నిలబడి ఉండడం చూశాడు. దాన్లో హడావిడిగా ఎక్కి కూర్చున్నాడు. **"ఊ... త్వరగా బండిని పోనివ్వు ! ఊ... త్వరగా బండిని పోనివ్వు? అని చెప్పి,** మళ్ళీ తన వైజ్ఞానిక పరిశోధన గురించిన ఆలోచనల్లో మునిగిపోయాడు.

అప్పుడు గుర్రబ్బండి వాడు, **"అయ్యా ! ఎక్కడికి** వెళ్ళాలి?"అని విజ్ఞానిని అడిగాడు. అలా బండివాడు అడగడం, తన వైజ్ఞానికి పరిశోధనల గురించిన ఆలోచనల్లో లీనమై ఉన్న విజ్ఞాని చెవుల్లో పడలేదు. ఆయనకు బండివాడు ఏదో అడుగుతున్నాడని మాత్రం లీలగా అర్థమయింది. బండివాడి మాటలు ఏవీ వినిపిం చుకోకుండా విజ్ఞాని మళ్ళీ, **"ఏదీ మాట్లాడకు! త్వరగా బండిని పోనివ్వు!"**అని బండివాడితో చెప్పి , మళ్ళీ తన వైజ్ఞానిక పరిశోధన గురించిన ఆలోచనల్లో లీనమయ్యాడు. గుర్రబ్బండి కొంతదూరం వెళ్ళింది. అప్పుడు మళ్ళీ బండివాడు, **"అయ్యా! ఎక్కడకు వెళ్ళాలి? "** అని విజ్ఞానిని మళ్ళీ అడిగాడు. విజ్ఞాని ఏదో ఆలోచిస్తూనే, **"సమయం అట్టే లేదు. త్వరగా బండిని పోనివ్వు ! త్వరగా బండిని పోనివ్వు ! "** అంటూ బండివాడిని తొందర బెట్టాడు. బండివాడు కిమ్మనకుండా విజ్ఞాని ఆదేశించినట్లు బండిని వేగంగా పోనివ్వ సాగాడు. మధ్యమధ్యలో బండివాడు విజ్ఞానితో,**"అయ్యా! ఎక్కడకు వెళ్ళాలి?** అని అడుగుతూనే ఉన్నాడు. కాని విజ్ఞాని తన ఆలోచన ల్లోనే ఉండిపోయి,**"త్వరగా బండిని పోనివ్వు! "**అని మాత్రం ముక్త సరిగా జవాబివ్వసాగాడు. ఈ తీరులో గుర్రబ్బండి చాలసేపు పయనించింది. విజ్ఞాని ఒక రకంగా తన ఆలోచనల్లోనుండి విడవడ్డప్పుడు, ఆయన ఫలానా చోటు పేరు చెప్పి, **"ఆ చోటుకు వచ్చేశామా ! "**అని బండివాడిని అడిగాడు. అందుకు బండివాడు **"మీరు బండిలో ఎక్కి కూర్చోగానే, 'త్వరగా బండిని పోనివ్వు ! త్వరగా బండిని పోనివ్వు!'** అని మాత్రం చెప్పారు. ఎక్కడకు వెళ్ళా లో చెప్పనేలేదు. **"బండి బయలుదేరినప్పటి నుండి నేను మధ్య మధ్యలో, 'ఎక్కడకు వెళ్ళాలి'** అని మిమ్మల్ని అడుగుతూనే వచ్చాను. కాని మీరు నా ప్రశ్నను వినిపించుకోకుండా , **'త్వరగా బండిని పోనివ్వు, త్వరగా బండిని పోనివ్వు!** అని మాత్రమే చెబుతూ వచ్చారు. **"ఇప్పుడే మీరు చోటు పేరు చెప్పి, 'ఆ చోటుకు వచ్చేశామా? అని అడిగారు. మీరు చెప్పిన చోటుకు మనం రాలేదు. ఎక్కడకు వెళ్ళాలో అని ముందే చెప్పకుండా, ఇప్పుడు మనం వెళ్ళవలసిన చోటు వచ్చేసిందా అని అడిగితే, ఆ చోటు ఎలా వస్తుంది?"** అని ఆయనను అడిగాడు.

ఈ విధంగానే జీవితంలో ఎటువంటి ఉన్నత లక్ష్యమూ లేకుండా మనలో అత్యధిక సంఖ్యాకులు ఎక్కడకో,ఎందుకో తహ తహతో పరుగులెత్తుతుంటాం.**'ఈ చోటుకు వెళ్ళాలి'** అనే ఎలాంటి లక్ష్యం లేకుండా గుర్రబ్బండి పరుగెత్తింది. అలాకాకుండా ఏదో ఒక ఉన్నత లక్ష్యం చేగొని, దాని వైపుగా వెళ్లేటట్లు మన జీవితాన్ని మలచుకోవాలి. ఇది ఎంతో కీలకమైనది.**"దురదృష్టవశాత్తు జీవితంలో అత్యధికసంఖ్యాక జనులు ఎటువంటి ఉన్నతమైన ఆశయం లేకుండా,అంధకారమయ జీవితంలో కొట్టుమిట్టాడుతూ సాగి పోతున్నారు. ఉన్నత ఆశయాన్ని చేగొన్న వ్యక్తి వెయ్యి తప్పులు చేస్తే, ఆశయరహితుడై జీవిస్తున్న వ్యక్తి యాభైవేల తప్పులు చేస్తాడని నేను బల్లగుద్ది చెబుతాను. కాబట్టి ఒక ఉన్నతమైన ఆశయాన్ని చేగోనడం మంచిది"** అని స్వామి వివేకానంద చెప్పిన విషయం పై సంఘటనకు అద్దం పడుతుంది.

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం



-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .

## సుందరాకాండము



**ఇ**రువది ఎనిమిదవ చదుర్యగము త్రేతా యుగమున నారాయణుడగు నేను దశరథ పుత్రుడైన రామునిగా అవతరించగలను. యోగమాయ జనకుని యింట జానకిగా అవతరించును. అంతియునుగాక-భార్య సోదరులతో రాముడు దండవావనము వెళ్లగలడు. మహామాయ యగు సీతను అచట రావటనుడు, వారుతేని సమయము కల్పించి, సీతను అపహరించగలడు. అటు తరువాత రామునికి సుగ్రీవునితో మైత్రి యేర్పడును. సుగ్రీవుడు సీతను వెదకుటకై వానరులను పంపగలడు, అంతట వారిలో ఉన్న ఒక వానరుడు నీవున్న చోటికి రాత్రియందు రాగలడు. నీచే వాడు బెదిరింపబడి ముష్ఠితో నిన్ను కొట్టగలడు. నీవు రక్తసిక్తమై బాధనొందగలవు, అనఘురాలా అప్పుడే రావణ వినాశమునకు మార్గమేర్పడగలదు. అని చెప్పినాడు. నిస్సంశయముగ హనుమా నీవలన లంక జయింపబడినది. సర్వమూ జయింపగల మార్గాన్వేషణ కారకుడవు నీవే నీవు సర్వమూ జయింపగలవు, హనుమా శ్రేష్ఠమగు రావణాంత:పురంలో గల ఉత్తమమైన క్రీడా వనములో, మధ్యన దివ్య వృక్షములతో నిండియున్న అశోకవనమున్నది.ఆ వనాంతరమున శింశుపా వృక్షమున్నది.అందు ఘోరరూపపు రాక్షస స్త్రీల రక్షణవలయమున రక్షింపబడుచూ, జానకి అచ్చటనే ఉన్నది ఆమెను చూచి వెంటనే రాఘువునవు విషయము నివేదించుము. ఓ వానరుడా పొమ్ము నేను ధన్యురాలను, నాకు ఈనాడు సంసార పాశములనుండి విముక్తి కలిగినది. శ్రీరామ స్మృతి కల్గినది. అత్యంత దుర్గభమైన అతని భక్తుల సంగమము కూడ కలిగినది. నా హృదయము నందు ఎల్లప్పుడూ దాశరధీ అనుగ్రహం నిలుచుగాక అని లంకిణీ అనంగానే -

పవన సుతుడు హనుమ లంకకు బయల్దేరుచు, సముద్రము లంఘింపగానే భూపత్రి సీతకు, దశముఖుడు రావణునికి ఎడమకన్ను, ఎడమ భుజముల్ను మహాత్మడగు శ్రీరామునికి శరీర కుడిభాగము పదే పదే అధిరినది. అనన్తరం పరమ శోభాయమానమగు లంకాపురలో హనుమ ప్రవేశించెను. ఆ రాత్రియందు సూక్ష్మమగు శరీరముతో నగరమునంతా తిరుగనారంభించెను. రావణ మందిరములోనికి సహితమూ సీతాన్వేషణార్ధియై ప్రవేశించెను. హనుమ అక్కడి సర్వప్రదేశములూ వెదికెను. అచ్చట జానకిని గాంచకపోయెను. అంతట లంకిణి చెప్పిన మాటలు స్పురణకు వచ్చెను. శీఘ్రంముగ కల్పతరువులతో నిండియుండియూ, రత్నములు పొదిగియున్న నీ మెట్లుగలదియూ, ఎగుడు బావులతో, వివిధమగు పక్షులతో, మృగములతో, బంగారు ప్రాసాదములతో శోభిల్లుతూ, నిండుగా ఫలములు కాపునకొచ్చి బాగుగా ఒదిగి యున్న వృక్షములతో చుట్టబడియున్న అశోక వనమునకు హనుమ వెళ్ళెను.


అచ్చట ప్రతీ వృక్షము క్రిందనూ జానకిని వెదుకుచునే యుండెను. మారుతి అక్కడ నింగిని తాకుచున్న ఓ అత్యుత్తమమగు చైత్ర ప్రాసాదమును దర్శించెను. వందల కొలదీ మణిరత్నమయమగు స్థంభములున్న ఆ చైత్ర ప్రాసాదములోని దేవాలయమును జూచి, మిగుల ఆశ్చర్యము పొందినవాడై, అది దాటి మరికొంత దూరము వెడలి, ఎండ పోడ కూడా కాననంతగా దట్టముగా ఆవరించియున్న, బంగారు వన్నెగల శింశపా వృక్షమును చూచెను. ఆ శింశుపా వృక్షము క్రింద ఓ మూల నాశ్రయించి,భువిని తాకుచున్న దేవత వలె జడలు కట్టిన కేశములతో, ఏకవేణియై, కృశించి, దు:ఖితయై, మలినాంబరధారియై, కఠి నేలపై కూర్చుని, "రామా రామా" యనుచు శోకించుచున్న తల్లియైన జనక నందిని జానికిని మారుతి చూచెను.

శింశుపా వృక్షశాఖల మధ్య ఆకుల చాటున దాగి ఉన్న హనుమ సీతను చూచి-నేను కృతార్ధుడను. జనకనందిని జూడ గలిగితిని. పరంధాముడు రామభద్రుని కార్యము నేను సాధింపకలవాడనైతిని. అనుకొనుచుండగా- కిలకిలా శబ్దములు వినిపింపసాగెను.ఏమై ఉందునో-యని వృక్షము ఆకుల మధ్య నుండి చూడసాగెను. స్త్రీజన పరివేష్ఠితుడై పది ముఖములు, ఇరువది చేతులు, కాటుకకోండ వంటి ఆకారముతో వచ్చుచున్న రావణుని గాంచి, ఆకుల మధ్యన మారుతి మరింత ఒదిగి చూచుచుండెను.

రావణుడు వేగముగా సీత వద్దకు రాగా- కన్నుల నీరు క్రమ్ముచుండగ, శరీరమును మరింత కుదింపచేసుకుని ఉన్న సీతను రావణుడు చూచి-లలనా-ఎందుకు లజ్జ పడియెదవు. రాముడిపుడు తమ్మునితో వనచరుల మధ్య నిలిచి ఉన్నాడు. ఒకప్పుడు ఎవరికైనా కనబడును, ఒకప్పుడెవరికిని కానరాడు. అతని కొరకై నేనెందరినో పంపియున్నాను. ఎంత యత్నించిననూ అతడు ఎవ్వరికినీ కనపడనేలేదు. నీయందు ఇపుడు ఉదాసీనుడై ఉన్నాడు. అలాటి రామునిపై నీకేమి పని. నిన్ను అతడు సర్వదా

మిగతా ప్రక్కపేజీలో . . .

17వ పేజీ తరువాయి భాగం . . . .



అలింగనము చేసుకొన బడినను, నీవు, ఎంతగా అతని సన్నిధి నుండినను, ఆ 'రాముని హృదయములో నీయందు అభిమానము కలుగదు. ఆ రాముడు నీచేత అనుభవింప బడిన సర్వభోగములను గానీ, నీనుంచి పొందిన సుగుణములను గానీ, అతడు తెలియకున్నాడు. కృతఘ్నుడు . నిర్గుణుడు, అధముడు. సాధ్వివి, అమాయకవు, దుంఖచిత్తవు అయిన నిన్ను నాచే కొనిరాబడిననూ, నిన్ను కనుగొనుటకు ఇంత వరకూ రాలేదు. నిస్సత్వుడు, మమతా శూన్యుడూ, మూఢుడూ, భయద్విముఖుడైన అతనితో నీకేమి పని భామినీ ! నీ యందు అత్యంత ఆసక్తుడగు నన్ను సేవింపుము. నన్ను నీవు చేపట్టిన దేవ గంధర్వ నాగ యక్ష కిన్నెర నారీమణు లందరికీ నీవే నియమకురాలవగుదువు' అనుచూ రావణుడు రాముణ్ణి దూషణములతో నెగడగనే-సీత క్రోధాదిక్తయి, శిరము వంచుకుని, ఒక గడ్డిపరకను విసిరివైచి-'రాముని వలన భయము నోందియే కదా, నీవు భిక్షుక రూపము ధరించినది. రాఘవులిరు వురూ లేని సమయమున దొంగ వలె నన్నపహరించితివి. రాముడు మానవుడని భ్రమించిన నీవు రాముని శరాఘాతములచే ఖండ ఖండములుగా చీల్చబడినపుడు అతడెవరైనదీ తెలుసు కొందువు ! నీవు అపుడు యముని కడకే పోగలవు, రాముడెవరనుకోనుచున్నావు? సామాన్యుడు కాడు. రాముడు లక్ష్మణ సమేతుడై సముద్రజలముల నింకింపచేసి గానీ, బాణములతో వారదీ కట్టి గానీ యుద్ధములో నిన్ను వధించుటకు రాగలడు.

రాక్షసాధమా-ఆ సన్నివేశమును నీవు అచిరకాలములోనే చూడగలవు , నన్ను తనతో తీసుకుని పోగలడు'యని జానకి రోష పూరిత వచనములు పలుకంగగనే, రాక్షస నాథుధు క్రోధాపూరితుడై, కళ్ళనుండి అగ్నికణములను జ్వలింప జేయుచూ, ఖడ్గహస్తుడై జనక నందినిని వధింప పూనగా, పతిహితమునందే ఆసక్తి గల మండోదరి అడ్డువచ్చినది. నాథా ఈ మానవ కాంతను, దీనురాలను, దు:ఖితను, కృశించిన అమాయకురాలిని విడిచి పెట్టుము. దేవ గంధర్వ నాగ వర్గములోని ఎందరెందరో వరాంగనలు మద మత్త విలోచనులై నిన్నే వరించుచు తపించు చున్నారు.' అని పలుకగనే దశకంఠుడు కొంత ఆగ్రహమును పసింపచేసుకుని సీత చుట్టూ ఉన్న రాక్షసాంగనలతో **'మీరేవిధముగానైనా, త్వరలో సీత నా యందు ఆసక్తురాలగు నట్లు చేయుడు. భయపెట్టియైననూ, అనునయించియైననూ, ప్రియ వచనములతోనైననూ ప్రయత్నింపుడు. రెండు నెలలోపున సీత నా వశమైన నాతో సర్వసుఖములనూ పొందగలదు, రాజ్య మహిషిగ సంతోష మందిస్తూ, సంతోష మందగలదు. రెండు నెలలు గడ చిన మీదట సీత దారికి వచ్చి, నా శయ్యకు రాకుండిన వెంటనే ఈ మానుష స్త్రీని నరికి, నాకు ప్రాత:కాల భోజనం చేయుడు'**-అని హుంకరిస్తూ, సింహ గర్జనము సలిపి, తన స్త్రీలతో అంత:పురమునకు బోయెను. దానితో రాక్షస స్త్రీలు సీతను బెదిరించ తొడగిరి.



*మిగతా వచ్చే సంచికలో. . .*

## త్వరలో బ్రాహ్మణ చైతన్య బస్సుయాత్ర

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణుల్లో చైతన్యం కలగచేయడానికి త్వరలో రాష్ట్రం అంతా బస్సుయాత్ర జరుపనున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మాదిరాజు శ్రీనివాసు తెలిపారు. జగ్గయ్యపేట యజ్ఞటౌన్‌షిప్ గార్డన్స్‌లో ఇటీవల జరిగిన సమాఖ్య సమావేశానికి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మామిళ్ళపల్లి అయ్యప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాదిరాజు మాట్లాడుఊ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను కలుపుతూ బస్సుయాత్ర సాగుతుందన్నారు. వేలాదిగా ఉన్న బ్రాహ్మణులంతా ఈ బ్రాహ్మణ చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరారు. బ్రాహ్మణ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు భమిడిపల్లి బాబు మాట్లాడుతూ బ్రాహ్మణ యువకులకు గతంలో మాదిరిగా బ్రాహ్మణ కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుత కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య ఈ విషయంలో చొరవ చూపాలన్నారు. జిల్లాలో తమ సమాఖ్య ద్వారా వందలాది మందిని సభ్యులుగా చేర్చడానికి తమవంతు కృషి చేయగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పురోహిత పరిషత్ ప్రధాన కార్యదర్శి చింతా అరుణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వి. జోగారావు, రాజమండ్రి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొలగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హాస్యము మనసుకు అమృతం వంటిది.విషాదం విషంతో సమానం.


# అందమైన ఆడవాళ్ల గ్రామం... జన్మలో ఒక్కసారైనా ఈ గ్రామానికి వెళ్ళాల్సిందేనట!



ఆ ఊరు మొత్తం అందమైన అమ్మాయిలే ఉం టారు.. వారి అందం అలా ఇలా కాదు అందమే అసూయ పడేలా ఉం టుంది.. వాళ్ళందరూ ఒకే గ్రామంలో ఉంటారు పైగా ఒకే చోట ఉంటారు.. అంతేకాదు మరో విచిత్రం ఏమిటంటే కేవలం పెళ్లి కాని అమ్మాయిలు మాత్రమే ఉండే ఊరు.. అందుకే అది ఓ చిత్ర విచిత్రమైన గ్రామంగా పేరు తెచ్చుకుంది. ఇక వారి సామ్రాజ్యంలోకి కేవలం అమ్మాయిలు, అదికూడా పెళ్లికాని వారికి మాత్రమే ఎంట్రీ.. ఆ ఊరి పేరు **నోయివా డి కోర్డిరో.. ఇది బ్రెజిల్ దేశంలో ఉంది..** మొత్తం 600 మంది అమ్మాయిలు ఉంటారు. వారి వయసు 24 నుండి 30 దాకా ఉంటుంది. ఇక్కడ పెళ్లికాని అమ్మాయిలు మాత్రమే ఎందుకు ఉన్నారంటే , ఆ ఊరిలో అబ్బాయిలు అందరికి ముందే పెళ్లిళ్ళు అయిపోయాయి. అయితే.. అందుకే ఇక అక్కడ ఉన్న 600 మంది అమ్మాయిలు తమకు ఓ ప్రత్యేక సామ్రాజ్యం నిర్మించుకోవాలనుకుంటున్నారు. ఇక అక్కడ పెత్తనం కూడా వారిదే.. అన్ని పనులు అమ్మాయిలే చేస్తుంటారు.. అబ్బాయిలు ఏదయినా పనిలో సహకరిద్దామన్నా వారు అనుమతించరు. ఇక ఆ గ్రామం లోని అబ్బాయిలు పని కోసం వేరే ఊరు వెళుతుంటారు. ఇంకో విషయం ఏంటంటే ఆ గ్రామం లో అబ్బాయికి 18 ఏళ్ళు రాగానే పెళ్లిచేసి గ్రామం నుండి భయటకు పంపించేస్తారు.. మళ్ళీ వాళ్ళు ఊరికి రావాలంటే ఎవరైనా అమ్మాయిని పెళ్ళి చేసుకోని రావాల్సిందే..


**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి, బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**జీవితచందాదారునికి సంధ్యావందన వి.సి.డి+సంధ్యావందనం పుస్తకం పంపబడును**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**10మంది తో వార్షిక చందా రూ.200/-చొ॥న రూ.2000/- చెల్లించిన మరొకరికి**
**ఉచితంగా పత్రిక పపంబడుతుంది.వివరాలకు: 9966250595.సంప్రదించండి.**


## వికాస మంత్రాలు







ఒక టెన్ను(31.1035 గ్రాముల) బంగారాన్ని పొందాలంటే,ఎంత ఖనిజాన్ని శుద్ధి చేయాలో తెలుసా? కేవలం మూడు టన్నులు(3000కిలోలు)మాత్రమే!

## కష్టం...ఇష్టమైనా?

0.పనిలో సుఖం ఉన్నప్పుడు,జీవితం ఆనందమయం అవుతుంది.పనిని భారంగా భావిస్తున్నప్పుడు,జీవితం బానిసత్వం అవుతుంది.

0.మన వద్ద గొప్ప ప్రజ్ఞాపాటవాలు ఉంటే, మన పరిశ్రమ దాన్ని మెరుగు పరుస్తుంది. మనకు ఓ మోస్తరు ప్రతిభ మాత్రం ఉంటే, మిగిలిన తరుగుని మన పరిశ్రమ సమకూరుస్తుంది.

0. జీవితంలో అదృష్టం కంటే ఎక్కువ ఫలితాలను ఇచ్చేది కేవలం అలుపెరుగని పరిశ్రమ మాత్రమే.

0.సుఖమయమైన జీవితానికై మనం ప్రార్ధించకూడదు.శక్తివంతులుగా మారాలని ప్రార్ధి:చాలి. మన శక్తులకు సరిపోయే పనులే దొరకాలని ప్రార్ధి:చకూడదు. మన ముందున్న పనులకు చాలినంత శక్తి సమకూరాలని ప్రారించాలి! తేలికైన బరువులకై ప్రార్ధించాలి.

# శ్రీవినాయక వ్రత కథ



**వ్ర**తకథ చెప్పుకునే ముందు కొన్ని అక్షతలు చేతిలో ఉండుకోవాలి. కథ పూర్తయిన తరవాత వాటిని శిరస్సుపై వేసుకోవాలి.

**పూర్వం** చంద్రవంశానికి చెందిన ధర్మరాజు జ్ఞాతుల వల్ల సిరిసంపదలన్నీ పొగొట్టుకున్నాడు. భార్యతోను, తమ్ముల తోను వనవాసం చేస్తూ ఒకనాడు నైమిశారణ్యానికి చేరుకు న్నాడు. అక్కడ శౌనకాది ఋషులకు అనేక పురాణ రహస్యా లను బోదిస్తున్న సూత మహామునిని దర్శించి, నమస్కరించి, **"ఋషివర్యా! మేము రాజ్యాధికారాన్నీ సమస్త వస్తు వాహనా లనూ పోగొట్టుకున్నాం. ఈ కష్టాలన్నీ తీరి, పూర్వవైభవం పొందేలా ఏదైనా సులభమైన వ్రతాన్ని చెప్పండి"** అని ప్రార్థిం చాడు. అప్పుడు సూతుడు ధర్మరాజుకు,**"వినాయక వ్రతం చేస్తే కష్టాలు తొలగిపోయి, సమస్త సౌఖ్యాలూ కలుగుతాయి"** అంటూ ఇలా చెప్పసాగాడు.

"ఒకసారి కుమారస్వామి పరమశివుణ్ణి దర్శించి, **'తండ్రీ! మానవులు ఏ వ్రతం చేయడం వల్ల వంశవృద్ధిని పోంది,సమస్త కోరికలూ తీరి, సకల శుభాలను, విజయా లను, వైభవాలనూ పొందగలుగుతారో అటువంటి వ్రతాన్ని చెప్పండి'** అని కోరాడు. అందుకు శివుడు **'నాయనా! సర్వ సంపత్కరం, ఉత్తమం, ఆయుష్కామార్థ్య సిద్ధిప్రదమైన వినా యకవ్రతం అనేది ఒకటుంది. దీన్ని భాద్రపద శుద్ధ చవితి నాడు ఆచరించాలి. ఆరోజు ఉదయమే నిద్రలేచి, స్నానం చేసి, నిత్యకర్మలు నెరవేర్చుకుని, తమ శక్తిమేరకు బంగారంతో గాని, వెండితో గాని తేదా మట్టితో గాని విఘ్నేశ్వరుడి బొమ్మను చేసి,తమ శక్తిమేరకు బంగారంతో గాని, వెండితో గాని లేదా మట్టితో గాని విఘ్నేశ్వరుడి బొమ్మను చేసి, తమ ఇంటికి ఉత్తరదిక్కులో బియ్యాన్ని పోసి, మండపాన్ని నిర్మించి, అష్టదళపద్మాన్ని ఏర్పరచాలి. అందులో గణేశుని ప్రతిమను ప్రతిష్టించాలి.అనంతరం శ్వేతగంధాక్షతలు,పుష్పాలు, పత్రా లతో పూజించి, ధూపదీపాలను, వెలగ, నేరేడు మొదలైన ఫలాలను, రకానికి ఇరవైఒకటి చొప్పున నివేదించాలి. నృత్య, గీత, వాద్య పురాణ పఠనాదులతో పూజను ముగించి, యథా శక్తి వేదవిదులైన బ్రాహ్మణులకు దక్షిణ, తాంబూలాదులు ఇవ్వాలి. బంధుజనంతో కలిసి భక్ష్య భోజ్యాదులతో భోజనం చేయాలి.**

మరసటి రోజు ఉదయం స్నానసంధ్యలు పూర్తిచేసు Æ ,**గణపతికి పున:పూజ చేయాలి. విప్రులను దక్షిణ తాంబూ లాలతో తృప్తులను చేయాలి.** ఈవిధంగా ఎవరైతే వినాయక **వ్రతాన్ని చేస్తారో వాళ్ళకు గణపతి ప్రసాదం వల్ల సకల కార్యాలూ సిద్ధిస్తాయి. అన్ని వ్రతాల్లోకీ అత్యుత్తమైన ఈ వ్రతం త్రిలోక ప్రసిద్ధమై దేవ ముని గంధర్వాదులందరి చేత ఆచరింప బడింది'** అని పరమశివుడు కుమారస్వామికి చెప్పాడు. కనుక ధర్మరాజా, నువ్వు కూడా ఈ వ్రతాన్ని ఆచరించినట్లయితే –నీ శత్రువులను జయిం చి, సమస్త సూఖులనూ పొందుతావు. గతంలో విదర్భ యువరాణి దమయంతి ఈ వ్రతం చేయడం వల్లనే తాను ప్రేమించిన నలమహారాజు ను పెళ్ళాడగలిగింది. శ్రీకృష్ణుడంతటి వాడు ఈ వ్రతం చేయడం వల్లనే శమంతకమణితో బాటుగా జాంబవతీ సత్యభానులచే ఇద్దరు కన్యామణులను కూడా పొందగలిగాడు. ఆ కథ చెబుతాను విను" అంటూ ఇలా చెప్పసాగాడు.

**"పూర్వం గజముఖుడైన గజాసురుడు శివుని కోసం తపస్సు చేశాడు. అతని తపస్సుకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు.** గజాసురుడు **'స్వామీ! నువ్వు నా ఉదరమందే నివసించాలి'** అని కోరాడు. దాంతో భక్తసులభుడైన శివుడు అతడి కుక్షియందు ఉండిపోయాడు. జగనాత్మక పార్వతి భర్తను వెదుకుతూ ఆయన గజారుసురుని కడుపులో ఉన్నాడని తెలుసుకుంది. ఆయన్ను దక్కించుకునే ఉపాయం కోసం శ్రీమహావిష్ణువును ప్రార్థించింది. శ్రీహరి బ్రహ్మాది దేవతలను పిలిపించి చర్చించాడు. గజాసుర సంహారానికి గంగిరెద్దు మేళమే తగినదని నిర్ణయించారు. నందీశ్వరుణ్ణీ గంగిరెద్దుగా అలంకరించారు. బ్రహ్మాది దేవతలందరూ తలకోక వాద్యాన్ని ధరించారు. మహావిష్ణువు చిరుగంటలు, సన్నాయిలు ధరించాడు. గజాసుర పురానికి వెళ్లి గంగిరెద్దును ఆడిస్తుండగా గజాసురుడది విని, వారిని పిలిపించి తన భవనం ఎదుట గంగిరెద్దును ఆడించమని కోరాడు. బ్రహ్మాది దేవతలు రసరమ్యంగా వాద్యాలను వాయిస్తుండగా జగన్నాటక సూత్ర ధారియైన హరి చిత్ర విచిత్రంగా గంగిరెద్దును ఆడించాడు. గజాసురుడు పరమానందభరితుడై **" ఏమి కావాలో కోరుకోండి, ఇస్తాను'** అన్నాడు. అంతట శ్రీహరి గజాసురుణ్ణి సమీపించి **'ఇది శివుని వాహనమైన నంది, శివుణ్ణి కనుగొనడానికి వచ్చింది. శివుణ్ణి అప్పగించు'** అని కోరాడు. ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపోయాడు. వచ్చినవాడు రాక్షసాంతకుడైన శ్రీహరి అని తెలుసుకున్నాడు. తనకు మరణం నిశ్చయమనుకున్నాడు.తన గర్భంలో పరమేశ్వరుణ్ణి ఉద్దేశించి, **'స్వామీ, నా శిరస్సును త్రిలోక పూజ్యంగా చేసి, నా చర్మాన్ని నువ్వు ధరించు'** అని ప్రార్థించాడు. తన గర్భంలో ఉన్న శివుణ్ణి తీసుకోవచ్చునని విష్ణు మూర్తికి అంగీకారం తెలియజేశాడు. అంత శ్రీహరి నందిని ప్రేరిపించగా, నంది తన కొమ్ములతో గజాసురుని ఉదరాన్ని చీల్చాడు. బ్రహ్మాది దేవతలకు వీడ్కోలు చెప్పి శ్రీహరి వైకుంఠానికి వెళ్లగా, శివుడు నందినెక్కి కైలాసానికి వెళ్లాడు.

## వినాయకోత్పత్తి

కైలాసంలో పార్వతి భర్త రాకను గురించి విని సంతోషించింది. స్వాగతం చెప్పేందుకు స్నానాలంకార ప్రయత్నంలో తనకై ఉంచిన

మిగతా ప్రక్క పేజీలో . ..

**భయమెప్పడూ అజ్ఞానం నుంచే తలెత్తుతుంది.**

20వ పేజీ తరువాయి. . .



నలుగుపిండితో పరధ్యానంగా ఒక ప్రతిమను చేసింది. అది చూడ ముచ్చటైన బాలుడుగా కనిపించింది. దానికి ప్రాణం పోయాలనిపించి, తన తండ్రి ద్వారా పొందిన మంత్రంతో ఆ ప్రతిమకు ప్రాణ ప్రతిష్ట పోసింది. ఆ దివ్య సుందరుని వాకిట్లో ఉంచి, ఎవరినీ లోనికి రానివ్వరాదని చెప్పి లోపలకు వెళ్లింది. కాసే పటికి శివుడు వచ్చాడు. వాకిట్లో ఉన్న బాలుడు పరమశివుణ్ణి అభ్యంతర మందిరం లోనికి పోనివ్వకుండా అడ్డుకున్నాడు. తన ఇంట్లో తనకే అవరోధమా అని శివుడు కోపంతో రగిలిపోయాడు. రౌద్రంతో ఆ బాలుని శిరచ్ఛేదనం చేసి లోపలికి వెళ్లాడు. జరిగింది తెలుసుకుని పార్వతి విలపిం చింది. శివుడు కూడా చింతించాడు. వెంటనే తన దగ్గరున్న గజాసురుని శిరస్సును ఆ బాలుడి మొండేనికి అతికించి, ఆ శిరస్సుకు శాశ్వతత్వాన్నీ త్రిలోక పూజ్యతనూ కలిగించాడు. గణేశుడు గజాననుడై, శివపార్వతుల ముద్దులపట్టి అయినాడు. ఆ తరువాత శివపార్వతులకు కుమారస్వామి జన్మించాడు.

# విఘ్నేశాధిపత్యం

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు, పరమేశ్వ రుని సేవించి విఘ్నాలకు ఒక అధిపతిని ఇమ్మని కోరారు. గజాననుడు తాను జ్యేష్ఠుడను గనుక ఆధిపత్యం తనకు ఇమ్మని కోరాడు. గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు కాబట్టి ఆధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని వేడుకున్నాడు. అందుకు శివుడు తన కుమారులను ఉద్దేశించి, 'మీ ఇరువురిలో ఎవరు ముల్లోకాల్లోని పవిత్ర నదులన్నింటిలో స్నానం చేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఈ ఆధిపత్యం లభిస్తుం'దని చెప్పాడు.

అంత కుమారస్వామి వెంటనే బయలుదేరాడు. గజాననుడు అచేతనుడయ్యాడు. మందగమనుడైన తాను ముల్లోకాల్లోని నదులన్నింటిలో వేగంగా స్నానం చేసి రావడం కష్టసాధ్యమనీ తరుణోపాయం చెప్పమనీ తండ్రిని వేడుకున్నాడు. వినాయకుని బుద్ధి సూక్ష్మతకు మురిసిపోయిన శివుడు నారాయణ మంత్రాన్ని అనుగ్రహించాడు. 'నారములు' అంటే జలములు. జలాలన్నీ నారాయణుని అధీనాలు. అంటే– నారా యణ మంత్రం అధీనంలో ఉంటాయి వినాయకుడు ఆ మంత్రం చదువుతూ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణ చేయడం ప్రారంభించాడు.

ఆ మంత్ర ప్రభావాన ప్రతి తీర్థంలోనూ కుమార స్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షం కావడం ప్రారంభిం చాడు. ఇలా మూడుకోట్ల యాభైలక్షల నదుల్లో వినాయకుడే ముందుగా స్నానమాచరించడం చూసి కుమారస్వామి ఆశ్చర్య పడి కైలాసానికి వెళ్ళాడు. తండ్రి పక్కన ఉ న్న గజాననుణ్ణి చూసి, నమస్కరించి 'తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఆధిపత్యం అడిగాను. క్షమించండి. ఈ ఆధిపత్యం అన్నగారికే ఇవ్వండి' అని ప్రార్థించాడు.

## చంద్రుని పరహాసం

అంత పరమేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితినాడు గజాననునికి విఘ్నాధిపత్యం ఇచ్చాడు. ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి కుడుములు, ఉండ్రాళ్లు మొదలైన పిండివంటలు, టెంకాయలు, తేనె, అరటిపండ్లు, పానకం, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజించగా విఘ్నేశ్వరుడు సంతుష్టుడై కొన్ని భక్షించి, కొన్ని వాహనానికిచ్చి, కొన్ని చేత ధరించి సూర్యాస్తమయ వేళకు కైలాసానికి వెళ్లి తల్లి దండ్రులకు ప్రణామం చేయబోయాడు. ఉదరం భూమికానిన చేతులు భూమికానక ఇబ్బందిపడుతుండగా, శివుని శిరమందున్న చంద్రుడు వినాయకుడి అవస్థ చూసి నవ్వాడు. రాజదృష్టి సోకిన రాళ్లు కూడా నుగ్గవుతాయి అన్నట్లు విఘ్నదేవుని ఉదరం పగిలి, లోపలున్న కుడుము లన్నీ ఆ ప్రదేశంలో పడ్డాయి. అతడు మృతి చెందాడు. అది చూసి పార్వతి ఆగ్రహంతో చంద్రుని చూసి, 'పాపాత్ముడా, నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించాడు కాబట్టి నిన్ను చూసినవారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురు గాక' అని శపించింది.

## ఋషిపత్నులకు నీలాపనిందలు

ఆ సమయంలో సప్తమహర్షులు యజ్ఞం చేస్తూ తమ భార్య లతో అగ్నిప్రదక్షిణం చేస్తున్నారు. అగ్నిదేవుడు ఋషిపత్నులను మోహించి, శాపభయంతో ఆశక్తుడై క్షీణించడం ప్రారంభించాడు. అగ్ని భార్యయైన స్వాహాదేవి అది గ్రహించి, అరుంధతి రూపం కాక, మిగిలిన ఋషిపత్నుల రూపం ధరించి పతిని సంతోషపెట్టేం దుకు ప్రయత్నించింది. అగ్నిదేవునితో ఉన్నవాళ్లు తమ భార్యలే అని శంకించి, ఋషులు తమ భార్యలను విడనాడారు. పార్వతీ శాపా నంతరం ఋషిపత్నులు చంద్రుని చూసినందునే వారికి ఈ నీలానింద కలిగింది.

ఋషిపత్నులకు వచ్చిన ఆపదను దేవతలు, మునులూ పరమేశ్వరునికి తెలుపగా అతడు అగ్నిహోత్రుని భార్యయే ఋషి పత్నుల రూపం ధరించిందని చెప్పి ఋషులను సమాధానపరిచాడు. అప్పుడు బ్రహ్మ కైలాసానికి వచ్చి, మహేశ్వరుని సేవించి, మృతుడై పడి ఉన్న విఘ్నేశ్వరుణ్ణి బతికించాడు. పార్వతీపరమేశ్వరులు సంతో షించారు. అంత దేవాదులు **'తల్లీ పార్వతీ! నీ శాపం వల్ల ముల్లోకాలకూ కీడు వాటిల్లుతోంది కాబట్టి, శాపాన్ని ఉపసంహ రించుకోవా'లని ప్రార్థించాడు. తన కుమారుడు మళ్లీ బతకడంతో పార్వతి చాలా సంతోషించింది. కుమారుని చేరదీసి ముద్దాడింది.**

మిగతా ప్రక్క పేజీలో . ..

21వ పేజీ తరువాయి...

**'ఏ రోజున విఘ్నేశ్వరుని చూసి చంద్రుడు నవ్వాడో ఆ రోజున చంద్రుని చూడరాదు'** అని శాపాన్ని సడలించింది. అప్పటినుంచి బ్రహ్మాదులు భాద్రపద శుద్ధ చవితినాడు చంద్రుని చూడకుండా జాగ్రత్తగా ఉండసాగారు.



## శమంతకోపాఖ్యానం

ద్వారపయుగంలో భాద్రపద శుద్ధ చవితినాడు నారదుడు శ్రీకృష్ణుని దర్శించి స్తుతించాడు. మాటల సందర్భంలో **'స్వామీ! సాయంకాల మైంది. నేడు వినాయకచవితి కాబట్టి పార్వతీదేవి శాపం కారణంగా చంద్రుని చూడరాదు. ఇక సెలవు'** అని చెప్పి స్వర్గలోకానికి వెళ్లాడు. అంతట శ్రీకృష్ణుడు ఆనాటి రాత్రి ఎవరూ చంద్రుణ్ణి చూడరాదని పట్టణంలో చాటించాడు. క్షీరప్రియుడైన శ్రీకృష్ణుడు నాటిరాత్రి తాను ఆకాశం వంక చూడకుండా గోశాలకూ పోయి పాలు పిదుకుతూ అనుకో కుండా పాలలో చంద్రుని ప్రతిబింబాన్ని చూశాడు. **' అయ్యో! నాకెలాంటి అపనింద రానున్నదో'** అనుకున్నాడు.

కొన్నాళ్లకు సత్రాజిత్తు సూర్యుని వరంతో శమంతక మణిని సంపాదించి ద్వారకా పట్టణానికి శ్రీకృష్ణ దర్శనార్థమై వెళ్లాడు. శ్రీకృష్ణుడు మర్యాద చేసి, ఆ మణీని రాజుకిమ్మని అడిగాడు. **'రోజుకు ఎనిమిది బారువుల బంగారమిచ్చే మణిని ఎంత ఆప్తులకైనా ఎవ్వరూ ఇవ్వ'**రని సత్రాజిత్తు తిరస్కరించాడు. తరవాత ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ శమంతకమణిని ధరించి వేటాడటానికి అడవికి వెళ్లాడు. ఒక సింహం ఆ మణిని మాంసఖండమని భ్రమించి, అతడిని చంపి, మణిని తీసుకుపోతుండగా ఒక భల్లూకం సింహాన్ని చంపి, మణిని తన కుమార్తె జాంబవతికి ఆటవస్తువుగా ఇచ్చిం ది. సత్రాజిత్తు తమ్ముని మృతి గురించి విని, శమంతకమణిని ఇవ్వలేదని కృష్ణుడే తన సోదరుని చంపి, మణిని అపహరించ దాని పట్టణంలో చాటించాడు. అది విన్న కృష్ణుడు, చవితినాడు పాలల్లోచంద్రబింబాన్ని చూసిన దోష ఫలమే ఇది అనుకున్నాడు . దాన్ని పోగొట్టుకునేందుకు బంధుసమేతుడై అడవికి పోయి వెదకగా ఒకచోట ప్రసేనుని కళేబరం, సింహం కాలిజాడలు ఎలుగుబంటి అడుగులు కనిపించాయి. ఆ దారినే వెళుతూ ఒక పర్వతగుహ ద్వారాన్ని చూసి పరివారాన్ని అక్కడ విడిచి, కృష్ణుడు గుహ లోపలికి వెళ్లాడు. అక్కడ మణిని చూశాడు. దాన్ని తీసుకుని వెనుక్క వస్తుండగా ఒక యువతి ఏడవడం ప్రారంభించింది.

అది చూసి, జాంబవంతుడు ఆవేశంగా వచ్చి కృష్ణుడితో తలపడ్డాడు. ఇద్దరి మధ్యా ఇరవైఎనిమిది రోజులు యుద్ధం జరిగింది. క్రమంగా జాంబవంతుడి బలం క్షీణించింది. తనని ఓడిస్తున్న వ్యక్తి రావణుణ్ణి నిర్జించిన శ్రీరాముడే అని తెలుసు కున్నాడు జాంబవంతుడు. అంజలి ఘటించి **'దేవా! నీవు నా రామచంద్రుడివే. త్రేతాయుగంలో నామీద వాత్సల్యంతో వరం కోరుకోమనగా, నా తెలివితక్కువతనం వల్ల నీతో ద్వంద్వయుద్ధం చేయాలని కోరుకున్నాడు. భవిష్యత్తులో నీ కోరిక నెరవేరుతుం దని తమరు సెలవిచ్చారు అప్పటినుంచి మీ నామస్మరణే చేస్తూ యుగాలు గడిపాను. ఇన్నాళ్లకు నా కోరిక నెరవేరింది. నాకు ఇక జీవితేచ్ఛ లేదు. నా అపరాధాలు మన్నించు. నీకన్నా వేరే దిక్కులేదు'** అంటూ ప్రార్థించగా శ్రీకృష్ణుడు 'శమంతక మణిని అపహరించినట్లు నాపై ఆరోపణ వచ్చింది. అపనింద బాపుకొనేందుకు ఇటు వచ్చాను. కాబట్టి మణిని ఇవ్వ'మని కోరాడు. జాంబవంతుడు శ్రీకృష్ణునికి మణితో పాటు తన కూతురు జాంబవతినీ కానుకగా ఇచ్చాడు. కన్యారత్నంతోనూ, మణితోనూ శ్రీకృష్ణుడు పురం చేరుకున్నాడు. సత్రాజిత్తును రప్పించి, పిన్న పెద్దలను ఒకచోట చేర్చి యావత్ వృత్తాంతాన్ని చెప్పాడు. శమంతకమణిని సత్రాజిత్తుకి తిరిగి ఇచ్చేశారు. దాంతో సత్రాజిత్తు **'అయ్యో, లేనిపోని నిందమోపి భార్యగా సమర్పించి క్షమించ'**మని వేడుకున్నాడు. శ్రీకృష్ణుడు సత్య భామను చేపట్టి మణిని తిరిగి ఇచ్చాడు.

ఒక శుభముహూర్తాన జాంబవతీ సత్యభామలను పరిణయమాడారు. దేవాదులు, మునులు కృష్ణుని స్తుతించి **'మీరు సమర్థులు కనుక నీలాపనింద బాపుకొన్నారు. మా పరిస్థితి ఏంటి'** అని అడగ్గా **'భాద్రపద శుద్ధ చతుర్థినాడు ప్రమాదవశాత్తూ చంద్రుణ్ణి చూసిన వాళ్లు గణపతిని పూజించి, ఈ శమంతకమణి కథను విని, అక్షతలు తలపై చల్లుకుంటే నీలాపనిందలు పొందరు'** అని చెప్పాడు కృష్ణుడు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థినాడు దేవతలు , మహర్షులు, మానవులూ తమ తమ శక్తికొద్దీ గణపతిని పూజించి అభీష్టసిద్ధి పొందుతూ సుఖసంతోషాలతో ఉన్నారు.

**సర్వేజనా: సుఖినోభవంతు !**

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,బ్రాహ్మణుల ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం. -సంపాదకులు.

## భాగవత రహస్యాలు- ధర్మ సూక్ష్మాలు -కంఠంరాజు వేంకటేశ్వర్లు,నెల్లూరు.

అల్పమయమైన సుఖాల అర్రులు చాస్తూ వాటిని పొంది కూడా మానవులు దు:ఖాన్నే అనుభవిస్తున్నారు. అటువంటి జనులను సుఖదు:ఖాల నుంచి దూరం చేయడానికి సమర్ధమయినది. భాగవతం, శ్రీమన్నారాయణుని చరిత్రయను దారాలచే అల్లబడినది, వేదాల అర్ధాన్ని విస్తరింప జేసేది భాగవతం. పరమ పావనమైనది, భవ బంధాలు తెగటార్చేది. పురుషోత్తముడైన పుండరికాక్షుని పొగడ్తగలది, భగవంతునిచే చెప్పబడినది. ఋషులు సాంప్రదాయానుసారంగా సమాగతమైనది.


**భాగవత రహస్యాలు:**-మానవునకు కావలసిన పరమార్ధాలు రెండే "' సత్యం''ధర్మం'.సత్యం వద- ధర్మం చర- ఇది ఉపనిషత్ వాక్యము, సత్యం చెపుతుంది ధర్మం చేస్తుంది. భాగవత పురాణం మనకు అందించే రత్నాలు ఈ రెండే, ఇవియే అమూల్యమైన రహస్యాలు కూడా, సత్యమును జీవిత ధ్యేయంగా పెటుకొని, ధర్మమును పట్టుకోని పయనించాలి, సత్యమనేది బ్రహ్మ స్వరూపము, నిత్యమయినది, సర్వవ్యాపకము, శుద్దచైతన్యము, యిదియే మానవ గమ్యం. ఈ గమ్యమునకు ధర్మం ద్వారా చేరగలము, ధర్మము గమకము, నమస్కారం ధర్మమునకు ప్రాణం వంటిది.

**ఇక ధర్మ సూక్ష్మములు:-** సత్యము అహింసయనునవి ఉత్తమోత్తమయిన ధర్మయుగళము. ఈ రెండు గుణములకు అవినాభావ సంబంధమున్నది. ఒకదానిచే నొకటిని కాపాడుకొనవలయును. అనగా అహింస చేత సత్యమును కాపాడుట ధర్మమగుచున్నది. అసత్యముచేత అహింసను కాపాడుటయు ధర్మమగుచున్నది. మూర్ఖుడు పెద్దల నడిగి తెలుసుకోనక ప్రవర్తించి దుర్గతిని బొందు చున్నాడు. సర్వవేదములకు మొదట ఆచారము తెల్పబడినది. ఆచారము నుండియే ధర్మముత్పన్నమగుచున్నది. అట్టిధర్మమునకు అచ్యుతుడు ప్రభువు. సమాజమునకు అభ్యుదయమును, వ్యక్తికి శ్రేయస్సును ఒనగూర్చునదేదియో అదియే ధర్మమని వైశేషిక దర్శనములో కణాదమహర్షి వచించియున్నాడు. మరియు ధర్మానికి నాలుగు పాదములని శాస్త్రవచనము. 1.సత్యం.2.శౌభం .3.దయ.4.దానం. మహనీయమైన ధర్మమార్గమువలన మహిమ, అట్టిమహిమాతిశయము వలన తపస్సు, దానివల్ల ఏకాగ్రత, దానివల్ల ఆత్మజ్ఞానం, దాని వల్ల ఆత్మయోగం, దానివల్ల భగవత్కాటాక్షము, దానివలన భవ్యములైన అవ్యయ దివ్యభోగములు, అనంతములయిన శుభాలు సమకూరును. మరియు తల్లిని తండ్రిని గురువును సేవించుట పరమ ధర్మము వారు ఏది చెప్పినా అచరించుట అధిక ధర్మము, వారలయందు ఆగమత్రయము, అగ్నిత్రయము, లోకత్రయము, దేవతాత్రయంబు వుండును, తల్లి గౌరవమునే ఎక్కువ, మాతృభక్తుడు పితృభక్తి మానసుడు.

## ఏలినాటి శని ప్రభావంతో బాధపడ్తున్నారా?? శని ప్రభావాన్ని తగ్గించుకోవాలంటే ఇలా చేయండి..

శనిప్రభావ తీవ్రతను తగ్గించుకోవాలంటే.. విష్ణుసహస్రనామం, ఆదిత్య హృదయం, సుందరకాండ పారాయణం చేయాల్సిందేనని పండితులు చెప్తున్నారు. ప్రతిశనివారం శనిదేవునిని ఆరాధించడం, నవగ్రహాల్లో శనీశ్వరుని ముందు నువ్వులనూనెతో దీపం విలిగించాలి. పక్షులకు ఆహారం వేయడం, పరమేశ్వరుని పంచాక్షరీ మంత్రాన్ని జపించడం ద్వారా శనీశ్వరుడు శుభఫలితాలను ఇస్తాడు.

యాచకులకు, వికలాంగులకు పెరుగన్నం పెడితే కూడా శని తీవ్రత తగ్గు ముఖం పడుతుంది. శనీశ్వర ప్రభావం తగ్గాలంటే ఈశ్వరాధన, హనుమంతుడి ఆరాధన చేయాలి. ఏలినాటి శని ప్రభావం ఏడున్నర ఏళ్లు వుంటుంది కాబట్టి, శని పాపగ్రహం కావున కష్టాలను ఇస్తాడు. ఈ గ్రహం రాశిలో వున్నప్పుడు ప్రాణభయం, ధనం లేకపోవడం, అధమ స్ధానానికి వెళ్ళిపోవడం వంటివి జరుగుతుంటాయి. అయితే శని మన రాశలో ప్రవేశిస్తే కొన్ని మంచి పనులు కూడా చేస్తాడు. వివాహం, ఇంటి నిర్మాణం, ఉద్యోగం లాంటివి జరిపిస్తాడు. కానీ వాటి వెనక అధిక ఖర్చు వంటి ఇబ్బందులు సృష్టిస్తాడు. అందుకే ఇలాంటి కష్టాల నుంచి గట్టెక్కాలంటే శనివారం శనీశ్వర పూజ చేసి ఆయన్ని శాంతింపజేయాలి. నువ్వులనూనె, శంఖుపువ్వులను సమర్పించి ప్రార్ధించాలి. ఇలా చేస్తే శని గ్రహ ప్రభావం తగ్గుతుంది. ఈతిబాధలు సైతం తొలగిపోతాయని పండితులు అంటున్నారు.




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

**శబరి:-** దట్టమైన కీకారణ్యములో మాతంగ మహర్షి ఆశ్రమంలో శ్రీరాముని రాకకొరకు వంటరిగా నెదురుజూసిన నొకగిరిజనభక్తురాలు శబరి. శ్రీరాముడు సీతావియోగంతో వెదకుచూ, తమ్ముడు లక్ష్మణుడితో సహా ఆ ప్రాంతానికి రాగలడని ముందుగానే తన గురువులాదేశముల మేరకు తెలుసుకోని రామనామ సంకీర్తనముతో నిరంతరం రాముని ఆగమనముకై క

ళ్ళుకాయలు కాచేలా నెదురుచూసిన ధన్యజీవి- రాముని రాకతో అంజలి ఘటించి, వారికి అతిథి సేవలు చేసి గౌరవించి, పూజించి తరించెను. పంపాతీరులో యోగనిష్టతో సమాధి కల్పించుకొనెను, శ్రీరాముడు చిత్రకూటము వరకు వచ్చి యున్నాడనే విషయం తెలిసినదై అతనిని చూడవలెనని నపేక్షేత్రాలు చివరివరకు వేచియున్ననొక బోయకాంత పాత్రయే శబరి. రాముడు నిర్మల భక్తికి ముగ్ధుడై ఆమె ఎంగిలిని పవిత్రముగా భావించి ఆరగించెను. తదుపరి ఆమెకు జీవ సాఫల్యము నిచ్చెను. **ఈ విధంగా రామాయణంలో 'శబరి' శ్రీరామ భక్తురాలుగ గుర్తింపు పొందెను.**

**కబంధుడు:-** శ్రీరాముడు వనవాసకాలములో సంహరించిన వింతరూపముగల రాక్షసుడే కబంధుడు- ఈతనికి తల, కాళ్ళులేవు, యోజన విస్తీర్ణంగలపొట్ట, దానిని మించిన చేతులుగలవు. తన భీకరాకారముతో వేలాది జంతువుల మానవులను సంహరించి తినుచూ జీవనం గడుపుచుండెను. రాముడు పంచవటిలోనున్నప్పుడు సీతాపరణం జరిగెను. సీతజాడకై వెదకుచూ వారు దండాకావనం, క్రౌంచారణ్యమును దాటి వెళ్ళినప్పుడు తటస్థపడెను. లక్ష్మణుడు కబంధుడిచేత బడెను. శ్రీరాముడు తమ్ముడికి ధైర్యం చెప్పి యుద్ధంచేసి కబంధుడిని సంహరించెను.అంతట కబంధుడు తానొక గంధర్వలోక వాసిననియు 'స్థూల శిరుడను' మహర్షిని వికృతరూపంతో భయపెట్టినందువలన శాపగ్రస్థుడై ఇలా జీవిస్తున్నానని వివరించెను. రామబాణ స్పర్శతోనే శాపం తీరునని ఆమహర్షి చెప్పినట్లు . వివశదపర్చెను. తనను గోయిదీసి అందులో బూడ్చిపెట్టమని కోరెను. రామలక్ష్మణులు అలాగే చేసిరి. శాపనివృత్తియ్యెను. ఓరామచంద్రా ! మీరిరువురు ఇచట సమీపింపగల సుగ్రీవుడను వానర ప్రముఖుడిని కలసి స్నేహంచేయండి. అతిత్వరలో మీకు శుభాలు కలుగునని చెప్పెను. వీరిరువురు అతిబలవంతులు. సూక్ష్మ దృష్టిగలవారు. కూర్చోన్నచోటునుండి నూరు యోజనాల దూరంలోగల వస్తువును అవలీలగా చూడగలవారు. బలాఢ్యులు, తన రెక్కల బలిమితో సూర్యమండలంపైకి పయనించినవారు.

ఒకమారు అన్నదమ్ములు ఎవరెంత ఎత్తుకు ఎగరగలరనే పోటీలో సూర్యమండల సమీపమునకు ఎగిరిరి. సూర్యుని వేడికి సంపాతి రెక్కలు మాడుటచే అది కిందబడిపోయెను. సోదరులిరువురు తరువాత ఒకరినోకరు కలువ లేకపోయిరి. సీతాపహరణసమయంలో రావణుడు సీతాదేవి తన రథంలో నెక్కించుకోని లంకానగరంవైపు పారిపోతున్నప్పుడు ధైర్యంతో అతనినెదిరించెను. అప్పటికే అతడు వృద్ధుడైనాడు. అయినను పట్టువీడక స్నేహ ధర్మం కోరకై పోరాడెను. ధశరథుడు తనకు మిత్రుడు అతనికోడలు తన కుమార్తెతో సమానమని తలంచి దశకంఠుడినెదిరించి ఆతడి నిశితకరవాల తాకిడి రెక్కలు దెగి, శరీరగాయములై కిందబడిపోయెను. మరణకాలదశ ప్రారంభమయ్యెను. రక్తం సెలయేరులై ప్రవహించి నీరసంతో పడియున్నప్పుడు రాముడు సీతను వెదకుచూ అక్కడికి చేరెను. విషయం చెప్పి ప్రాణాలు విడిచెను. శ్రీరాముడు జటాయుమరణానికి తీవ్రదు:ఖము చెంది, తండ్రి మరణిస్తే మనుషులు చేసే కర్మాది కార్యక్రమములు, దహన సంస్కారములు చేసి గోదావరి నదీ జలాలతో ఆర్ఘ్య పాదులు విడిచి ప్రేత సంస్కారము గావించెను. మనుషులకు చేయవలసిన కర్మకాండను, పక్షింద్రుడికి చేసి శ్రీరాముడు లోకానికి ఆదర్శ వంతుడయ్యెను.

మిగతా ప్రక్కపేజీలో. . .

24వ పేజీ తరువాయి. . . .

**జటాయువు శ్రీరాముడికి సీతాన్వేషణలో మొదటగా దక్షిణదిశలోని శాచరుడు పయనించెనని సూచించెను. పక్షులు, జంతువులు గూడమోరలెత్తి దక్షిణ దిశవైపుజూసి అరచినవి. ఆగంతకుని పయన మార్గము నుచ్చరించెను. నేడు పోలిసు జాగలిలు దొంగలను పట్టుకోనినట్లు.** *పరోక్షంగా* సుగ్రీవుని స్నేహానికి మార్గదరశకుడైయ్యెను.

**సంపాతి:-**సంపాతి జటాయువు సోదరుడు. వీరిరువురు పక్షికులంలో శ్రేష్టుడను గరుత్మంతుడికి పినతల్లి కుమారులు. శ్వేని, అనూరణుడు వారి సంతానము. సూర్యమండలము తాకాపునే కోరకెతలో ఎగిరినప్పుడు రెక్కలు కాలిపోయి దక్షిణ సముద్రతీరంలో వింధ్యపర్వతముపై పడిపోయెను. అన్నదమ్ములిరువురు మరి కలుసుకోలేకపోయిరి జటాయువు రావణునిచే సంహరించబడెను.

వానరులు దక్షిణాదిశలో వెదకుచూ సీతాజాడ కనిపెట్టలేక, సుగ్రీవుడి ఆజ్ఞను మీరలేక ఆత్మహత్యయే శరణమని అంగదుడు భావించెను. తిరిగి వెళ్ళితే సుగ్రీవుడి శిక్ష కఠినముగా వుంటుందని. వెళ్ళకపోతే భార్యబిడ్డలు ఏమి కావాలని వానరులందరు మధనపడుచుండిరి. వారిజట్టుకు నాయకుడు అంగదుడు నిరాశని స్పృహతో ప్రాయోపవేశము చేయటానికి వింధ్య పర్వత శిఖరములపై నిశ్చయించుకోనిరి. వారితోవారు తామువచ్చిన పని గురించి, జటాయువారుణు శ్రీరామునికార్యం, సుగ్రీవుని ఆజ్ఞనులీల చూచుచుండిరి. అదే సమయాన ఆపర్వత శిఖారానగల పక్షిశ్రేష్టుడగు సంపాతి తన సోదరుడి ప్రస్తానము విని, ఆసక్తుడై వానరులతో మీరెవ్వరు ? మీరెందుకు ఈ ప్రదేశమునకు వచ్చిరి ?మీకు కల్గిన కష్టమేమిటని ప్రశ్నించెను ? కాని అంతకుపూర్వం వీరందిరిని హాయిగా కోన్ని రోజులపాటు భోజనం చేయవచ్చునని తలెంచెను. ఎప్పుడైతే తన సోదరుడి సమాచారం చెప్పాడో అప్పుడు ఆనంద భరితుడై వారిని రావణుడు సీతాపరహరణ విషయం వివరించి, లంకాపట్టణాల ఉనికి, వైభవము, అందు అశోకవనిలో రావణుడు దాచిన విషయము తన సూక్ష్మదృష్టితో నూరుయోజనాల కావలనున్న ప్రాంతాన్ని సైతము దర్శించి, భవిషత్ ప్రణాళికను సూచించెను. అగమ్యగోచరమగువారికి దారి చూపినట్లు, వానరులకి చీకటిలో వెలుతురులా కన్పించి మార్గదర్శకుడైయ్యెను. రామకార్యములో పాల్గోన్న మరోక ధన్యజీవి, పక్షికులంలో శ్రేష్టుడు సంపాతి.

*రామకార్యములలో తోడ్పడటంవలన తిరిగి తన శక్తి సంపదలను పొందిన వాడై ఊర్ధ్వ లోకాలకు ఎగసిపోయెను.*

*మిగతా వచ్చే సంచికలో . . .*


**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే!**

**చందాదరులకు గమనిక:**
**ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందినట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**


**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:.......................................................................

ఊరు:.......................................................................

మీప్రశ్న:...................................................................

.................................................................................

.................................................................................

పంపినవారి సంతకము.




# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి



**"మనుష్యులు మునపటిలా లేరు. పూర్వం వాళ్లు చాలా ప్రశాంతంగా, నిజాయితీగా వుండేవారు. కానీ, ఇప్పటి వాళ్లు అపనమ్మకాలతో ఉంటూ, చెడ్డపనుల గురించే ఆలోచిస్తున్నారు"** అంటారు **సాయిబాబా**. ఇది సామాన్య మానవుని సమస్యకాదు, మహనీయుల సమస్య రామకృష్ణ పరమహంస సమకాలీకుడైన బిద్దుయ్ కృష్ణ గోస్వామి పూర్వీకుడైన అద్వైత స్వామి సమస్యే ఇది. మానవులు లౌకిక విషయాలకై వెంపర్లాడటం చూచి ఆయన నొచ్చుకునేవాడు. అయ్యో! ఎలా భ్రష్టులయిపోతున్నారో అని జనులచూచి విచారించేవాడు. దైవాన్ని ప్రార్థించేవాడు. దివి నుండి భువికి ఏతెంచవలసిన సమయం ఆసన్న మయిందని ఆయన భగవానునికి మొరపెట్టుకునేవాడు.

భగవానుడు అద్వైత స్వామి మొర విని చైతన్య మహాప్రభువుగా అవతరించాడు. ఆ చైతన్యజ్యోతి విశ్వానికి వెలుగయింది, 2,3 వందల సంవత్సారాలు గడిచాయి. అద్వైత స్వామి సంతతికి చెందిన 9 వ తరంలోని మహనీయుడు ఆనందకిశోరు. ఆయన భార్య స్వర్ణమాయి. ఆపూర్వదంపతులు కులదైవమైన శ్యామసుందరుని ఆరాధిస్తూ, హారతులను ఇస్తూ భగవతుని నిత్యపారాయణ చేసేవారు. ఆనందకిశోరు మహాభాగవతపారాయణలో తన్నుతాను మరచిపోయేవాడు. ఆనందాశ్రవులు, నిరంతరం స్రవించేవి. అంతేకాదు ఆయన రోమమూలము నుండి రక్తం ప్రవహించేది. శరీరమంతా ఎర్రగా మారిపోయేది. శాంతిపూరులోను ఆచుట్టుప్రక్కల పరమ వైష్ణమనిగా ఆయన కీర్తింపబడేవాడు. భగవంతుడు భక్తుని భక్తితో సంతృప్తి పడవచ్చును. కానీ ఆనందకిశోరువంటి భక్తునకు అంత భక్తి తమకున్నా చాలదనుకునేవారు. ఆనందకిశోరు తనకు ఇష్టదైవమైన పూరీజగన్నాధుని దర్శింపదలచాడు. శాంతిపూర్ కు పూరీకి సుమారు 400మైళ్ల దూరం ఉన్నది.. ఆనందకిశోరు తన మెడకు తాను నిత్యం అర్చించే సాలిగ్రామశీలను కట్టుకున్నాడు. ఇక పొర్లుదండాలు పెట్టుకుంటూ పూరీజగన్నాధుని ధామానికి చేరాడు. ఆ పొర్లుదండాలతో యాత్ర సుమారు సంవత్సరన్నర పట్టింది. జగన్నాధుని దర్శించాడు. ఇక అక్కడనే స్థిరనివాసం ఏర్పరుచుకుందామనుకున్నాడు. ఆయనకు స్వప్నంలో జగన్నాథ సాక్షాత్కారం అయింది. **"శాంతిపూర్‌వెళ్లు నా అంశ నీకు కుమారుడు కల్గుతాడు"**అని జగన్నాధుని ఆదేశం. కొంతకాలం పూరీలో జగన్నాధుని సేవించి, శాంతపూర్‌కు వెళ్లాడు ఆయన. జగన్నాధుని అంశతో రాఖీపున్నమినాడు 1841లో ఆనందకిశోర దంపతులకు శిశువు జన్మించాడు. స్వర్ణమాయికి శిశువు జననం ముందు రాధాకృష్ణుడు స్వప్న సాక్షాత్కార దర్శనం అయింది. శిశువుకు విజయకృష్ణ అనే పేరు పెట్టారు. భాగవతుల పేరు ప్రఖ్యాతలు ఆ శిశువుకు వస్తాయని, జాతకులు ధృవీకరించారు. 1844 అక్షయ తృతీయ దినాన ఆనంద కిశోరుడు మహాభాగవతం పారాయణంచేస్తూ వారిలో ఐక్యం అయ్యాడు. విజయకృష్ణ గోస్వామి నామదేవుడు పాండురంగనితో ఆడిపాడినట్లు, తన దైవమైన శ్యామసుందరునితో అట్లే ప్రవర్తించేవాడు.ప్రతిదినం ఆశ్యామసుందరమూర్తితో బంతి ఆట ఆటేవాడు. శ్యామసుందరునకు నైవేద్యంపెట్టేవాడు.

ఒకరోజున విజయకృష్ణునకు శ్యామసుందరునిపై కోపం వచ్చింది. ఎందుకంటే విజయకృష్ణుడు శ్యామసుందరునికి వేసిన బంతిని తిరిగి విజయకృష్ణునకు వేయలేదు. ఆ కోపంతో భోజనం కూడా విజయకృష్ణుడు చేయలేదు. ఎవరు చెప్పినా వినలేదు. తల్లి స్వర్ణమాయి కూడా భుజించలేదు. అర్ధరాత్రి అయింది. తల్లికి మెలుకువ వచ్చింది. విజయకృష్ణుడు శ్యామసుందరునితో **"నీపైనాకు కోపంవచ్చింది, బంతిని ఎందుకు తిరిగి వేయలేదు. నీవు ఎందుకు నైవేద్యం స్వీకరించలేదు"** మాట్లాడినట్లు వినిపించింది. అయితే శ్యామసుందరుడు ఏమిచెప్పాడో వినబడలేదు ఆమెన్ **"ఓ అదాసంగతి అయితేపర, నీకు,నాకు ఆకలిగా ఉన్నది. తిందాం అని కుమారుని మాటలు వినబడ్డాయి.** కుమారుడు తన ప్రక్కలోలేదు. వంటింట్లోకిపోయి చూచింది. తల్లి పాత్రలన్నీ ఖాళీగా ఉన్నాయి. విజయకృష్ణుడు అక్కడే నేలమీద నిద్రిస్తున్నాడు. ఆతల్లి ఆశ్చర్యానికి అంతేలేదు.

**ఇంకావుంది....**

## SBI సంచలన నిర్ణయం.. భారీగా ఛార్జీల తగ్గింపు

**వినియోగదారుడా! తెలుసుకో!**

డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంచలన నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ మనీ ట్రాన్స్‌ఫర్ సర్వీసులైన ఎన్ఈఎఫ్‌టీ, ఆర్‌టీజీఎస్ లావాదేవీలపై చార్జీలను 75 శాతం వరకు తగ్గించింది. తమ వినియోగదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా జరిపే ఎన్ఈఎఫ్‌టీ, ఆర్‌టీజీఎస్ లావాదేవీలకు కొత్త చార్జీలు వర్తిస్తాయని ప్రకటించింది. జులై నెల 15 నుంచి దేశవ్యాప్తంగా కొత్త చార్జీలు అమల్లోకి వచ్చాయి. దేశంలోని వేర్వేరు బ్యాంకులకు చెందిన రెండు ఖాతాల మధ్య ఆన్‌లైన్‌లో ఫండ్ ట్రాన్స్‌ఫర్ చేసేందుకు... ఎలక్ట్రానిక్ చెల్లింపు వ్యవస్థలైన ఎన్ఈఎఫ్‌టీ (నెఫ్ట్), ఆర్‌టీజీఎస్‌లను ఉపయోగిస్తారు. ఇంతకముందు నెఫ్ట్‌లో 10 వేల వరకు పంపితే ఎస్బీఐ రూ.2 వసూలు చేసేది. తాజాగా అది రూ 1కి తగ్గింది. రూ 10 వేల నుంచి రూ.లక్ష ట్రాన్స్‌పర్ చేస్తే ఇంతకు ముందు రూ. 4 చార్జ్ చేయగా అదిప్పుడు రూ.2కి తగ్గింది. నెఫ్ట్‌లో రూ. లక్ష నుంచి రూ.2 లక్షల పంపితే ఇప్పుడు రూ.3 చార్జి పడుతుంది. ఇంతకు ముందు ఇది రూ 12గా ఉండేది. రూ.2 లక్షల ఆపైనా ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ.20 బదులు రూ.5 చెల్లించాల్సి ఉంటుంది.

**ఇక ఆర్టీజీఎస్ విషయానికొస్తే...** రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు ఇంతకముందు రూ.20 వసూలు చేయగా ఇప్పుడది రూ 5కి తగ్గిపోయింది. రూ.5లక్షలు ఆపైన జరిపే లావాదేవీలకు రూ.40 బదులు రూ.10 వసూలు చేస్తారు. కాగా జీఎస్టీ 18 శాతం మినహా ఈ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

## టేస్ట్‌గా ఉండే ఈ ఫుడ్స్ లో ఏం కలుపుతారో తెలిస్తే షాక్..

మన దేశంలో ఫుడ్ ప్రోడక్ట్స్ విషయంలో కొన్ని కంపెనీలు చేసే అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. లాభమే పరమావధిగా మనుషులు ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. అవగాహనా రాహిత్యంతో ఆయా ప్రోడక్ట్స్ వాడే వారి జీవితకాలం తగ్గిపోతుంది. అంతేకాదు ఎన్నో ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడాల్సిన దుస్థితి కూడా దాపురిస్తోంది. కొన్ని దారుణాలు ఎంత బహిరంగంగా జరుగుతాయంటే .. నెస్లే కంపనీ **కిట్ క్యాట్ చాక్లెట్‌లో దూడ మాంసం రసం కలుపుతున్నట్లు** స్వయంగా చెప్పింది. **ఫెయిర్ అండ్ లవ్‌లీ కంపనీ మీడియా హైకోర్టు లో కేసు వేసినప్పుడు ఆ క్రీం లో పంది నుండి వచ్చిన తైలాన్ని వాడుతామని స్వయంగా ఒప్పుకుంది. జలుబు చేస్తే వాడే విక్స్ ను ఇతర దేశాలలో ఎప్పుడో నిషేదించారు. కానీ మన దేశంలో మీడియాలో యాడ్స్ ఇచ్చి మరీ మార్కెటింగ్ చేస్తున్నారు. లైఫ్ బాయ్ సబ్బు పాశ్చాత్య దేశాల్లో పెంపుడు కుక్కలు, ఇతర జంతువులకు స్నానం చేయించడానికి మాత్రమే ఉపయోగిస్తారు.** అదే మన దేశంలో 10 కోట్ల జనాభా తక్కువ రేటుకు వస్తోందని రోజూ స్నానం చేస్తున్నారు. **ఇక కోక్, పెప్సీ తదితర శీతల పానీయాల్లో కలిపే రసాయనాలు టాయిలెట్ క్లీనర్లలోని యాసిడ్లకంటే ఘాడమైనవి ఎన్నో సామాజిక సంఘాలు నిరూపించాయి.** ఓ కంపెనీ తన ప్రోడక్ట్‌లో పాల్పడిన అనైతికతను ఓ నేషనల్ టాప్ సెలబ్రిటీ చేసిన ప్రాబ్లం తెలిస్తే దిమ్మ తిరుగుద్ది. అదేంటోబాలివుడ్ మెగాస్టార్ అమితాబచ్చన్ కు 10 గంటలు ఆపరేషన్ చేసి పెద్దపేగును తీసివేశారు. దీనికి కారణం **కోక్ పెప్సీ ఎక్కువగా తాగడం వల్ల అది దెబ్బతిన్నదని వైద్యులు స్వయంగా వెల్లడించారు. చాలమందికి పిజ్జా తినాలంటే చాల ఇష్టం కానీ ఇందులో టేస్ట్ కోసం ఈ 631 ఫ్లేవర్ ఇన్ హేన్సర్ ను కలుపుతారట. ఇది పంది మాంసం నుంచి తయారు చేస్తారు. మనకు మార్కెట్ లో కొనుగోలు చేసే ప్రోడక్ట్స్‌లో ఈ 322 అని ఉంటే అందులో ఆవు మాంసం కలుస్తుందని అర్థం. అలాగే ఈ 422 అని ఉంటే ఆల్కహాల్ కి సంబందించిన రసాయనాలు మిక్స్ ఆయ్యాయని తెలుసుకోవాలి. వీటిల్లో కుర్కురే, మాగీల వంటి ప్రోడక్ట్స్ ఎక్కువగా ఉన్నాయి ఇటువంటి ప్రమాదకర పదార్థాలు కలసే ప్రోడక్ట్స్ గురించి రూపొందిన వీడియో ఒకటి ఆరోగ్య ప్రియులను అవాక్కయ్యేలా చేస్తోంది.** సోషల్ మీడియాలో సూపర్ ట్రెండింగ్‌లో ఉన్న ఆ వీడియోలను కింద క్లిక్ చేసి అవగాహన చేసుకుని జాగ్రత్తగా ఉండండి. అప్పుడే మీ జీవితం నాలుగు కాలాల పాటు ఎటువంటి అనారోగ్యాలు లేకుండా ఉంటుంది.

# విష్ణువు రాముడి అవతారం ఎత్తడానికి కారణాలు !





మానవాళిని రక్షించేందుకు ఆయా దేవుళ్లు, దేవతలు పలు అవతారాలెత్తి రాక్షసులను సంహరించినట్టు హిందూ పురాణాల్లో ఉంది. దీని గురించి అందరికీ తెలిసిందే. అయితే ఆయా అవతారాల్లో ప్రధానంగా చెప్పుకోదగిన వాటిలో రామావతారం కూడా ఒకటి. శ్రీమాహావిష్ణువు రాముడిగా జన్మించి రావణాసురున్ని, ఇతర రాక్షసులను చంపి మానవాళిని రక్షించాడని రామాయణంలో ఉంది అయితే విష్ణువు శ్రీరాముడిగా జన్మించడం వెనుక మరికొన్ని కథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.–

శ్రీమహావిష్ణువు శేషతల్పంపై పాలసముద్రంలో శయనించి ఉండగా ఆయన మందిరానికి కాపలాగా ఇద్దరు రక్షకులు ఉంటారు. వారే జయ,విజయలు. ఈ క్రమంలో ఒకానొక సందర్భంలో విష్ణువును కలిసేందుకు ఓ ముని అక్కడికి వస్తాడు. అయితే జయ,విజయలు అతన్ని లోపలికి అనుమతించరు. దీంతో ఆగ్రహించిన ముని వారిద్దరికి రాక్షసులను కమ్మని శాపం పెడతాడు. దీంతో వారు హిరణ్యాక్ష, హిరణ్యకశ్యప అనే ఇద్దరు రాక్షసులుగా మారి దేవతలతోపాటు సమస్త మానవాళిని అనేక చిత్రహింసలు పెడుతుంటారు. దీంతో విష్ణువు వరాహ అవతారం ఎత్తి హిరణ్యాక్షున్ని, నృసింహ అవతారమెత్తి హిరణ్యకశ్యపున్ని హతమారుస్తాడు. కానీ అలా చనిపోయినా జయ,విజయలకు మోక్షం కలగదు. దీంతో వారు మళ్లీ రాక్షసులుగానే జన్మిస్తారు. కాగా ఈ సారి జయ, విజయలు రావణుడు, కుంభకర్ణులలా పుడతారు. అలా వారిని చంపేందుకు విష్ణువు రాముడి అవతారం ఎత్తినట్టు చెబుతారు.

ఒకసారి జలంధరుడనే రాక్షసుడు దేవతలందరినీ యుద్ధంలో ఓడించి వారిని నానా చిత్రహింసలు పెడుతుంటాడు. దీంతో వారు శివుని వద్దకు వెళ్లి తమను రక్షించమని మొరపెట్టుకుంటారు. ఈ క్రమంలో శివుడు జలంధరుడితో యుద్ధం చేస్తాడు కానీ అతన్ని గెలవలేకపోతాడు. అందుకు కారణం అత్యంత పతివ్రత అయిన బృంద అనే భార్య ఉండడమే జలంధరుడి విజయానికి కారణమని శివుడు తెలుసుకుంటాడు. దీంతో విష్ణువు జలంధరుడిగా మారువేషంలో వెళ్లి బృంద పవిత్రతను కోల్పోయేలా చేస్తాడు . ఆ క్రమంలో శివుడు జలంధరుడితో మళ్లీ యుద్ధం చేసి అతన్ని ఓడించి చంపేస్తాడు. కానీ జలంధరుడు రావణాసురుడిలో ఓ అంశలా మళ్లీ జన్మిస్తాడట. అప్పుడు విష్ణువు రామావతారం ఎత్తి రావాణాసురున్ని హతమారుస్తాడు. త్రేతాయుగం ఆరంభానికి కొన్ని వేల ఏళ్ల ముందు కృత యుగంలో మనువు, అతని భార్య సాత్రూప అని ఇద్దరు దంపతులు ఉండేవారట. వారు శ్రీమహావిష్ణువుకు మొదటి నుంచి పరమ భక్తులట. కాగా వారు తమ వృద్ధాప్యంలో ఇంటిని విడిచిపెట్టి అడవికి వెళ్లి విష్ణువు కోసం తపస్సు చేస్తారట. ఈ క్రమంలో ఒక రోజ విష్ణువు ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకోమని అడగ్గా, వారు విష్ణువును తమకు బిడ్డగా జన్మించాలని అడుగుతారట. దీంతో మనువు దశరధుడిగా జన్మిస్తాడు. అతనికి విష్ణువు కొడుకుగా (రాముడిగా)జన్మించి వారి వరం తీరుస్తాడు. ఒకానొక సందర్భంలో నారదుడు తపస్సు చేసుకుంటుండగా మన్మధుడు వచ్చి అతనిలో శృంగార భావనలు కలిగేలా బాణాలు వేస్తాడట. అయినా నారదుడు చలించడట. ఈ క్రమంలో మన్మధుడిపై ఫిర్యాదు చేసేందుకు నారదుడు శివుడు వద్దకు వెళ్లగా అప్పుడు శివుడు నారదున్ని విష్ణువు దగ్గరకు పంపుతాడు. విష్ణువు ఎదుట విషయం చెప్పిన నారదుడి ప్రవర్తన చూసి విష్ణువుకు విసుగు వస్తుందట. దీంతో నారదుడికి ఎలాగైనా బుద్ధి చెప్పాలనుకుని అతను వెళ్ళే దారిలో ఓ సుందరమైన అరణ్యాన్ని, అందులో అద్దాల భవంతులను, రకరాకాల అందమైన చెట్లను, పువ్వులను కలిగి ఉన్న తోటను, ఒక అందమైన యువరాణిని విష్ణువు సృష్టిస్తాడట. అలా నారదుడు విష్ణువు వద్ద నుంచి బయల్దేరి వెళ్తుండగా అతను సృష్టించిన సుందరమైన అరణ్యాన్ని, అందులోని యువరాణిని చూసి ఆమెను మోహించి పెళ్లి చేసుకునేందుకు నారదుడు సిద్ధమఘుతాడట. అప్పుడు ఆ యువతి నారదుడ్ని చూసి పక పకా నవ్వుతుందట. దీంతో ఆగ్రహించిన నారదుడు అసలు విషయం తెలుసుకుని తాను మోహించిన యువతిని పెళ్లాడకుండా చేసినందుకు గాను విష్ణువు భార్యకు దూరమై విరహ తాపాన్ని అనుభవించాలని విష్ణువుకు శాపం పెడతాడట. దీంతో విష్ణువు రాముడిగా జన్మించి సీతకు దూరమై అనేక సంవత్సరాలు విరహ తాపంతో గడిపాడని చెబుతారు. అలా విష్ణువు రాముడిగా జన్మించడం వెనుక ఆయా కథలు దాగి ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయి.

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

# పోస్టాఫీసులో మనకు అందుబాటులో ఉన్న 8 రకాల పొదుపు పథకాలు ఇవి:

*ఆర్థికంగా ఎదగడానికి ఎవరికైనా పొదుపు అనేది చాలా ముఖ్యం. సంపాదించే డబ్బును పొదుపు చేసుకుంటేనే భవిష్యత్తులో వచ్చే ఆపత్కాల సమస్యలకు ఇబ్బంది ఉండదు. అయితే నేటి తరుణంలో అనేక బ్యాంకులతోపాటు పోస్టాఫీసులు కూడా మనకు సేవింగ్స్ స్కీమ్స్‌ను అందిస్తున్నాయి. పోస్టాఫీసుల్లో కింద చెప్పిన 8 రకాల సేవింగ్స్ స్కీమ్స్ ఉన్నాయి. వాటిలో దేంతోనైనా డబ్బును పొదుపు చేసుకోవచ్చు. దీంతో వడ్డీ కూడా బాగానే లభిస్తుంది. ఆ పొదుపు పథకాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం!*

**1.పోస్టాఫీసు సేవింగ్స్ స్కీమ్:** దేశంలో ఉన్న పౌరులెవరైనా ఈ పొదుపు చేసుకోవచ్చు. అందుకు గాను పౌరులు తమకు సమీపంలో ఉన్న పోస్టాఫీసుకు వెళ్లి అందులో ఖాతాను తెరవాల్సి ఉంటుంది. కనిష్టంగా రూ.20 తో ఖాతాను ఓపెన్ చేయవచ్చు. చెక్ అవసరం లేకపోతే మినిమం బ్యాలెన్స్ రూ. 50 ఉంచాలి. అదే చెక్ సదుపాయం తీసుకుంటే మినిమం బ్యాలెన్స్ రూ.500 మెయింటె యిన్ చేయాల్సి ఉంటుంది. ఇక ఇప్పటికే ఈ ఖాతా ఉన్న వారు కూడా చెక్ సదుపాయం పొందవచ్చు. సీబీఎస్ సదుపాయం ఉన్న వారికి ప్రస్తుతం ఏటీఎంను అందించే యోచనలో ఉన్నారు. అయితే ఇలా పొదుపు చేసుకునే డబ్బుపై 4 శాతం వార్షిక వడ్డీ చెల్లిస్తారు.

**2.రికరింగ్ డిపాజిట్:** పోస్టాఫీసుల్లో రికరింగ్ డిపాజిట్‌ను కనీసం రూ.10లతో ప్రారంభించవచ్చు. రూ. 5 మొత్తాల్లో ఎంతైనా పొదుపు చేసుకోవచ్చు. ఈ ఖాతా తెరిచేటప్పుడు నామినీలను నియమించుకో వచ్చు. ఈ పథకం ద్వారా సేవ్ చేసే డబ్బుకు 7.2 శాతం వార్షిక వడ్డీని చెల్లిస్తున్నారు. ఒక ఏడాది పాటు ఇలా పొదుపు చేసుకున్నాక ఆ మొత్తం నుంచి 50 శాతం వరకు తీసుకునేలా సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఈ స్కీం కాల పరిమితి 5 సంవత్సరాలుగా ఉంది.

**3. పోస్టాఫీస్ టైం డిపాజిట్:** ఈ ఖాతాను రూ. 200తో ప్రారం భించాల్సి ఉంటుంది. దీంట్లో పొదుపు చేసే డబ్బుకు కాల పరిమితిని బట్టి వడ్డీ చెల్లిస్తారు. ఏడాదికైతే 6.9 శాతం, 24 నెలలకు 7 శాతం, 3 ఏళ్లకు 7.2 శాతం, 5ఏళ్లకు 7.7 శాతం వరకు వార్షిక వడ్డీని చెల్లిస్తారు. అయితే వడ్డీని మాత్రం 3 నెలలకు ఒక్కసారి లెక్కిస్తారు. కాల పరిమితి ముగిసాక డబ్బు మెచ్యూర్ అవుతుంది. అనంతరం అవసరం అనుకుంటే డిపాజిట్‌ను పొడిగించుకోవచ్చు. లేదంటే విత్ డ్రా చేసుకోవచ్చు. ఒక వేళ మెచ్యూర్ అయ్యాక కూడా విత్‌డ్రా చేయకపోతే అవి ఆటోమేటిక్‌గా రెన్యూవల్ అవు తాయి. ఈ పొదుపు స్కీంలో ఇద్దరు వ్యక్తులు కలిసి జాయింట్ డిపాజిట్ కూడా చేయవచ్చు.

**4.నెలవారి ఆదాయ పథకం:** నెల నెల ఆదాయం పొందాలనుకునే వారికి ఈ పథకం ఉపయోగపడుతుంది. ఇందులో ఎవరైనా ఒకరి పేరిట గరిష్టంగా ఖాతాలో ఒకేసారి రూ.4.50 లక్షలను వేసుకో వచ్చు.అదే ఇద్దరు వ్యక్తులు జాయింట్‌గా ఓపెన్ చేస్తే రూ. 9 లక్ష లను వేసుకోవచ్చు. వీరికి వార్షిక వడ్డీ 7.60 శాతం చెల్లిస్తారు. నెల నెలా వడ్డీని పోస్టాఫీస్ ఖాతా ద్వారా పొందవచ్చు. అయితే ఇలా డిపాజిట్ చేసిన సొమ్మును ఏడాది తరువాతే విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడు డిపాజిట్ విలువలో 2 శాతం తగ్గించి ఇస్తారు. ఇక 3 ఏళ్ళు దాటాక విత్ డ్రా చేసుకుంటే డిపాజిట్ సొమ్ములో 1 శాతం తగ్గించి ఇస్తారు.

**5.నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ (ఎన్ఎస్ ఎస్):** రూ.100 ఉంటే చాలు ఇందులో పొదుపు ప్రారంభించవచ్చు. దీనికి 7.9 శాతం వడ్డీని చెల్లిస్తున్నారు. గరిష్టంగా ఎంతైనా ఇందులో పొదుపు చేసు కోవచ్చు. ఇలా పొదుపు చేసుకునే మొత్తానికి ఆదాయపు పన్ను చట్టం 80 సి కింద పన్ను మినహాయింపు ఉంటుంది. ప్రస్తుతం 5 ఏళ్ల కాల పరిమితితో ఈ పథకం అందుబాటులో ఉంది. గడువు తీరకముందే పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తీసేందుకు వీలు లేదు. కానీ దీన్ని పెట్టుబడి పెట్టిన వారు మరొకరి పేరు మీదకు ఒకసారి మార్చుకోవచ్చు. ఒక వేళ ఖాతాదారుడు చనిపోతే అతని నామినీలకు డబ్బు చెల్లిస్తారు. అప్పుడు ఆటోమేటిక్‌గా అకౌంట్ క్లోజ్ అవుతుంది.

**6.కిసాన్ వికాస్ (కీవీపీ):** రూ.1000,రూ. 5వేలు, రూ.10వేలు మొత్తాల్లో ఇందులో పొదుపు చేసుకోవచ్చు. కనీసం రూ.1వేయి అయినా పొదుపుతో ప్రారంభించాల్సి ఉంటుంది. దీనికి కాల పరిమితి 113 నెలలు.అంటే 9 ఏళ్ల 5 నెలలు.ఈ సమయంలో పెట్టుబడి పెట్టిన మొత్తం రెట్టింపు అవుతుంది. దీనికి నామినీలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక పోస్టాఫీస్ నుంచి మరోక పోస్టాఫీస్‌కు , ఒకరి పేరు మీద నుంచి మరోకరి పేరు మీదకు వీటిని మార్పించు కోవచ్చు.ఈపొదుపు మొత్తానికి 7.60శాతం వార్షిక వడ్డీని చెల్లిస్తారు.

**7. పీపీఎఫ్:**వృద్ధాప్యంలో ఎవరైనా సంపాదించలేరు కనుక ఆ సమయంలో నెల నెలా పెన్షన్ తరహాలో డబ్బులు వచ్చేలా చేసుకు నేందుకు ఈపొదుపు పథకం ఉపయోగపడుతుంది. ఇందులో 15 ఏళ్లవరకు నెల నెలా డబ్బును నిర్దిష్టమైన మొత్తాల్లో పొదుపు చేసుకో వచ్చు. దానికి గాను 7.90 శాతం వార్షిక వడ్డీని చెల్లిస్తారు. ఇక 15 ఏళ్ల ముగిసే వరకు పెట్టుబడి సొమ్మును వెనక్కి తీసుకునే అవకాశం లేదు. 15ఏళ్లు దాటాక అవసరం అనుకుంటే మరో 5 ఏళ్లు పొడిగించుకోవచ్చు. దీనికి కూడా ఆదాయపు పన్ను చట్టం 80 సి కింద పన్ను మినహాయింపు ఉంటుంది.

**8.సుకన్య సమృద్ధి ఖాతా:** కనీసం రూ. 1000 తో ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. గరిష్టంగా ఏడాదికి ఈ ఖాతాలో రూ.1.50 లక్షల వరకు జమ చేయవచ్చు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు తమ కూతురు పేరిట ఈ ఖాతను తెరవాల్సి ఉంటుంది. ఇందులో జమ చేసే డబ్బుకు 8.40 శాతం వార్షిక వడ్డీని చెల్లిస్తారు. ఆడపిల్ల పుట్టిన తేదీ నుంచి 10 సం॥ల లోపే ఈ ఖాతాను ఓపెన్ చేయాల్సి ఉంటుంది.ఏడాదిలో కనీసం రూ.1000 అయినా డిపా జిట్ చేయా లి .అలా చేయకపోతే ఖాతాను ఆపేస్తారు. అయితే రూ. 50పెనాల్టీ చెల్లించి తిరిగి ఖాతాను కొనసాగించవచ్చు. ఇక అమ్మా యికి 21 ఏళ్ల వయస్సు వచ్చాక ఖాతాను క్లోజ్ చేసి డబ్బును విత్ డ్రా చేసుకోవచ్చు.యువతికి 18 ఏళ్లు నిండిన తరువాత కూడా డబ్బును విత్ డ్రా చేసుకునేందుకు వీలు కల్పిస్తారు.

**అద్భుత విజయాన్ని ఆసించండి కానీ,విఫలమ్తైనా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండండి.**

మహిళా పేజి

# స్నానం చేసే నీళ్ళలో కర్పూరం వేసి చూడండి!

కర్పూరంలో 15 రకాలు ఉన్నప్పటికీ తెల్ల కర్పూరం, పచ్చ కర్పూరం చాలా ఫేమస్. ఈ కర్పూరాన్ని మంగళ కరం, శుభాకరమైనదిగా అనాదిగా మనవాళ్లు భావిస్నున్నారు. మంచి పరిమాళాన్ని వెదజల్లే కర్పూరాన్ని దేవాలయాల్లో పూజలో వాడతారు. స్వామివారికి పవిత్రమైన హారతి ఇచ్చేందుకు ఈ పదార్థాన్ని వినియోగిస్తారు. అందుకే పూజలో ఇదోక అమూల్యమైన పదార్థం. కాని చాలా మందికి తెలియని విషయం ఈ కర్పూరాన్ని మన శరీరానికి మంచి ఔషదంగా పుర్వకాలం నుంచి వాడుతున్నారు. కోన్ని రాష్ట్రాల్లో కర్పూరాన్ని తాగే నీటిలో కూడా వాడుతున్నారు. ఇలా చేస్తే నీటిలోని బ్యాక్టీరియా, కలుషిత పదార్ధాలన్నీ మారీ స్వచ్చంగా మారుతాయని వారి నమ్మకం.

**1.** స్నానం చేసే నీటిలో కొద్దిగా కర్పూరాన్ని వేసి స్నానం చేస్తే మన శరీరం మీద ఉన్న క్రీములన్నీ చనిపోతాయి.

**2.** మన ఇంట్లో కర్పూరాన్ని వెలిగిస్తే కాలుష్యాన్ని పోగోట్టి వాతావరణాన్ని స్వచ్చంగా ఉండేలా చేస్తుంది. అంటువ్యాధులు రాకుండా చేస్తుంది.

**3.** కొన్ని కర్పూరం బిళ్ళలను ఒక గుడ్డ లో చుట్టి రాత్రి పడుకునేముందు మెడలో వేసుకుని ఉదయం తీసివేస్తే మన శరీరంలో రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. శరీర జీవ క్రీయలు చక్కగా మారుతాయి.

**4.** కప్పు నీటిలో కర్పూరం బిళ్ళలు వేసి మంచం కింద పెడితే దోమలు దరిచేరవు.

**5.** వానాకాలంలో ఈగలు సమస్య ఎక్కువగా ఉంటుంది. అర బకెట్ నీళ్ళలో ఒక గుప్పెడు వేపాకు, కర్పూరం వేసి ఆవిరి వచ్చే వరకు మరిగించి బండలు తుడిస్తే ఈగలు అటువైపు కూడా రావు.

**6.** ఉదయం బ్రష్ చేసేప్పుడు దానిపై కర్పూరం వేసుకుని దంతాలు శుభ్రం చేస్తే నోటి దుర్వాసన పోతుంది. దంతాల మధ్య క్రిములు చస్తాయి.

**7.** చుండ్రు సమస్య ఉన్నవాళ్ళు కొబ్బరి నూనె లో కర్పూరం వేసి గంట తర్వాత దానిని జుట్టుకు రాసుకుంటే చుండ్రు సమస్య మాయమవుతుంది.

**8.** కళ్ళకు మేలు చేస్తుంది కాబట్టి దీనిని కాటుకగా వాడుతారు.

**9.** కర్పూరం మగవారిలో వీర్య వృద్దిని కలిగిస్తుంది. లైంగిక సామార్ద్యాన్ని పెంచుతుంది. పిల్లలు లేని మగవాళ్ల దీనిని ఔషదంగా వాడితే తొందరలోనే సంతాన భాగ్యం కలుగుతుందట.

చివరగా పచ్చ కర్పూరం 5 గ్రాములు, జాజికాయ 5గ్రాములు, జాపత్రి 5 గ్రాములు... ఈ మూడు తీసుకోని బాగా కలిసేలా దంచాలి. అలాగే వాటిలో 5 గ్రాముల ఎండు ద్రాక్ష కూడా వేసి బాగా కలిసేలా నూరాలి. వీటిని చిక్కుడుగింజలను పొడిచేసి వాటితో కలుపుకొని ప్రతిరోజూ తాగాలి.


**యజ్ఞోపవీతం వివాహబంధం -5**

విడుదల అయ్యింది





**వెల రూ.300/- తెలుగులో వధూవరుల వివరాలు కలవు.మ (డి.టి.డి.సి కొరియర్‌లో) పంపబడుతుంది.**


**పొగడ్త అనేది పొగిడేవాడిని,పొగడించుకోనీ ఇద్దరినీ కలుషితం చేస్తుంది.**

# టాబ్లెట్లు లేదా క్యాప్సూల్స్ వేసుకుంటున్నప్పుడు నీటిని కచ్చితంగా నీల్ళుతాగాలి..ఎందుకో తెలుసా?

ఆరోగ్య యజ్ఞం

మనకు ఎలాంటి అనారోగ్యం కలిగినా డాక్టర్ వద్దకు వెళ్ళి లేదంటే సొంతంగా వైద్యం చేసుకోదలచి టాబ్లెట్లు, క్యాప్సూల్స్ వంటివి వేసుకుంటాం. దీంతో అస్వస్థత నుంచి దూరం అయ్యేందుకు అవకాశం ఉంటుంది. అయితే ఎవరు టాబ్లెట్లు వేసుకున్నా మంచి నీరు తప్పనిసరి. నీటితోనే టాబ్లెట్ వేసుకోవాలి. అలా అని మనకు వైద్యులు కూడా చెబుతారు. అయితే కొందరు మాత్రం ఈ సలహాను పెడచెవిన పెడతారు. నీళ్లు లేకుండానే కేవలం టాబ్లెట్‌నే అలాగే డైరెక్ట్‌గా మింగేస్తారు. దీని వల్ల ఏం జరుగుతుంది, అని ఆలోచించరు. ఈ క్రమంలో మనం అసలు టాబ్లెట్లను నీటితోనే ఎందుకు వేసుకోవాలి..? ఎంత నీటితో వేసుకోవాలి...? అసలు నీటితో టాబ్లెట్ వేసుకోకపోతే ఏమవుతుంది..? అన్న విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

టాబ్లెట్లు లేదా క్యాప్సూల్స్ ఏవైనా ఎవరైనా కచ్చితంగా వాటిని నీటితోనే వేసుకోవాలి. గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న ఒక గ్లాస్ నీటిని తీసుకుని కొద్దిగా మింగి అప్పుడు టాబ్లెట్ వేసుకుని మింగేయాలి. ఆ తరువాత గ్యాస్‌లో ఉన్న నీటిని మొత్తం తాగాలి. ఇలా చేయడం వల్ల మనం మింగిన టాబ్లెట్ లేదా కాప్సూల్ నేరుగా జీర్ణాశయానికి చేరుతుంది. ఎలాంటి ఆటంకం కలగకుండా అది కరుగుతుంది. అప్పుడు ఆ మెడిసిన్ వల్ల మనకు ఆనారోగ్యం త్వరగా తగ్గేందుకు అవకాశం ఉంటుంది.

అయితే కొందరు కేవలం టాబ్లెట్‌నే డైరెక్ట్‌గా అలాగే వేసుకుంటారు. దీంతో ఏమవుతుందంటే... టాబ్లెట్ ఒక్కోసారి గొంతులో ఇరుక్కోవచ్చు. అలా అయితే ప్రమాదం ఏర్పడుతుంది. అలాంటి వ్యక్తులు షాక్‌కు లోనై పడిపోతారు. దీంతో ప్రాణపాయ స్థితికి చేరుకుంటారు. ఒక్కోసారి గాలి ఆడక చనిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఒక వేళ గొంతులో కాకపోయినా ఆ టాబ్లెట్ జీర్ణకోశం గోడలకు అతుక్కుంటుంది. దీంతో సరిగ్గా కరగదు. అప్పుడు ఆ మెడిసిన్ వేసుకుని కూడా ప్రయోజనం ఉండదు. దీనికి తోడు కొన్ని రకాల టాబ్లెట్లను అలా వేసుకుంటే కడుపులో అల్సరు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక ఎవరైనా టాబ్లెట్ లేదా క్యాప్సూల్స్‌ను కచ్చితంగా నీటితో వేసుకోవాల్సిందే . అది కూడా ఒక గ్లాస్‌కు తక్కువ నీరు కాకుండా చూసుకోవాలి. అయితే **చల్లని లేదా వేడి నీటితో మాత్రం మందులు వేసుకోకూడదు. అలా వేసుకున్నా ఆ మందులు సరిగ్గా కరగవు.** శరీరం వాటిని సరిగ్గా గ్రహించదు. కనుక టాబ్లెట్లు వేసుకునే విషయంలో పైన చెప్పిన జాగ్రత్తలు మాత్రం ఎవరైనా కచ్చితంగా పాటించాల్సిందే..!

**గ్యాస్ ట్రబుల్ ను తగ్గించే సింపుల్ చిట్కా :** మారిన ఫుడ్ హ్యాబిట్స్, లైఫ్ స్టయిల్ అనేక వ్యాధులు సమస్యలు తెచ్చినట్టే గ్యాస్టిక్ ప్రాబ్లమ్స్ కూడా తెస్తోంది. అందులో గ్యాస్ వదలడం కూడా ఒకటి. ఇటీవలి కాలంలో వయసు తో సంబంధం లేకుండా బాధిస్తున్న అనారోగ్య సమస్య గ్యాస్ ట్రబుల్ (పిత్తు). కడుపు ఉబ్బరంగా అనిపించడం తేన్పులు రావడం కడుపులో ఛాతిలో మంటగా ఉండటం, వాంతులు, మలబద్ధకం ఈ గ్యాస్ ట్రబుల్ లక్షణాలు. ఎక్కువగా మసాలా ఫుడ్స్ తినడం, సరైన సమయానికి భోజనం చేయకపోవడం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, జీర్ణకోశంలో ఇన్ఫెక్షన్స్ వీటివలన కూడా గ్యాస్ ట్రబుల్ వస్తుంది. అయితే ఈ సమస్య నుంచి బయటపడడానికి కొన్ని చిట్కాలను చుద్దాం.కడుపులో ఉబ్బరంగా అనిపించినపుడు బూడిద గుమ్మడికాయ రసం తాగడం వలన మంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఒక గ్గాసు నీటిలో చిటికెడు సోంపు, జీలకర్ర, రాతి ఉప్పు వేసి కలుపుకుని త్రాగితే మంచి ఫలితం ఉంటుంది.కాఫీ,టీ,ఫాస్ట్‌ఫుడ్, అయిల్ వంటి బయటి ఫుడ్స్‌కి దూరంగా ఉండాలి. ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. పరగడుపున రోజూ కరివేపాకు తింటూ ఉంటే గ్యాస్ సమస్యకు చెక్ పడుతుంది. నీటీలో నానబెట్టిన మెంతులను నిత్యం పరగడుపున తీసుకుంటే జీర్ణశక్తీ మెరుగుపడి గ్యాస్ విముక్తి లభిస్తుంది.

చదవండి! సాయిసన్నిధి

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

**చిరునామా:-**

సాయిసన్నిధి,5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316.
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్. సెల్: 9966250595.

**చందాదారులకు విజ్ఞప్తి:**
పోస్టల్‌వారు చందా నెంబరు,
చందా ముగింపు వివరాలు అడ్రసుపై
ప్రింట్‌చేయ కూడదని
తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర
వివరాలు తెలుపలేకపోతున్నాం.
-సంపాదకులు.

# విద్యా,ఉద్యోగ సమాచారం

## ఆంధ్రప్రదేశ్‌లో

రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్లు ఏమీ వెలువడలేదు.నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వ విడుదలచేసిన ఉద్యోగ ప్రకటనల షెడ్యూలు ప్రకారం నోటిఫికేషన్లు వెలువడం లేదు. గ్రూప్-2 ఆన్‌లైన్ ఒకచోట మాస్ కాపీయింగ్ అంటే పరీక్ష హాలులో చర్చించుకొని ఆన్సర్లు పెట్టారన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఈ పరీక్షను రద్దు చేస్తారని,ఆ ప్రాంతంలోనే రద్దు అవుతాయని ఇలా తలా ఒకరంగా ఊహాగానాలు మొదలయ్యాయి. ఆగష్టు-6,7తేదీలలో గ్రూపు-3ఆన్‌లైన్ మెయిన్ పరీక్షలు పూర్తయ్యాయి. గ్రూప్-4నోటిఫికేషన్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులు ఎదురుతెన్నులు చూస్తున్నారు.ప్రభుత్వ పాలాటెక్నిక్ అధ్యాపకుల నోటిఫికేషన్ కూడా రావాల్సిఉంది.షెడ్యూలు ప్రకారం అన్నినోటిఫికేషన్లు విడుదల చేయాలని ఉద్యోగార్దులు కోరుతున్నారు.

## తెలంగాణాలో...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణాలో ఎక్కువగా ఉద్యోగనోటిఫికేషన్లు వెలువడుతున్నాయి.

త్వరలో 18వేల290 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడనుంది.సివిల్- 9వేల 626,ఏ.ఆర్-5వేల738,టి.ఎస్ ఎస్‌పీ-2వేల75,కమ్యునికేషన్-142,మినిస్టీరియల్-599,డి.జీ కింది విభాగాల్లో -196 పోస్టులకు నోటిఫికేషన్ వెలువడనున్నది.

తెలంగాణా విద్యుత్‌శాఖలో 13వేల 357పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్నది. జెన్‌కోలో-4వేల3 29,ట్రాన్స్‌కోలో-3వేల441, ఎస్‌పీడీసీఎల్‌లో-2వేల 386,ఇంజనీరింగ్ విభాగంలో-4వేల261,కెమికల్ విభాగంలో-124,అకౌంట్స్ సర్వీసెస్‌లో-1,155,మానవ వనరుల విభాగంలో-38,నాన్-టెక్నికల్‌లో-305,ఆపరేషన్స్ మెయింటెన్స్‌లో-7వేల474పోస్టులకు నోటిఫికేషన్ వెలువడగలదు.

తెలంగాణ యఫ్‌సిఐలో 271పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది.

దరకాస్తుకు చివరితేది: 21-8-2017,పరీక్ష-సెప్టెంబరులో,ఇతర వివరాల కోసం-డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.యఫ్‌సిఐరిజియనల్‌జాబ్స్ డాట్ కమ్‌ను క్లిక్ చేయండి.తెలంగాణ డియస్‌సి ద్వారా 8వేల572టీచర్ పోస్టుల భర్తీకి ఆర్ధికశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అతి త్వరలోనే నోటిఫికేషన్ వెలువడ గలదు.

700వి.ఆర్‌ఓ,400జూనియర్‌అసిస్టెంట్ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనున్నది.

## కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు:-

కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్(టైర్-1)నోటిఫికేషన్ వెలువడింది.పరీక్ష ఆగష్టు 1నుండి 20వతేదీ వరకు జరుగును.స్టెనోగ్రాఫర్ గ్రేడ్-సి అండ్ డి-నోటిఫికేషన్ వెలువడింది.సెప్టెంబరు 4నుండి 7వ తేదీ వరకు.ఇండియన్ మెటీరియాలజికల్ డిపార్టుమెంట్ సైంటిఫిక్ అసిఅస్టెంట్స్ పోస్టులకు ఆగష్టు 4నుండి ,పరీక్ష-నవంబరు 20నుండి 27మధ్య జరుగుతుంది.సి.ఏపీఎఫ్ ఎస్ఐ,సీఐఎస్‌ఎఫ్ ఏఎస్ఐ,ఢిల్లీ పోలీసు ఎస్ఐ పేపరు-2,అక్టోబరు 8వతేదీన జరుగనున్నది.కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవలె-(టైర్-2)నవంబరు 10నుండ

11వతేదీ వరకు,కానిస్టేబుల్స్ (ఎక్జైజ్) ఢిల్లీ పోలీస్ పరీక్ష-2016-డిసెంబరు 7నుండి 10వతేదీ వరకు.

స్టాఫ్‌సెలక్షన్ కమీషన్ సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింఇ.ఆన్‌లైన్ దరకాస్తుకు చివరి తేఇ: 4-8-2017,రాతపరీక్ష-

నవంబరు 26,27తేదీలు.

ఐబిపియస్ రీజినల్ రూరల్ బ్యాంకు నోటిఫికేషన్ వెలువడింది.

ఆఫీస్ అసిస్టెంట్,ఆఫీసర్స్ స్కేల్-1,స్కేల్-2 మొత్తం -15వేల 332 పోస్టులకు నోటిఫికేషన్ వెలెవడింది.ఆన్‌లైన్ దరకాస్తుకు చివరి తేది:ఆగష్టు 14వతేది.ఈనెల్లో ఇతర బ్యాంకు నోటిఫికేషన్లు ఏమీ వెలువడలేదు.

**తప్పుచేసిన వారిని సమర్ధించడం కొనసాగిస్తే,కొన్నాళ్లకి ప్రపంచం మూర్ఖులతో నిండిపోతుంది.**

చిన్నారులపేజి

# అన్నమాటకి కట్టుబడిన అర్జునుడు

మహాభారతము లోని కథ



పరమేశ్వరుని వరప్రభావముతో సక్షాత్ విష్ణుస్వరూపుడైన వ్యాసుని శాసనముపై ధర్మబద్ధముగా జరిగింది ద్రౌపదీ పాండవుల కళ్యాణము. దేవశిల్పి అయిన విశ్వకర్మచే నిర్మించబడిన ఇంద్రప్రస్థములో ఉన్న ద్రౌపదీ పాండవుల వద్దకు నారదుడు వచ్చి సంసారజీవములో వారుపాటించ వలసిన నీతినియమాలను వివరించాడు. అన్ని విషయాలు వివరిస్తూ ఇలా అన్నాడు **"ఓ పాండవులార్లా! విమలబుద్ధితో వినండి. ద్రౌపదీదేవి మీ ఒక్కోక్కరి ఇంట్లో ఒక్కయేడాది క్రమముగా ఉంటుంది. ఆ కమలాక్షి ఉన్న ఇంటి యజమానికి తెలియకుండా మీరెవరైనా ఆ అంత:పురానికి వెళితే ప్రాయశ్చిత్తముగా ఒక ఏడాది కఠిన వ్రతనియమాలు పాటించి తీర్థయాత్రలు చేయాలి".** పాండవులందఱూ నారదుని చెప్పిన ఆ సమయనియమాన్ని శిరసావహిద్దామని నిశ్చయించుకున్నారు.


ఇట్లా ఉండగా ఒక రోజు ఒ బ్రాహ్మణుడు దొంగలచేత తన హూమధేనువును పోగొట్టుకున్నవాడై తనను రక్షించమని ఆక్రోశించాడు. ఆ విప్రుని ఆర్తనాదం విన్న అర్జునుడు దు:ఖమునకు కారణమడిగి ఏమి జరిగినదో తెలుసుకున్నాడు. అర్జునుడి ధనుస్సు ధర్మరాజు ఆయుధశాలలో ఉన్నది. అప్పుడు ద్రౌపదీదేవి ధర్మరాజు అంత:పురములో ఉన్నది ఆ కారణముగా ఆయుధశాలకి ప్రవేశించిన నారదుడు వారికి విధించిన నియమభంగము అవుతుందని తెలిపినా ప్రాయశ్చిత్త క్లేశమునకు జంకక ఆ వీరాధివీరుడైన అర్జునుడు ఆర్తిరక్షకై ఆయుధాలయం ప్రవేశించి తన ధనువు తీసుకుని ఆ దొంగలను వెంబడించాడు. దుష్టులు వీరులు అయిన ఆ దొంగలను శిక్షించి విప్రుని హూమధేనువు అతనికి తిరిగి ఇచ్చివేశాడు.

తరువాత సత్యవంతుడైన అర్జునుడు ధర్మరాజు వద్దకు వెళ్ళి జరిగినది చెప్పి తనకు తీర్ధయాత్రలు చేసి ప్రాయశ్చిత్తము చేసుకునే అవకాశం ఇవ్వమని కోరినాడు. అంతట ఆ ధర్మనందనుడిలా అన్నాడు **" సోదర్లా! క్రూరకర్ములై ఆ విప్రుని హూమధేనువును అపహరించిన ఆ దొంగలను శిక్షించి నీవు ధర్మమే చేశావు. ఇట్టి దుష్టులను ఉపేక్షించిన మహపాపము. అందుకని సమయభంగమైనది నీవు విచారపడనక్కరలేదు. ధర్మరక్షణకై చేశావు కనక నీవు ఎందుకు తీర్థయాత్రలకు వెళ్ళటం"?**

అప్పుడు శ్రీకృష్ణ ప్రియసఖుడైన అర్జునుడిలా అన్నాడు **" అన్నయ్యా! ప్రజారక్షణ అనే వ్యాజముతో '(వంకతో)నేను ఆడిన మాట తప్పుట మంచిదికాదు కద్లా! నా పాపము తీరే విధముగా తీర్థయాత్రలు చేసేందుకు నాకు అనుజ్ఞ ఇవ్వండి".** తమ్ముని సత్యవాక్ పరిపాలనకు సంతోషించి అతనికి దూరముగా ఉండుట ఇష్టములేక పోయినా తీర్థయాత్రలకు పంపించాడు. తరువాత ఆచార్యుల పెద్దల అనుమతి తీసుకుని అర్జునుడు రాజభోగాలన్నీ తృణప్రాయంగా ఎంచి వేదవేదాంగ విదులైన పండితులను సహాయముగా తీసుకుని సకల తీర్థాలూ సేవించి పావనుడైనాడు.

**పిల్లల్లూ! ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దామ్ :**

కఠినమైన వ్రతనియమాలతో ఉండి రాజ భోగాలు విడిచి తీర్థయాత్రలు చేయాలని తెలిపినా అర్జునుడు తన కర్తవ్య పాలన చేయడానికి వెనకాడకుండా ఆయుధాలయానికి వెళ్ళి ధనువు తెచ్చి దుష్టశిక్షణ చేశాడు. తనంతట తాను వెళ్ళి తన తప్పుకు ప్రాయశ్చిత్తము చేసుకునే అవకాశమీయమని ధర్మరాజును ప్రార్థించి తన సత్యవాక్ పరిపాలనా దీక్షను మనకు పూపించాడు.



# ఆగష్టు నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (దైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



**'సాధనాత్ సాధ్యతే సర్వం'** అన్న వాక్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకుసాగాలి. చిత్తశుద్ధితో పనిచేసి విజయాలను సొంతం చేసుకుంటారు. ధర్మకార్యాలను చేపడతారు. మీ స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది.తరుచూ నిర్ణయాలు మార్చడం ద్వారా ఇబ్బందులు ఎదురౌతాయి. బంధువులతో ప్రేమగా వ్యవహరించాలి. అపకీర్తి కలిగించేవారు ఎదురవుతారు. ఒక వార్త మనస్తాపానికి గురి చేస్తుంది. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. భయాందోళనలు విడనాడాలి. ఆంజనేయస్వామి ఆరాధన శుభప్రదం.

**వృషభం:**




ఆమోఘమైన కాలం. విజయ సోపానాలను అధిరోహిస్తారు. సమాజంలో కీర్తి పెరుగుతుంది.ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. ఒక తీపి వార్తను వింటారు. వ్యాపారంలో ఆర్థికంగా ఎదుగుతారు. వస్త్ర, ధాన్య, ధన లాభాలుం టాయి.బంధుమిత్రులనుంచి సానుకూల స్పందన ఉంటుంది. మనోల్లాసం, ధర్మసిద్ధి, మంచి ఆరోగ్యం, ఆనందం, ఉత్సాహం, సుఖం ఉంటాయి. ఇష్టదైవ ప్రార్ధన చేయడం ద్వారా మరింత శుభఫలితాలు పొందుతారు.

**మిథునం:**



ప్రయత్నాలు ఫలిస్తాయి. సమాజంలో గుర్తింపు లభిస్తుంది ధనధాన్య సమృద్ధి, లాభం సుఖం, భోజన సౌఖ్యం ఉంటుంది. కుటుంబసభ్యులతో వాగ్వాదాలకు పోకూడదు. ప్రయాణంలో జాగ్రత్తలు అవసరం. కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త. విష్ణు సహస్రనామ స్తోత్రం చదవాలి.

**కర్కాటకం:**



విజ్ఞానవంతమైన ఆలోచనలతో మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపారంలో అనుభవజ్ఞుల సలహాలు అమృతగుళికల్లాగా పనిచేస్తాయి. పెద్దలు సూచించిన బాటలో నడిస్తే మేలైన ఫలితాలు వస్తాయి. సొంత నిర్ణయాలు పనిచేయవు. దుష్టజన సహవాసం వల్ల మనస్తాపానికి గురవుతారు జాగ్రత్త. అనవసర ఖర్చులు పెంచుకోకండి. బుద్ధిమాంద్యం వల్ల కొత్త సమస్యలు ఎదురౌతాయి. విష్ణు సహస్రనామ స్తోత్రం చదివితే మంచిది.

**సింహం :**




మీ మీ రంగాల్లో పట్టువదలకుండా పోరాడాల్సిన సమయమిది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందుకుసాగాలి. నలుగురిలో మంచిపేరును సంపాదిస్తారు. కుటుంబసభ్యుల సలహాలను పెడచెవిన పెట్టరాదు. నూతన వస్తు, వస్త్ర ప్రాప్తి కలదు. శక్తినిచ్చే ఆహారం, సమయానికి తగిన విశ్రాంతి అవసరమవుతాయి. చిరునవ్వుతో అనేక సమస్యలు దూరమవుతాయని గుర్తించాలి. శ్రీరామ నామాన్ని జపించాలి.

**కన్య :**



ప్రయత్నంతో కార్యాల్లో విజయం సాధిస్తారు. ఇంట్లో శుభకార్యక్రమాలు జరుగుతాయి. ఆచారాలకు పెద్దపీట వేస్తారు. కొందరి ప్రవర్తన కారణంగా ఆటంకాలు ఎదురవుతాయి. చెడు తలపులు వద్దు. కీలక విషయాల్లో నిపుణులను సంప్రదించడం మంచిది. ఆర్థిక పురోగతి కలదు. అప్పులు ఇచ్చే విషయంలో జాగ్రత్త. కలహాలకు తావివ్వరాదు. ఆరోగ్యం సహకరిస్తుంది. శివారాధన ఉత్తమం.

**తుల :**



చిత్తశుద్ధితో పనిచేసి, చేపట్టిన కార్యాలపరంగా విజయం సాధిస్తారు. సుఖ సౌఖ్యాలతో సంతోషంగా ఉంటారు. మీ స్వధర్మం మీమ్మల్ని కాపాడుతుంది. ఆహార వియమాలను పాటిస్తే ఆరోగ్యం బాగుంటుంది. అనూహ్యమైన ఆర్థిక ప్రయోజనాలున్నాయి. బంధు మిత్రులతో ఆనందంగా గడుపుతారు. స్థానచలనం సూచితం. అనవసర ఖర్చులు పెరుగుతాయి. మనో విచారం కలగకుండా చూసుకోవాలి. శివారాధన వల్ల శుభఫలితాలను అందుకుంటారు.

**వృశ్చికం:**




అనుకున్న పనులు త్వరగా పూర్తవుతాయి. నూతన ప్రయత్నాలు సిద్ధిస్తాయి. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. ధైర్యంగా వ్యవహరించి పెద్దల మెప్పును పొందుతారు. బంధుప్రీతి పెరుగుతుంది. ఆర్థికంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. కువిమర్శలను పట్టించుకోరాదు. కుటుంబ వాతావరణం సహకరిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. దుర్గాదేవిని పూజించండి.

మిగతా ప్రక్క పేజీలో...

అవసరంలేనప్పుడు కూడా అప్పు అడిగేవాడే నిజమైన మూర్ఖుడు.

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



దైవబలం కాపాడుతుంది. మీ మీ రంగాల్లో నైపుణ్యంతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు. విందు కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రుల వల్ల అనవసర ధనవ్యయం కలుగుతుంది. కుటుంబసభ్యులకు ఇబ్బందులు ఎదురౌతాయి. వివాదాలకు దూరంగా ఉండాలి మొహమాటంతో సమస్యలు తప్పవు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. వృధా కాలయాపన వద్దు. మనశ్శాంతి కోసమై శ్రీలక్ష్మీగణపతి ఆరాధన శుభప్రదం.

**మకరం :**



చేపట్టే పనుల్లో ఆలసట రానియకండి. అడుగడుగునా ఆటంకాలు తొంగి చూస్తుంటాయి. కొన్ని విషయాల్లో స్పష్టత లోపిస్తుంది. జాగ్రత్తపడకపోతే ఖర్చులు అధికమవుతాయి. మాటను అదుపులో ఉంచుకోవాలి. శత్రువుల వల్ల ఒకట్రెండు ఆటంకాలున్నవి.కానీ మీమ్మల్ని ఏమీ చేయలేవు. దగ్గరివారి వల్ల మోసం జరిగే ఆస్కారం ఉంటుంది. ఆరోగ్యమే మహాభాగ్యమని మరవరాదు. నృసింహస్వామి ఆరాధన శుభప్రదం.

**కుంభం :**



మీ మీ రంగాల్లో నిర్భయంగా ముందుకు సాగి అనుకున్న పనిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. పై అధికారులతో పరస్పర అవగాహనతో ముందుకు సాగితే ఇబ్బందులు దరిచేరవు. ఆర్ధికాభివృద్ధి ఉంటుంది. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. శత్రువులపై విజయం సాధిస్తారు. పైఅధికారులతో అప్రమత్తంగా ఉండాలి. బుద్ధిమాంద్యం వల్ల సమస్యలు ఎదురౌతాయి. మనస్తాపం చెందుతారు. ఈశ్వరారాధన శుభప్రదం.

**మీనం :**



విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్ధికంగా నియంత్రణ అవసరం. కొన్ని విషయాల్లో చంచల స్వభావం ఉంటుంది. శ్రమ అధికమవుతుంది. బద్ధకం వదిలి పనిచేస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. పనిలో ఒత్తిడి పెరగకుండా జాగ్రత్తపడాలి. ఆరోగ్యం పట్ల శ్రద్ద అవసరం. ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోరాదు. నిదానంగా వ్యవహరించండి. ఆదిత్యహృదయం చదువుకుంటే మంచిది.


## యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధ:-4.
600మంది వధూవరుల జాబితా అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి
ఉపయోగపడుతుంది. **రెండూకలిపి**
వెల రూ.500/-,కావలసిన వారు సంప్రదించగలరు-
*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/*
*9440458966/9912417906.*


## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను అతి త్వరలో ప్రారంభిస్తున్నాము. ఏ విషయాలపై అయినా మీరు క్లుప్తంగా, గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి.
ప్రశ్న అర్ధవంతంగా ఉండాలి.
ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.
*సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్*
*యజ్ఞోపవీతం,శివాలయం*
*వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి,కు*
*పంపండి.*


## ఇంటర్‌నెట్‌లో
## మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో
"యజ్ఞోపవీతంవివాహబంధం"లో
మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో
వివరాలు ఉంచడమేగాక,3నెలల
పాటు యజ్ఞోపవీతం పత్రికలో
ఫోటోతో
ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు
పత్రికను
ఉచితంగా మీకు
పంపబడుతుంది.
కేవలం **రూ.1050/-** మాత్రమే.
**వివరాలకు:**
సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను

**1**.**వైదీకి,తెలగాణ్యులు**,కందర్ప శ్రీధర్,8-11-1975,హరితస, పూర్వాషాడ-2వ పాదం,బి.యల్.,5.5",లాయర్‌గా ప్రాక్టీసు,**కా.వి:** పది చదివినా గృహిణిగా ఉంటేచాలు,సంతానం లేని ద్వితీయ వివాహం చేసుకొనే అమ్మాయి అయినా ఫర్వాలేదు.**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్, రాజమండ్రి,సెల్: 7382287199.(6-5)

**2.**వైదికి-వెలనాడు-కౌసికస-మల్లాది రాజా వంశీకృష్ణ-8-9-1991-ఉదII 10.30ని॥లకు-సింహరాశి-పుబ్బా-2వ పాదం-బి.టెక్-కార్జినెంట్ సాఫ్టువేర్ కంపెని-నెలకు రూ.25వేలు-కా.వి: బి.టెక్/బి.యస్.సి.,సాంప్రదాయం,కాంటాక్టు: యం.శ్రీనివాస మూర్తి,సెల్:9989578337.మేనత్త: చింతలపాటి అమరనాధ్,రామకృష్ణాపురం,3వలైన్,దేవీనగర్ రోడ్,విజయవాడ-సెల్:9247806695,తల్లి:8179495262.(6-2)

## వరుడు కావలెను

**1.**హరితస-వైదీకి-వెలనాడు-దర్భహరిచందన-2-11-1986-ఉదII 6.02-స్వాతి-1వ పాదం-5.10"-బి.యస్.సి., యం.బి.ఏ., -తెలుపు, అకౌంట్ మేనేజర్,సంIIకి రూ.7లక్షలు,**కా.వి:** బి.టెక్/యం.టెక్/యం.బి.ఏ/యం.సి.ఏ,3-4సంIIల వయసు తేడా,**కాంటాక్టు:** డి.యస్.శాస్త్రి,6-40-,ఉమాశంకర్‌నగర్,కానూరు,విజయవాడ,సెల్:8978086060.

**2.**కౌండిణ్య-వైదికి,వెలనాడు-కోట శివసాయి రమ్య-18-4-1992-మధ్యాII 12.37,-విజయనగరం-స్వాతి-4వ పాదం-5.3"-

ఫెయిర్-బి.యస్.సి(కంప్యూ),యం.బి.ఏ.,(ఫైనల్ ఇయర్),**కా.వి:** ప్రభుత్వ ఆఫీసర్/సాఫ్టువేర్,**కాంటాక్టు:** కె.ఆర్.కె.మూర్తి,43-131/8,వాసవీకన్యకాపరమేశ్వరి సత్రం వీధి,సింగ్‌నగర్,విజయవాడ,సెల్:9177979099.

**3.**హరితస-వైదీకి-తెలగాణ్యులు-శ్రీరాముల నాగపూజ మానస-19-1-1993- సాయంII5.03,విశాఖపట్టణం-జ్యేష్ట-4వ పాదం-5.3"-ఫెయిర్,బి.కామ్.,పి.జి.డి.యం.,ఆస్ట్రేలియాలో న్యూజ్‌ల్యాండు బ్యాంకులో ఉద్యోగం,నెలకు రూ.30వేలు,**కా.వి:** సాఫ్టువేర్/ బ్యాంకు ఉద్యోగి,బెంగళూరులో ఉండాలి,**కాంటాక్టు:** యస్.వి.ప్రసాద్,23-14-121, గడియారం వీధి,యస్.యన్.పురం, విజయవాడ,సెల్: 0866-2535857.

**4.**ఆరువేలనియోగి-కౌండిణ్యస-కొంపల్లి దుర్గా చంద్రమౌళి-26-6-1989-మధ్యాII 2.20-విజయవాడ-ఉత్తరాభాద్రా-3వ పాదం-5.2"-తెలుపు-బి.కామ్.,ఎం.బి.ఏ.,కమర్షియల్ ఎగ్జిక్యూటివ్,బెంగళూరు-నెలకు రూ.40వేలు,**కా.వి:** అందంగా, డిగ్రి,**కాంటాక్టు:** కొంపల్లి విద్యావతి,43-122-16,కృష్ణాహోటల్ సెంటర్,అజిత్‌సింగ్ నగర్,విజయవాడ-సెల్: 9948723538.

**5.**ఆరువేలనియోగులు-కౌండిన్యస-చల్లంరాజు సాయికుమార్-1-12-1988-ఉదII 11గంII-విజయవాడ- పుబ్బా-1వపాదం.-5.8"-చామనఛాయ-బి.కామ్.,ఫోటోషాప్ వీడియో మిక్సింగ్-విజయవాడ-నెలకు రూ.40వేలు,**కా.వి:** అందంగా,10వ/ఇంటర్,,**కాంటాక్టు:** సిహెచ్ శ్రీనివాసరావు,23-9-11,లైబ్రరరీ రోడ్,యస్.యన్.పురం, విజయవాడ, సెల్:934754 7231.


**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు !.**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందని వారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన.-సంపాదకులు



# యజ్ఞోపవీతం వివాహ బంధం-5



## నియోగి అమ్మాయిలు

**1.** పూతిమషాడ- చీమలమర్రి వెంకట సాయికృష్ణ ప్రియ - 29-1-1992- రాత్రి. 10. 26-కనిగిరి-జ్యేష్ఠ-2 వపాదం-5",బి.టెక్, **కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం/సాఫ్టువేర్ ఉద్యోగి,**కాంటాక్టు:** సి. హెచ్. వి.రామకృష్ణప్రసాదరావు,బ్యాంకుమేనేజరు, యస్.బి.ఐ, ఫ్లాట్‌నెం. 403, ఆర్కేలెజెండ్,రె.టిరోడ్డు,తిరుపతి- 517507 ,సెల్:996 3423615.

**2.** భారద్వాజస-మారుధురి పార్వతి నాట్యశశి,-21-11-1988-రాత్రి. 11. 40-ఒంగోలు-అశ్వని-4వ పాదం, ఎరుపు, బి.టెక్- టి.సి.యస్. హైదరాబాద్,వార్షికంగా రూ. 11 లక్షలు,**కా.వి:** బి.టెక్‌తో ఉద్యోగం,ఇండియాలో ,**కాంటాక్టు:** యం.వి. యస్.హర నాధరావు,308,శ్రీనిలయ ఎస్టేట్,బాటా షోరూం ఎదురుగా, అమీర్‌పేట, హైదరాబాద్-500073,సెల్: 9440242244.

**3.** కౌడిణ్యస-రామచంద్రుని నాగ ప్రణతి-20-2-1993-ఉద॥ 9గ::లకు-నంద్యాల-శ్రవణా,5. 2",బి.టెక్,సాఫ్టువేర్ ఇంజనీర్, టి.సి.యస్,చెన్నైయ్,నెలకు. రూ. 25వేలు,చామన ఛాయ, **కా.వి:** ప్రొఫునల్/ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** ఆర్.కె. రామా రావు,బ్యాంకు ఉద్యోగి,ఇంనెం. 34-62-1123, రెవిన్యూకాలని, ఒంగోలు-523 002, సెల్: 9959457596.

**4.** కౌండిణ్యస-పోతూరి రమ్యమాధురి-14-1-1992, మధ్యాహ్నం: 2. 30, చీరాల,5. 4",తెలుపు,యం. టెక్,**కా. వి:** బి. టెక్/యం. టెక్-సాఫ్టువేర్ ఇంజనీర్,అందంగా ఉండాలి ,**కాంటాక్టు:** పి. విజయానంద్, 301,సాయినిలియం,పవిత్ర జూననేఇయ్ కాలేజి ఎదురుగా,రాజీవ్ నగర్,లాయర్‌పేట, ఒంగోలు- 523002 ,సెల్: 9985780617.

**5.** హరితస-గంజాం భార్గవి-16-2-1993- నూన్. 12. 33, గుంటూరు,మూల 2వ పాదం,5. 5",మంచి అందమైన, యం.సి. ఏ, **కా.వి:** సాఫ్టువేర్ ఇంజనీర్/బ్యాంకు ఉద్యోగం/ప్రభుత్వ ఉద్యోగం,2-4వయసు తేడా వుండాలి,**కాంటాక్టు:** జి. శేషగిరిరావు,5/5,అరండల్ పేట,ఇంనెం. 6-5-101/1,హెల్త్ హొస్పటల్ వెనుక,గుంటూరు, సెల్:800826 9947. 8008269359.

**6.** భారద్వాజస-రావినూతల లక్ష్మీకామేశ్వరి శ్వేత-1-9-1994, ఉద॥ 6. 30,ఒంగోలు,ఆరుద్ర-1వ పాదం,5. 5",తెలుపు,బి. టెక్, సాఫ్టువేర్, చెన్నైయ్ హెచ్.సి. యల్,నెలకు. రూ. 30వేలు,**కా. వి:** సాఫ్టువేర్ ఇంజనీర్,బి. టెక్/యం. టెక్,ఎత్తు. 5. 88"ఉండాలి,2-4 వయసు తేడా ఉండాలి,**కాంటాక్టు:** ఆర్. వి. మురళీకృష్ణ, ఫ్లాట్ నెం. 510బి. బ్లాక్, శాంతి గార్డన్స్,నాచారం, హైదరాబాద్- 5000 76. సెల్:98496 93346,9550645554.

## వైదీకులు-వధువులు

**1.** హరితన-వైదీకి-వెలనాడు-దర్భహరిచందన-2-11-1986-ఉద॥ 6. 02-స్వాతి-1వ పాదం-5. 10"-బి. యస్. సి., యం. బి. ఏ., -తెలుపు, అకౌంట్ మేనేజర్,సం॥కి రూ. 7లక్షలు,**కా. వి:** బి. టెక్/యం. టెక్/యం. బి. ఏ/యం. సి. ఏ, 3-4సం॥ల వయసు తేడా,**కాంటాక్టు:** డి. యస్. శాస్త్రి,6-40-,ఉమాశంకర్‌నగర్,కానూరు, విజయవాడ,సెల్: 8978086060.

**2.** కౌండిణ్య-వైదికి,వెలనాడు-కోట శివసాయి రమ్య-18-4-1992- మధ్యా॥ 12. 37,-విజయనగరం-స్వాతి-4వ పాదం-5. 3"-ఫెయిర్-బి. యస్. సి (కంప్యూ), యం. బి. ఏ., (ఫైనల్ ఇయర్),**కా. వి:** ప్రభుత్వ ఆఫీసర్/సాఫ్టువేర్,**కాంటాక్టు:** కె. ఆర్. కె. మూర్తి,43-131/8,వాసవీకన్యకాపరమేశ్వరి సత్రం వీధి,సింగ్‌నగర్, విజయవాడ,సెల్: 9177979099.

**3.** హరితస-వైదీకి-తెలగాణ్యులు-శ్రీరాముల నాగపూజ మానస-19-1-1993-సాయం॥ 5. 03,విశాఖపట్టణం-జ్యేష్ట-4వ పాదం-5. 3"-ఫెయిర్,బి. కామ్.,పి. జి. డి. యం.,ఆస్ట్రేలియాలో న్యూజ్ ల్యాండు బ్యాంకులో ఉద్యోగం,నెలకు రూ. 30వేలు,**కా. వి:** సాఫ్టువేర్/బ్యాంకు ఉద్యోగి,బెంగళూరులో ఉండాలి,**కాంటాక్టు:** యస్. వి. ప్రసాద్,23-14-121,గడియారం వీధి,యస్. యన్. పురం, విజయవాడ,సెల్: 0866-2535857.

**4.** భారద్వాజస-వైదీకి-తెలగాణ్యులు-మేడిపల్లి నాగప్రశాంతి-3-5-1991-మధ్యా॥ 11,నందిగామా-పూర్వాషాడ-1వ పాదం,-5. 2"-ఎరుపు- బి. యస్. సీ., యం. బి. ఏ.,**కా. వి:** సాఫ్టువేర్/బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** యం. యస్. ఆర్. ప్రభూశర్మ,అనుమాన్ని పల్లి, జగ్గయ్యపేట మండలం,సెల్: 9949095144.

**5.** భారద్వాజస-వైదీకి-తెలగాణ్యులు-బాచిమంచి నాగలక్ష్మీ సురేఖ-20-12-1993-సాయం॥ 5. 25-మాచెర్ల- ఉత్తరాభాద్రా-4వ పాదం-ఎరుపు -5. 6"-బి. యస్. సి.,బి. ఇ. డి., టీచర్(ఐ. యల్. యం),**కా. వి:** ప్రభుత్వ/సాఫ్టువేర్,**కాంటాక్టు:** బి. శ్రీనివాసకుమార్,4-47/బి,రామాలయం వీధి,మాయా బజార్, పిడుగురాళ్ళ, సెల్: 9885049123,9885251498.

**6.** హరితస-వైదికి-వెలనాడు-చింత నాగస్వాతిశ్రీ -25-8- 1993 -సాయం॥ 4. 14-జ్యేష్ట-2వ పాదం-5. 3"-తెలుపు-బి. టెక్-సాఫ్టువేర్, హైదరాబాద్- నెలకు రూ. 13వేలు-**కా. వి:** బి. టెక్/యం. టెక్/సి. ఏ/ బ్యాంకు అధికారి,**కాంటాక్టు:** జిహెచ్. బాలసుబ్రహ్మణ్యం- జయడాబా దగ్గర,బాపనయ్యపేట,దులాస్‌నగర్,తాడేపల్లి మండలం,సెల్: 9491178830.

**వ్యక్తిగత స్వేచ్ఛకు హద్దు ఉండాలి. స్వేచ్ఛ పేరుతో ఇతరులను బాధపెట్టరాదు.**

# వివాహ పరిచయ వేదికల వారికి శుభవార్త!

మీకు సంబంధించిన వివాహ పరిచయవేదికల గురించి అంటే వేదిక ఎపుడు ఎక్కడ నిర్వహిస్తున్న విషయం ముందుగా మాకు లెటర్‌ప్యాడ్ మీద వ్రాసి లేదా కరపత్రం పంపితే "యజ్ఞోపవీతం" మాసపత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం. దీనివల్ల మీ వేదికకు ఎక్కువ సంఖ్యలో వధూవరులు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పరిచయవేదిక అయిపోయిన తర్వాత మళ్ళీ మాకు న్యూస్ వ్రాసి ఒక ఫోటో(వేదికకు వచ్చిన వి.ఐ.పి మాట్లాడుతున్న ఫోటో) పంపితే ఆ విషయం కూడా ప్రచురిస్తాం. మీరు ప్రచురించిన వివాహ సమాచారం (మీవద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి వివరాలగల సమాచారం) పంపితే మీ చిరునామాతో మేము ప్రచురిస్తాం. ఇందులో ఏ ప్రతిఫలాపేక్ష లేకుండా మేము సహాయం చేయగలం. ఎందుకంటే చాలామంది పెళ్ళి కావలసిన వరులు ఉన్నారు. మన పత్రిక ద్వారా మీసహకారంతో వారు ఒక ఇంటి వారు అవుతారు. కనుక తమరు ఆ సమాచారం పంపగలరు. మీరు **"యజ్ఞోపవీతం"**కు చేయగల సహాయం డైరెక్టుగా ఏమిటంటే – మీరు **"యజ్ఞపవీతం"** పత్రిక చందాదారుని చేరివుంటే సరి. అలా చందాదారునిగా చేరకపోతే వెంటనే కేవలం వార్షికచందా రూ.200/– చెల్లించి చందాదారునిగా చేరగలరు. మీకు మరో విషయం..అది ఏమిటంటే... మీరు **"యజ్ఞోపవీతం"** చందాదారులుగా చేర్చగలిగితే మీకు ఒక్కో చందాకు రూ.20/– కమీషన్ లభిస్తుంది. మరో విషయం–మీరు **"యజ్ఞోపవీతం–వివాహబంధం"** శీర్షికన ప్రచురించబడటానికి రూ.100/–నెలకు.(ఫోటో లేకుండా) ఫోటోతో అయితే నెలకు రూ.200/– దీనిలో మీకు 10శాతం కమీషన్ వస్తుంది ఇక త్వరపడండి! వివరాలకు: 9966250595ను సంప్రదించవచ్చు.

**గమనిక: ఈ పేజీలో ఒకనెల ప్రచురించడానికి వధూ/వరులు రూ.100/–,ఫోటోతో రూ.200/– పంపిన ప్రచురించ గలం.3నెలలు రెగ్యులర్‌గా ప్రచురించుటకురూ.250/–,ఫోటోతో ప్రచురణకు–రూ.500/–చెల్లించవచ్చు . –సం॥**

## ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:.............................................................................................

**పుట్టిన తేది:..........................**

**నెల:..............................సంవత్సరం:..................................**

శాఖ..................................     **గోత్రం:..............................**

**నక్షత్రం:**..................................

**చదువు:........................................**

**ఎత్తు:..................................రంగు:...........................**

**ఉద్యోగ వివరాలు:**........................................................**జీతం వివరాలు (నెలకు)రూ..................**

**కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.....................................................................**

**...................................................................................................................................**

**పూర్తి చిరునామా:: –**.................................................................................................

.................................................................................................................................

**ఫోన్:**..............................**సెల్:**...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595**,
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325**,**Editor:Oruganti Mallik**

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5

విడుదలయ్యింది !




ఈ ప్రత్యేక సంచికలో

సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు,

వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.

ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.

ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.

ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




+




=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

Untitled-1 @ 25% (Layer 1, CMYK)

Dispatch Date : every Month 4th
August 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL ... Postal Licence No. ...

# మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !



మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " యజ్ఞోపవీతం " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "యజ్ఞోపవీతం" పత్రిక విడిప్రతి రూ. 15/- అయితే కనీసం 20 కాపీలు రూ. 300/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీకు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీకు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ చేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో (కొరియర్ ఖర్చు మేమే భరాయిస్తూ) అందజేయబడతాయి.

ప్రపంచంలో బహుశా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, నిశ్చితార్థం, వివాహం, శ్రీమంతం, నామకరణం, స్వదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ వచ్చినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మి వ్రతం, నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పుకునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీరంతా సహకారం అందిస్తారు కదూ !

**మరింత సమాచారం కొరకు :** ఏ సంచిక, ఎన్ని కాపీలు, ఏ తేదినాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్‌ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.

వివరములకు :
యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51, Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK